



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 275 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ బుధవారం 11 జూన్ 2025 వెల : 5/-రూ॥

VOLUME : 11 ISSUE :275 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA WED 11 JUNE 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Kakinada,Visakhapatnam, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur

# ఏపీ పారిశ్రామిక ప్రగతికి ప్రత్యేక టాస్క్‌ఫోర్స్..

## సీఎం చంద్రబాబు నేతృత్వంలో కీలక నిర్ణయం

- ఏపీ పారిశ్రామికాభివృద్ధికి ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు
- సీఎం చంద్రబాబు ఛైర్మన్, టాటా సన్స్ ఛైర్మన్ చంద్రశేఖరన్ కో-ఛైర్మన్
- 2047 నాటికి స్వర్ణాంధ్ర ప్రదేశ్ సాధన ప్రధాన లక్ష్యం
- విశాఖలో టీసీఎస్ కేంద్రం, విమానయాన అభివృద్ధికి టాటాతో చర్చలు
- అమరావతిలో సీఐఐ భాగస్వామ్యంతో గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్
- రాష్ట్రంలో పెట్టుబడుల ఆకర్షణ, ఉపాధి కల్పనపై ప్రత్యేక దృష్టి



**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్‌ను పారిశ్రామికంగా అగ్రగామిగా నిలప డంతో పాటు, ఆర్థిక ప్రగతిని వేగవంతం చేసే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సీఎం చంద్రబాబు ఛైర్మన్‌గా, ప్రముఖ పారిశ్రామికవేత్త, టాటా సన్స్ ఛైర్మన్ ఎన్. చంద్రశేఖరన్ కో-ఛైర్మన్‌గా ఒక ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది. సభ్యులుగా సీఐఐ డీజీ చంద్రజీత్ బెనర్జీ, అపోలో ఆసుపత్రి వైస్ ఛైర్‌పర్సన్ ప్రీతారెడ్డి, భారత్ బయోటెక్ ఎండీ సుచిత్ర ఎల్ల, ప్రొఫెసర్ రాజ్‌రెడ్డి, సతీశ్ రెడ్డి, జీఎం రావు, ఎల్ అండ్ టీ ఛైర్మన్ సుబ్రమణ్యన్, టీవీఎస్ మోటార్ ఛైర్మన్ వేణు శ్రీనివాసన్, సీఎస్ విజయానంద్ ఉండనున్నారు. 'స్వర్ణాంధ్ర ప్రదేశ్ ఆర్థికాభివృద్ధి టాస్క్‌ఫోర్స్'గా నామకరణం చేసిన ఈ బృందం.. 2047 నాటికి రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు వ్యూహర చన చేయనుంది. ఈ టాస్క్‌ఫోర్స్ ఏర్పాటుకు సంబంధిం చి సీఎం చంద్రబాబు గతేడాది ఆగస్టులో టాటా గ్రూప్ ఛైర్మన్ ఎన్. చంద్రశేఖరన్‌తో భేటీ అనంతరం ప్రకటన చేశారు. 2027 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే ప్రథమ స్థానంలో నిలపాలన్నది తమ ప్రభుత్వ దార్శనికత అని ఆయన అప్పుడు స్పష్టం చేశారు. ఈ లక్ష్య సాధనలో భాగంగా 2024 నవంబరులో ఈ టాస్క్‌ఫోర్స్ తొలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రాథమిక లక్ష్యాలు, దృష్టి సారించాల్సిన కీలక రంగాలపై చర్చించారు. ప్రభుత్వ అధికారులు, పరిశ్రమల ప్రముఖులు, వివిధ రంగాల నిపుణులతో కూడిన ఈ టాస్క్‌ఫోర్స్.. రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించడానికి, ఆర్థిక ప్రగతిని పరుగులు పెట్టించడానికి అవసరమైన కార్యాచరణ ప్రణాళికలను రూపొందిస్తుంది. మౌలిక సదుపాయాల కల్పన, నవ పారిశ్రామికవేత్తల ప్రోత్సాహం, నైపుణ్యాభివృద్ధి, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ)కు చేయూత, తయారీ రంగం అభివృద్ధి వంటి కీలక అంశాలపై ఈ టాస్క్‌ఫోర్స్ ప్రధానంగా దృష్టి సారిస్తుం దని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. అలాగే విశాఖలో టీసీఎస్ అభివృద్ధి కేంద్రాన్ని నెలకొల్పడానికి, ఎయిర్ ఇండియా, విస్తారా విమానయాన సంస్థల ద్వారా రాష్ట్రంలో విమాన సేవలను మెరుగుపరచడానికి టాటా గ్రూపుతో భాగస్వామ్యం కుదుర్చుకునే అంశాలను కూడా ప్రభుత్వం చురుగ్గా పరిశీలిస్తోంది.

# జాతీయ మహిళా కమిషన్ నిర్ణయం అభినందనీయం

- అమరావతి మహిళలపై వీవీఆర్ కృష్ణంరాజు నీచమైన వ్యాఖ్యలు
- జాతీయ మహిళా కమిషన్, ఛైర్‌పర్సన్ విజయ రహాత్కర్‌కు మంత్రి లోకేశ్ ప్రశంసలు
- కృష్ణంరాజుపై తక్షణ విచారణ, కఠిన చర్యలకు ఎన్‌సీడబ్ల్యూ ఆదేశం
- మహిళల త్యాగాలను అవమానించడం నేరంతో సమానమన్న లోకేశ్
- బాధితులకు సత్వర న్యాయం జరగాలని డిమాండ్



**పెన్ పవర్ డెస్క్:**అమరావతి మహిళలపై సాక్షి చానల్లో జర్నలిస్టు వీవీఆర్ కృష్ణంరాజు చేసిన దారుణమైన, అవమానకరమైన వ్యాఖ్యల పట్ల ఏపీ మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంలో తక్షణం స్పందించి, కఠిన చర్యలకు ఉపక్రమించిన జాతీయ మహిళా కమిషన్ (ఎన్‌సీడబ్ల్యూ) ఛైర్‌పర్సన్ విజయ రహాత్కర్‌కు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఎన్‌సీడబ్ల్యూ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. అమరావతి కోసం పోరాడుతున్న మహిళా రైతులను కృష్ణంరాజు 'వేశ్యలు' అంటూ సంబోధించడం సిగ్గుచేటని, వారి త్యాగాలను అవమానించడమే కాకుండా ఇది నేరపూరిత చర్య అని నారా లోకేశ్ పేర్కొన్నారు. ఇటువంటి నీచమైన వ్యాఖ్యలు సమాజంలో మహిళల గౌరవానికి భంగం కలిగిస్తాయని స్పష్టం చేశారు. జాతీయ మహిళా కమిషన్ ఈ విషయంపై నిర్దిష్ట కాలపరిమితితో కూడిన విచారణకు, కఠినమైన చట్టపరమైన చర్యలకు ఆదేశించడం సరైన నిర్ణయమని లోకేశ్ అభిప్రాయపడ్డారు. ఇటువంటి చర్యల ద్వారా మహిళా వ్యతిరేకతను, అసభ్యకరమైన ప్రవర్తనను ఎంతమాత్రం సహించేది లేదనే బలమైన సందేశం వెళుతుందని ఆయన తెలిపారు. "అమరావతి ఉద్యమానికి మహిళలు వెన్నెముక వంటివారు. వారి పోరాటానికి, త్యాగాలకు మేమంతా అండగా నిలుస్తాం" అని నారా లోకేశ్ స్పష్టం చేశారు. అమరావతి మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన

వివరాలు 2లో..

# సజ్జలకు నోటీసులు పంపిస్తాం... విచారణకు రావాల్సిందే

- సజ్జల రామకృష్ణారెడ్డికి నోటీసులు పంపనున్న ఏపీ మహిళా కమిషన్
- రాజధాని మహిళలపై అనుచిత వ్యాఖ్యల నేపథ్యంలో చర్యలు
- మంగళగిరిలో ఛైర్‌పర్సన్‌ను కలిసి ఫిర్యాదు చేసిన అమరావతి మహిళలు
- వైసీపీ నేతలు మానసిక క్షోభకు గురిచేస్తున్నారని ఆవేదన
- ఫిర్యాదు అందకముందే సుమోటోగా స్వీకరించిన మహిళా కమిషన్
- విషయాన్ని జాతీయ మహిళా కమిషన్‌కు నివేదిస్తామన్న ఛైర్‌పర్సన్ శైలజ

వివరాలు 2లో..




# అఖిల పక్ష బృందాలతో సమావేశమైన ప్రధాని మోదీ.. థరూర్ కు షేక్ హ్యాండ్!

- ఆపరేషన్ సిందూర్" తర్వాత వివిధ దేశాలకు భారత ప్రతినిధి బృందాలు
- పాక్ ప్రేరిత ఉగ్రవాదంపై భారత్ గట్టి వైఖరిని ప్రపంచానికి వెల్లడి
- మంగళవారం సాయంత్రం ప్రధాని మోదీతో ప్రతినిధుల సమావేశం
- తమ విదేశీ పర్యటన అనుభవాలను ప్రధానికి వివరించిన సభ్యులు
- ఉగ్రవాదంపై పోరులో జాతీయ ఐక్యతను చాటిన వివిధ పార్టీల నేతలు
- మొత్తం ఏడు బృందాల్లో 50 మందికి పైగా ప్రస్తుత, మాజీ ఎంపీలు, దౌత్యవేత్తలు

వివరాలు 2లో..



# కొమ్మినేని శ్రీనివాసరావుకు 14 రోజుల రిమాండ్

- సాక్షి టీవీ యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావుకు 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్
- అమరావతి మహిళలపై అనుచిత వ్యాఖ్యల కేసులో అరెస్ట్
- సోమవారం హైదరాబాద్‌లో కొమ్మినేనిని అదుపులోకి తీసుకున్న పోలీసులు
- మంగళగిరి కోర్టులో హాజరుపరిచిన వైనం
- గుంటూరు జిల్లా జైలుకు తరలించిన అధికారులు

**పెన్ పవర్ డెస్క్:**అమరావతి మహిళల పట్ల అనుచిత వ్యాఖ్యలకు సంబంధిం చిన కేసులో అరెస్టయిన సాక్షి ఛానల్ న్యూస్ యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావుకు న్యాయస్థానంలో చుక్కెదురైంది. ఆయనకు 14 రోజుల పాటు జ్యుడిషియల్ రిమాండ్ విధిస్తూ గుంటూరు జిల్లా మంగళగిరి కోర్టు నేడు ఆదేశాలు జారీ చేసింది. సోమవారం నాడు కొమ్మినేని శ్రీనివాసరావును హైదరాబాద్‌లో పోలీసులు అదుపులోకి తీసుకున్న సంగతి తెలిసిందే. ఆయనను

వివరాలు 2లో..



# కాకాణి గోవర్ధన్ రెడ్డికి రిమాండ్

- కాకాణికి 14 రోజుల రిమాండ్ విధించిన గుంటూరు సీఐడీ కోర్టు
- ఎమ్మెల్యే సోమిరెడ్డిపై అసభ్య పోస్టులపై మంగళగిరిలో కాకాణిపై కేసు
- పీటీ వారెంట్‌పై ఆయన్ను గుంటూరు కోర్టులో హాజరుపరిచిన సీఐడీ అధికారులు

వివరాలు 2లో..



**పెన్ పవర్ డెస్క్:**అక్రమ మైనింగ్ కేసులో రిమాండ్‌లో ఉన్న మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి గుంటూరు సీఐడీ కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది.

# ఉగ్రవాదం ప్రపంచ సమస్యే... ద్వైపాక్షికం కాదు



- ఉగ్రవాదం ప్రపంచ సమస్య... రెండు దేశాల మధ్యది కాదన్న జైశంకర్
- అనేక ఉగ్రదాడుల మూలాలు పాకిస్థాన్‌తో ముడిపడి ఉన్నాయన్న కేంద్ర మంత్రి
- ఐరోపా పర్యటనలో భారత సంతతి ప్రజలతో విదేశాంగ మంత్రి జైశంకర్ సమావేశం
- కొన్ని దేశాలు ఉగ్రవాదాన్ని అధికారిక విధానంగా మార్చుకున్నాయన్న జైశంకర్

వివరాలు 2లో..

# ఆస్ట్రియా స్కూల్లో కాల్పులు... 10 మంది మృతి

- గ్రాజ్ నగరంలోని ఓ పాఠశాలలో కాల్పుల ఘటన
- కనీసం 10 మంది మృతి, పలువురికి తీవ్ర గాయాలు
- నిందితుడైన విద్యార్థి స్కూల్ టాయిలెట్‌లో కాల్చుకుని ఆత్మహత్య
- మృతుల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉన్నట్లు ఓఆర్ఎఫ్ కథనం



**పెన్ పవర్ డెస్క్:**ఆస్ట్రియాలోని రెండో అతిపెద్ద నగరమైన గ్రాజ్‌లో మంగళవారం తీవ్ర విషాదం చోటుచే సుకుంది. ఇక్కడి బోర్గ్ డ్రెయిర్ షుట్జెన్‌గాస్సే పాఠశాలలో ఓ విద్యార్థి

వివరాలు 2లో..

# ఎన్సీపీ చీలిక కలలో కూడా ఊహించలేదు: శరద్ పవార్ ఆవేదన

- పార్టీ చీలిపోతుందని కలలో కూడా అనుకోలేదన్న శరద్ పవార్
- కొంతమంది సిద్ధాంతాల వల్లే ఎన్సీపీలో చీలిక వచ్చిందని వ్యాఖ్య
- సవాళ్లను ఎదుర్కొన్న కార్యకర్తలకు పవార్ అభినందనలు
- స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని పార్టీ శ్రేణులకు పిలుపు
- మహిళలకు 50 శాతం రిజర్వేషన్లపై దృష్టి సారించాలని సూచన
- అధికారం కోసం కాకుండా, ప్రజాసేవకే ప్రాధాన్యమన్న పవార్

**పెన్ పవర్ డెస్క్:**నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ) రెండుగా చీలిన పరిణామం తనను తీవ్రంగా కలచివేసిందని, పార్టీ ఇలా ముక్కలవుతుందని కలలో కూడా ఊహించలేదని ఎన్సీపీ (శరద్ పవార్) వర్గం అధ్యక్షుడు శరద్ పవార్ ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పుణెలో జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. పార్టీ చీలిపోయినప్పటికీ, మొక్కవోని దీక్షతో సవాళ్లను ఎదుర్కొంటూ పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకెళుతున్న నాయకులు, కార్యకర్తలను ఆయన ఈ సందర్భంగా అభినందించారు. పార్టీ ఆరంభం నుంచి ఎన్నో ఒడిదొడుకులను, సవాళ్లను ఎదుర్కొందని శరద్ పవార్ గుర్తుచేశారు. అయినప్పటికీ, నిరుత్సాహపడకుండా పార్టీని

వివరాలు 2లో..



# 'సంకరజాతి' అంటూ సజ్జల చేసిన వ్యాఖ్యలపై షర్మిల ఫైర్



- అమరావతి మహిళలపై సజ్జల వ్యాఖ్యలను ఖండించిన షర్మిల
- సజ్జల ఒక మూర్ఖుడిలా మాట్లాడారని తీవ్ర విమర్శ
- సొంత చెల్లికే జగన్ ప్రభుత్వంలో గౌరవం లేదంటూ వ్యాఖ్య

**పెన్ పవర్ డెస్క్:**వైసీపీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి అమరావతి మహిళల విషయంలో 'సంకరజాతి' అంటూ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఈ వ్యాఖ్యలను ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రంగా ఖండించారు. సజ్జల తీరుపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నమయ్య జిల్లా రాయచోటిలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో షర్మిల మాట్లాడుతూ, మహిళలను కించపరిచేలా సజ్జల మాట్లాడటం ఆయన మూర్ఖత్వానికి నిదర్శనమని ఘాటుగా విమర్శించారు. వైసీపీ పదే పదే తప్పులు చేస్తోందని ఆమె ఆరోపించారు. ఈ సందర్భంగా షర్మిల తనపై జరిగిన సోషల్

వివరాలు 2లో..

# నన్ను చూసుకునే నాకు పొగరు... ఇక బాలకృష్ణ అంటే ఏంటో చూస్తారు



- బాలకృష్ణ 64వ పుట్టినరోజు
- బసవతారకం ఆసుపత్రిలో జన్మదిన వేడుకలు
- వయసు కేవలం అంకె మాత్రమేనన్న బాలయ్య
- తనకు పొగరు ఎక్కువని అంటుంటారని, అది నిజమేనని వ్యాఖ్య

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# బీఆర్ఎస్ కవితక్కను సైడ్ చేయడానికే సిద్ధమయిందా?

## వదిలించుకోవడానికే రెడీ అయ్యారా?

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ను పార్టీలో ఎవరూ దరి చేరనివ్వడం లేదు. ఆమెను ఒంటరి చేసినట్లే కనపడుతుంది. ఈ నెల 4వ తేదీన ఇందిరాపార్కువద్ద మహా ధర్నా చేశారు. అదీ కూడా కేసీఆర్ కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు ఇచ్చిందని ఆమె ధర్నాకు దిగారు. తెలంగాణ జాగృతి తరుపున కల్వకుంట్ల కవిత ధర్నాకు దిగారు. అంత వరకూ ఓకే. గతంలో కవిత ఏ కార్యక్రమం చేసినా బీఆర్ఎస్ లోని ముఖ్యమైన నేతలందరూ హాజరయ్యేవారు. తెలంగాణ ఉద్యమం నాటి నుంచి మొన్నటి వరకూ కవిత జాగృతి తరుపున తలపెట్టిన కార్యక్రమానికి నేతలందరూ హాజరై ఆమెకు అండగా నిలిచేవారు. కాని కట్ చేస్తే.. ఇప్పుడు సీన్ మారింది. కల్వకుంట్ల కవిత తన తండ్రి కేసీఆర్ కు ఘాటుగా లేఖ రాయడం, బీజేపీలో బీఆర్ఎస్ ను విలీనం చేస్తున్నారని ఆఫ్ ది రికార్డులో అన్న మాటలతో నాయకత్వం కూడా ఆమెకు దూరమయింది.

**బీఆర్ఎస్ నేతలు ఎవరూ...**

కల్వకుంట్ల కవిత కూడా తాను ఒంటరిగానే ప్రయాణం చేసేందుకు సిద్ధమయినట్లు కనపడుతుంది. తెలంగాణ జాగృతి సంస్థ కార్యాలయాన్ని ప్రారంభించడంతో పాటు తనకు కేసీఆర్ ఒక్కరే నాయకుడని చెప్పడం, జాగృతి తరుపున అనుబంధ సంస్థలను ఏర్పాటు చేసుకుంటూ వెళుతుండటం కొంత ఇబ్బందికరంగా మారింది. ప్రధానంగా తన సోదరుడు కేటీఆర్ పై ఆమె పరోక్షంగా చేసిన వ్యాఖ్యలతో కుటుంబానికి కూడా ఆమె దూరమయినట్లే కనిపిస్తుంది. ఆమె తన సోదరుడికి దూరం కావాలనే ఈ కామెంట్స్ చేశారు. దీంతో తెలంగాణ జాగృతి నిర్వహించే కార్యక్రమానికి బీఆర్ఎస్ నేతలు ఎవరూ హాజరు కావద్దంటూ అధినాయకత్వం నుంచి మౌఖిక ఆదేశాలు వచ్చాయట.

**అటు వైపు రాకుండా...**

అందుకే కవిత ఇందిరాపార్కు వద్ద తలపెట్టిన ధర్నాకు బీఆర్ఎస్ నేతలు ఎవరూ అటు వైపు చూడలేదు. బీఆర్ఎస్ లో ఉన్న మహిళా నాయకులు, మాజీ మంత్రులు కూడా రాకపోవడంతో కారు పార్టీ నేతలు కవితకు దూరంగానే ఉండాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. కేటీఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉండటంతో పాటు కేసీఆర్ ఆదేశాలతోనే కవిత కార్యక్రమానికి నేతలు ఎవరూ హాజరు కాలేదని తెలిసింది. దీన్ని బట్టి చూస్తుంటే కవితకు కారు పార్టీ నుంచి సహకారం ఇక భవిష్యత్ లోనూ అందే అవకాశాలు కనిపించడం లేదు. అదే సమయంలో ఆమెను బీఆర్ఎస్ లో ఒంటరి చేసే ప్రయత్నం ముమ్మరం అయిందని చెప్పాలి. మరి రానున్న కాలంలో అన్నాచెల్లెళ్ల మధ్య వైరం ఏ స్థాయికి వెళుతుందన్నది చూడాలి.

# నన్ను చూసుకునే నాకు పొగరు... ఇక బాలకృష్ణ అంటే ఏంటో చూస్తారు

"చాలామంది నాకు పొగరని అనుకుంటారు, అది నిజమే!... నన్ను చూసుకునే నాకు పొగరు... ఇకపై బాలకృష్ణ అంటే ఏంటో చూపిస్తాను!" అంటూ ప్రముఖ కథానాయకుడు, టీడీపీ హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తనదైన శైలిలో సంచలన వ్యాఖ్యలు చేశారు. బాలయ్య ఇవాళ (జూన్ 10) తన 64వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రిలో జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియా మిత్రులతో మాట్లాడుతూ, పలు ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు. తొలుత ఆసుపత్రి ప్రాంగణంలోని తన తల్లిదండ్రులు, స్వర్గీయ నందమూరి తారక రామారావు, బసవతారకం దంపతుల విగ్రహాలకు బాలకృష్ణ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి అభిమానుల కేరింతల మధ్య పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "తల్లిదండ్రుల ఆశీస్సులు, అభిమానుల అండదండలతో 64 వసంతాలు పూర్తిచేసుకున్నాను. వయసు అనేది కేవలం ఒక అంకె మాత్రమే, దాని గురించి నేను పెద్దగా పట్టించుకోను. చాలామంది నాకు పొగరని, అహంకారమని అంటుంటారు. అవును, నన్ను చూసుకుంటే, నా క్రమశిక్షణ, నా అంకితభావం చూసుకుంటే నాకే పొగరుగా అనిపిస్తుంది. అందులో తప్పేముంది?" అని తనదైన శైలిలో వ్యాఖ్యానించి అందరినీ ఆశ్చర్యపరిచారు. బిరుదులు వస్తుంటాయని, పోతుంటాయని, వాటికి తాను అలంకారమే తప్ప అవి తనకు అలంకారం కాదని, మన పని మనం నిజాయతీగా చేసుకుంటూ పోవడమే ముఖ్యమని ఆయన వ్యాఖ్యానించారు. బసవతారకం ఆసుపత్రితో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ, 15 ఏళ్ల క్రితం ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి ఆసుపత్రి అభివృద్ధికి, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన వైద్యాన్ని పేదలకు అందించడానికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. తన తండ్రి ఎన్టీఆర్ ఆశయం మేరకు, ఒకప్పుడు తాను కూడా మెడిసిన్ ఎంట్రన్స్ పరీక్ష రాశానని, అయితే విధి మరోలా తలచి సినిమాల్లోకి వచ్చానని, కానీ సినిమాల్లో డాక్టర్ పాత్రలు పోషించడం ద్వారా ఆ కోరిక తీర్చుకున్నానని సరదాగా వ్యాఖ్యానించారు.

# సజ్జలకు నోటీసులు పంపిస్తాం... విచారణకు రావాల్సిందే

వైసీపీ సీనియర్ నేత, ఆ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. రాజధాని అమరావతి ప్రాంత మహిళలను ఉద్దేశించి ఆయన అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ తీవ్రంగా స్పందించింది. సజ్జల రామకృష్ణారెడ్డికి త్వరలోనే నోటీసులు పంపిస్తామని ఏపీ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ మంగళవారం స్పష్టం చేశారు. వ్యక్తిగతంగా కమిషన్ ఎదుట హాజరై వివరణ ఇవ్వాలని ఆ నోటీసుల్లో ఆదేశించనున్నట్టు తెలిపారు.మంగళగిరిలోని మహిళా కమిషన్ కార్యాలయంలో ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజను కలిసిన రాజధాని ప్రాంత మహిళలు, సజ్జల వ్యాఖ్యలపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ ఫిర్యాదు అందజేశారు. వైసీపీ నాయకులకు అమరావతి మహిళలంటే చులకన భావం ఏర్పడిందని వారు వాపోయారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో అక్రమ కేసులు బనాయించి తమను తీవ్రంగా వేధించారని, ఇప్పుడు ఎన్నికల్లో ఓటమి అనంతరం ఆ పార్టీ నాయకులు తమను మానసికంగా మరింత క్షోభకు గురిచేస్తున్నారని కన్నీటిపర్యంతమయ్యారు. రాష్ట్రంలో వైసీపీ కేవలం 11 అసెంబ్లీ స్థానాలకే పరిమితం కావడానికి రాజధాని మహిళలే కారణమంటూ తమను కించపరిచేలా సజ్జల వ్యాఖ్యానించడం తగదని వారు హితవు పలికారు. ఇటువంటి వ్యాఖ్యలు తమ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.రాజధాని మహిళల నుంచి ఫిర్యాదు స్వీకరించిన అనంతరం ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ మాట్లాడుతూ, ఈ విషయాన్ని జాతీయ మహిళా కమిషన్ కు కూడా వివరిస్తామని తెలిపారు. మహిళల నుంచి అధికారికంగా ఫిర్యాదు అందకముందే, మీడియాలో వచ్చిన కథనాల ఆధారంగా కమిషన్ ఈ ఘటనను సుమోటోగా విచారణకు స్వీకరించిందని, ఈ మేరకు ఇప్పటికే జాతీయ మహిళా కమిషన్‌కు ఒక లేఖ కూడా రాసినట్లు ఆమె పేర్కొన్నారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వ్యక్తులు మహిళల మనోభావాలు దెబ్బతినేలా మాట్లాడటం తగదని శైలజ అన్నారు. సజ్జల రామకృష్ణారెడ్డి కమిషన్ ఎదుట హాజరై తన వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాల్సి ఉంటుందని ఆమె తేల్చిచెప్పారు.

# ఉగ్రవాదం ప్రపంచ సమస్యే... ద్వైపాక్షికం కాదు

ఉగ్రవాదాన్ని ప్రపంచ సమస్యగా పరిగణించాలని, కేవలం రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక అంశంగా చూడకూడదని భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ స్పష్టం చేశారు. ఐరోపా దేశాల పర్యటనలో భాగంగా బెల్జియం, లక్సంబర్గ్‌లలో భారత సంతతి ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. చారిత్రకంగా చూస్తే, ప్రపంచవ్యాప్తంగా జరిగిన అనేక ఉగ్రవాద దాడుల మూలాలు పాకిస్థాన్‌తో ముడిపడి ఉన్నాయని ఆయన ఆరోపించారు. బెల్జియంలో జరిగిన కార్యక్రమంలో ఆ దేశ విదేశాంగ మంత్రి మాక్సిమ్ ప్రెవోట్ కూడా జైశంకర్‌తో పాటు పాల్గొన్నారు. ఈ సందర్భంగా, భారతదేశ పురోగతి, దేశ సంపదను కాపాడేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను జైశంకర్ వివరించారు. పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం జరిగిన పరిణామాలపై మాట్లాడుతూ, "ఉగ్రవాదం అనేది ఫలానా దేశానిది, మీది కాదు, నాది కాదు అని అనుకోవద్దు. ఇది ఒక ప్రపంచ సమస్య" అని ఆయన అన్నారు. మీడియా కూడా కొన్నిసార్లు పక్షపాత ధోరణితో వ్యవహరిస్తుందని, భారత్-పాకిస్థాన్ సమస్యను ద్వైపాక్షిక అంశంగానో లేదా కశ్మీర్ సమస్యగానో చూపిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.

"వాస్తవానికి ఉగ్రవాద సమస్య ఇతర దేశాలకు భిన్నంగా ఉంటుంది. కొన్ని సంస్థలు ఉగ్రవాద కార్యకలాపాలు నిర్వహిస్తాయి. కానీ, కొన్ని దేశాలు ఉగ్రవాదాన్ని తమ అధికారిక విధానంగా పెట్టుకుని నిర్వహిస్తున్నాయి" అని జైశంకర్ తీవ్రంగా విమర్శించారు. ఐరోపాలోని ప్రజలు ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలని ఆయన సూచించారు. "యూరప్‌లో కూడా ఉగ్రవాద దాడులు జరుగుతున్నాయి. కానీ, దానిని రెండు దేశాల మధ్య అంశంగా ఎవరూ చూడరు. వారి పొరుగు దేశాల్లో ఏదీ ఉగ్రవాదాన్ని అధికారిక విధానంగా పెట్టుకోలేదు. ఇది ఏ రెండు దేశాలకు సంబంధించిన అంశమని నేను భావించడం లేదు. ఉగ్రవాదం కేవలం భారత్‌కు సంబంధించిన సమస్యే కాదు. గత 20-30 ఏళ్లుగా గమనిస్తే, చాలా ఉగ్రదాడుల మూలాల దర్యాప్తులు పాకిస్థాన్‌లోకి వచ్చి ఆగిపోతాయి" అని ఆయన వ్యాఖ్యానించారు.

**అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై చర్చలు**

అంతకుముందు ఫ్రాన్స్‌లో పర్యటించిన జైశంకర్, అమెరికాతో వాణిజ్యపరమైన అంశాలపై కీలక ప్రకటన చేశారు. అమెరికా కొన్ని భారతీయ ఉత్పత్తులపై విధించిన టారిఫ్‌ల సస్పెన్షన్ గడువు ముగిసేలోపే ఆ దేశంతో ద్వైపాక్షిక ఒప్పందం కుదుర్చుకుంటామని ఫ్రాన్స్‌కు చెందిన 'లా ఫిగారో' పత్రికకు వెల్లడించారు. ఈ ఏడాది ఏప్రిల్ 2న భారత్‌పై అమెరికా 26 శాతం టారిఫ్‌లు విధించగా, ఆ తర్వాత దానిని జులై 9 వరకు సస్పెండ్ చేసింది. వాస్తవానికి ఏప్రిల్ 2 నుంచే ద్వైపాక్షిక చర్చలు ప్రారంభించినట్లు జైశంకర్ తెలిపారు.

## జాతీయ మహిళా కమిషన్ నిర్ణయం అభినందనీయం

- మొదటి పేజీ తరువాయి

వారికి తగిన శాస్తి జరగాలని, బాధితులకు త్వరితగతిన న్యాయం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని లోకేశ్ ఉద్ఘాటించారు. మహిళల ఆత్మగౌరవాన్ని కించపరిచే ఎటువంటి చర్యలనైనా తీవ్రంగా పరిగణించి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

## కొమ్మినేని శ్రీనివాసరావుకు 14 రోజుల రిమాండ్

- మొదటి పేజీ తరువాయి

గుంటూరు జిల్లా మంగళగిరిలోని కోర్టు ముందు హాజరుపరిచారు. వాదనలు విన్న న్యాయస్థానం ఆయనకు 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధించింది. కోర్టు ఉత్తర్వుల అనంతరం కొమ్మినేని శ్రీనివాసరావును తదుపరి చర్యల నిమిత్తం గుంటూరు జిల్లా జైలుకు పోలీసులు తరలించారు.

## కాకాణి గోవర్ధన్ రెడ్డికి రిమాండ్

- మొదటి పేజీ తరువాయి

టీడీపీ నేత, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిపై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలపై మంగళగిరిలో కాకాణిపై సీఐడీ కేసు నమోదు చేసింది. దీంతో పీటీ వారెంట్‌పై ఆయన్ను గుంటూరు కోర్టుకు తీసుకొచ్చారు. కోర్టు రిమాండ్ విధించడంతో కాకాణిని సీఐడీ అధికారులు నెల్లూరు జిల్లా జైలుకు తరలించారు.

కాగా, గతంలో ఎమ్మెల్యే సోమిరెడ్డి ఫొటోలను మార్ఫింగ్ చేసి ఆయన పరువు ప్రతిష్ఠలకు భంగం కలిగించేలా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారంటూ కాకాణిపై ఆరోపణలు ఉన్నాయి. దీనిపై మేకల నరేంద్ర అనే వ్యక్తి చేసిన ఫిర్యాదు మేరకు సీఐడీ పోలీసులు కేసు నమోదు చేశారు. పీటీ వారెంట్‌పై కాకాణిని విచారణ నిమిత్తం కస్టడీలోకి తీసుకుని నెల్లూరు నుంచి భారీ భద్రత నడుమ మంగళగిరికి తరలించారు. ఈ రోజు గుంటూరులోని కోర్టులో మాజీ మంత్రిని హాజరుపరిచారు.

## ఎన్సీపీ చీలిక కలలో కూడా ఊహించలేదు: శరద్ పవార్ ఆవేదన

- మొదటి పేజీ తరువాయి

నిలబెట్టుకున్నామని తెలిపారు. "కొద్ది మంది వ్యక్తుల విభిన్న భావజాలాల కారణంగా పార్టీ విడిపోయింది. దీని గురించి ఎక్కువగా మాట్లాడాలనుకోవడం లేదు. పార్టీ సిద్ధాంతాలపై విశ్వాసం ఉన్నవారే పార్టీలో కొనసాగుతారు" అని శరద్ పవార్ పేర్కొన్నారు.రాబోయే ఎన్నికల్లో సరికొత్త రాజకీయ పరిణామాలు చోటుచేసుకుంటాయని ఆయన జోస్యం చెప్పారు. పార్టీలోకి ఎవరు వస్తున్నారు, ఎవరు వెళ్లిపోతున్నారు అనే విషయాలను పట్టించుకోవద్దని, అందరూ కలిసికట్టుగా ప్రజలను ఏకం చేయగలిగితే ఎలాంటి సమస్యలూ దరిచేరవని పార్టీ శ్రేణులకు హితవు పలికారు. "చాలా మంది నాయకులు ప్రజలకు సేవ చేయాలనే దృఢ సంకల్పంతో ఉన్నారు. వారే పార్టీకి అసలైన బలం, బలగం. అధికారం గురించి ఆలోచించవద్దు. మనమంతా ఐక్యంగా ఉంటే, అధికారమే మనల్ని అనుసరిస్తుంది" అని పవార్ ఉద్బోధించారు.

మరో రెండు, మూడు నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయని, పార్టీ నాయకులంతా క్రియాశీలకంగా పాల్గొని మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని శరద్ పవార్ పిలుపునిచ్చారు. ఎన్సీపీ (ఎస్పీ) కొత్త తరం నాయకులను తయారు చేసేందుకు కృషి చేస్తోందని ఆయన తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు అమలవుతున్నాయని, ఏయే ప్రాంతాల్లో మహిళా అభ్యర్థులను నిలబెడితే ప్రయోజనకరంగా ఉంటుందో అంచనా వేసి ప్రణాళికలు రచించాలని సూచించారు.

## అఖిల పక్ష బృందాలతో సమావేశమైన ప్రధాని మోదీ.. థరూర్ కు షేక్ హ్యాండ్!

- మొదటి పేజీ తరువాయి

బృందాల సభ్యులతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారం సాయంత్రం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా, ప్రతినిధి బృందాల సభ్యులు తమ పర్యటన అనుభవాలను ప్రధానితో పంచుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ తో ప్రధాని మోదీ ప్రత్యేకంగా ముచ్చటించారు. ఆయనకు షేక్ హ్యాండ్ ఇచ్చి అభినందించారు. విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్. జైశంకర్ ఇప్పటికే ఈ ప్రతినిధి బృందాలతో సమావేశమై, పాకిస్థాన్ ప్రేరిత ఉగ్రవాదంపై భారతదేశం యొక్క బలమైన వాదనలను ప్రపంచానికి తెలియజేయడంలో వారు చేసిన కృషిని ప్రశంసించారు. సుమారు 50 మందికి పైగా సభ్యులతో కూడిన ఏడు ప్రతినిధి బృందాలు ఈ పర్యటనలు చేపట్టాయి. వీరిలో అధికశాతం ప్రస్తుత పార్లమెంట్ సభ్యులు కాగా, మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ దౌత్యవేత్తలు కూడా ఉన్నారు. ఈ బృందాలు మొత్తం 33 విదేశీ రాజధానులు మరియు యూరోపియన్ యూనియన్‌ను సందర్శించాయి.

ఈ ప్రతినిధి బృందాలలో నాలుగు పాలక కూటమికి చెందిన ఎంపీల నేతృత్వంలో పర్యటించాయి. వీటిలో రెండు బీజేపీ, ఒకటి జేడీ(యూ), మరొకటి శివసేన పార్టీలకు చెందినవి. మిగిలిన మూడు బృందాలకు ప్రతిపక్ష పార్టీల ఎంపీలు నాయకత్వం వహించారు. కాంగ్రెస్, డీఎంకే, ఎన్సీపీ(ఎస్పీ) పార్టీల నుంచి ఒక్కో ఎంపీ చొప్పున ఈ బృందాలకు నేతృత్వం వహించారు.వివిధ ప్రాంతాలకు వెళ్లిన ఈ బృందాలకు బీజేపీ ఎంపీలు రవిశంకర్ ప్రసాద్, బైజ్యంత్ పండా, కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్, జేడీ(యూ) ఎంపీ సంజయ్ ఝా, శివసేన ఎంపీ శ్రీకాంత్ షిండే, డీఎంకే ఎంపీ కనిమొళి, ఎన్సీపీ(ఎస్పీ) ఎంపీ సుప్రియా సూలే వంటివారు నాయకత్వం వహించారు. ఉగ్రవాదంపై పోరాటంలో జాతీయ ఐక్యత సందేశాన్ని ప్రపంచానికి చాటిచెప్పేందుకే కేంద్ర ప్రభుత్వం ఈ అఖిలపక్ష ప్రతినిధి బృందాలను పంపింది. కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్, ఏఐఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ వంటి వారు కూడా పాలక కూటమి సభ్యులతో కలిసి విదేశాల్లో భారత వాణిని బలంగా వినిపించారు.

ఈ ప్రతినిధి బృందాలలో కేంద్ర మాజీ మంత్రులు గులాం నబీ ఆజాద్, సల్మాన్ ఖుర్షీద్ వంటి ప్రముఖ మాజీ పార్లమెంట్ సభ్యులు కూడా పాలుపంచుకున్నారని సంబంధిత వర్గాలు తెలిపాయి.

## ఆస్ట్రియా స్కూల్లో కాల్పులు... 10 మంది మృతి

- మొదటి పేజీ తరువాయి

జరిపిన కాల్పుల్లో పలువురు మరణించగా, మరికొందరు గాయపడ్డారు. అనంతరం నిందితుడైన విద్యార్థి పాఠశాల టాయిలెట్‌లో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనతో నగరం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. స్థానిక కాలమానం ప్రకారం మంగళవారం ఉదయం 10 గంటల ప్రాంతంలో ఈ దారుణం జరిగింది. పాఠశాల భవనం లోపలి నుంచి తుపాకీ కాల్పుల శబ్దాలు వినిపించడంతో వెంటనే పోలీసులకు సమాచారం అందింది. ఆస్ట్రియా ప్రభుత్వ ప్రసార సంస్థ ఓఆర్ఎఫ్ కథనం ప్రకారం, ఈ కాల్పుల్లో కనీసం 10 మంది మరణించగా, పలువురు గాయపడ్డారు. అయితే, మృతుల సంఖ్యను అధికారులు ఇంకా అధికారికంగా ధృవీకరించలేదు. మరణించిన వారిలో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు కూడా ఉన్నారని స్థానిక మీడియా తెలిపింది. కాల్పులు జరిపిన విద్యార్థి కూడా మరణించిన వారిలో ఉన్నాడని గ్రాజ్ నగర మేయర్ ఎల్కే ఖర్ వెల్లడించారు."డ్రెయిర్‌షట్జెన్‌గాస్సేలోని ఫెడరల్ అప్పర్ సెకండరీ పాఠశాలలో ఈ కాల్పులు జరిగాయని" ఆస్ట్రియా పోలీసులు సోషల్ మీడియా

ద్వారా ధృవీకరించారు. ప్రజలు ఆ ప్రాంతానికి దూరంగా ఉండాలని, అధికారుల సూచనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం, పాఠశాలను పూర్తిగా ఖాళీ చేయించి, విద్యార్థులు, సిబ్బంది అందరినీ సురక్షిత ప్రాంతానికి తరలించినట్లు పోలీసులు ఎక్స్ ద్వారా తెలిపారు. గాయపడిన విద్యార్థులకు పాఠశాలకు సమీపంలోని హెల్మట్ లిస్ట్ హాల్ అనే ఈవెంట్స్ వేదిక వద్ద వైద్య సహాయం అందిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. గ్రాజ్ నగరం ఆస్ట్రియాలో ఆగ్నేయ ప్రాంతంలో ఉంది. ఇక్కడ సుమారు 3 లక్షల మంది ప్రజలు నివసిస్తున్నారు.

## 'సంకరజాతి' అంటూ సజ్జల చేసిన వ్యాఖ్యలపై షర్మిల ఫైర్

- మొదటి పేజీ తరువాయి

మీడియా దాడిని కూడా ప్రస్తావించారు. "సజ్జల కుమారుడు భార్గవ్‌రెడ్డి సోషల్ మీడియాను అడ్డుపెట్టుకొని నాపై కూడా తీవ్రమైన దుష్ప్రచారం చేశారు. నేను వైఎస్ రాజశేఖరరెడ్డి కుమార్తెనని, ఒక మహిళనని కూడా చూడకుండా నన్ను కించపరిచారు" అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ అందరినీ తన అక్కాచెల్లెళ్లుగా సంబోధిస్తారని, కానీ ఆయన సొంత చెల్లికే కనీస మర్యాద దక్కడం లేదని విమర్శించారు. అలాంటప్పుడు రాష్ట్రంలోని ఇతర మహిళలను ఆయన ఎలా గౌరవిస్తారని షర్మిల ప్రశ్నించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీలోని కొందరు నేతల తీరుపై కూడా షర్మిల తన అసహనాన్ని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీని ఒక మహాసముద్రంతో పోల్చిన ఆమె, అందులో మంచి వ్యక్తులతో పాటు కొంత చెత్త కూడా ఉంటుందని వ్యాఖ్యానించారు. "పార్టీ అభివృద్ధి పథంలో పయనిస్తుంటే, కొందరు దాన్ని కిందికి లాగే ప్రయత్నం చేస్తున్నారు. వారే పార్టీకి వ్యతిరేకంగా కార్యక్రమాలు చేపడుతున్నారు" అని అన్నారు. పార్టీలో క్రమశిక్షణా కమిటీ ఉందని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సొంత పార్టీపైనే దుష్ప్రచారం చేసే వారిని ఉపేక్షించే ప్రసక్తే లేదని షర్మిల స్పష్టం చేశారు.



# గోదావరి స్నానానికి వెళ్ళి ఇద్దరు యువకులు మృతి

**అంబాజీపేట, పెన్ పవర్, జూన్ 10**

గోదావరి స్నానానికి వెళ్ళి ఇద్దరు యువకులు మృత్యువాత పడ్డారు, దీనికి సంబందిచి వివరాలు. యానం బీచ్ లో గోదావరి స్నానికి వెళ్ళిమాచవరం కుసుమేవారి పేటకు చెందిన యాళ్ళ హరి కిషోర్ (19) అయినవిల్లి మండలం నేదునూరు గ్రామానకి చెందిన ఇసుకపట్ల జస్వంత్ (19) లు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. హరికిషోర్ మాచవరం తన అమ్మమ్మ ఇంటివద్ద ఉంటూ ఓ ప్రయవేటు పైనాన్స్ కంపెనీలో కలెక్షన్ ఏజెంట్ గా విధులు నిర్వహించున్నాడు. నేదునూరి గ్రామానికి చెందిన ఇసుకపట్ల జస్వంత్ కొత్తపేట ఐటిఐ కాలశాలలో ఏసి మెకానిక్ కోర్స్ చదువుచున్నాడు. చిన్నవయస్సులోనే మృతి చెందడంతో యువకుల మరణంతో రెండు కుటుంబాలలో విషాద చాయలు నెలకొన్నాయి.

పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూ॥ గోదావరి । ప॥ గోదావరి । ఏలూరు

## స్కూల్ పిల్లలను భద్రంగా గమ్యస్థానాలకు చేర్పించండి

### జగ్గంపేట సీఐ వై.ఆర్.కె

**జగ్గంపేట, పెన్ పవర్, జూన్ 10:**

ఈనెల 12నుంచి పాఠశాలలు తెరవనున్న దృష్ట్యా మంగళవారం జగ్గంపేట పోలీస్ సర్కిల్ కార్యాలయం వద్ద ఆటో యూనియన్ సభ్యులకు జగ్గంపేట సీఐ వైఆర్ కె శ్రీనివాస్, ఎస్ఐ టి.రఘునాదరావు కౌన్సిలింగ్ ఇచ్చారు. విద్యార్థులను



ఇళ్ల నుంచి పాఠశాలలకు చేర్పించే సమయంలో, అలాగే పాఠశాలల నుంచి ఇళ్లకు తీసుకువెళ్లే సందర్భంలో డ్రైవర్లు అత్యంత జాగ్రత్తలు పాటించాలన్నారు. గతంలో జరిగిన ప్రమాదాలను గుర్తుంచుకుని పిల్లల విషయంలో భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎక్కువ మంది పిల్లలను ఎక్కించుకోరాదని, నిర్లక్ష్యంగా నడపరాదన్నారు. ఫిట్నెస్ సర్టిఫికెట్, ఇన్సూరెన్స్, లైసెన్స్ కచ్చితంగా కలిగి ఉండాలని పేర్కొన్నారు.

## పుట్టింటికి వచ్చిన గుబ్బాలమ్మ తల్లి



**గోకవరం, పెన్ పవర్, జూన్ 10 :**

మండలంలోని కృష్ణునిపాలెం గ్రామ దేవత గుబ్బాలమ్మ తల్లి జాతర మహోత్సవాలు మంగళవారం నుండి ఘనంగా ప్రారంభమయ్యాయి. జాతర సందర్భంగా అమ్మవారు పుట్టింటికి రావడంతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొన్నది. గుడిలో ఉన్న అమ్మవారు పుట్టిల్లు అయిన రామాలయం వీధిలోకి రావడంతో ప్రజలలో ఆనందోత్సవాలు వెల్లు విరిసాయి. గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో గర్భగుడిలోని అమ్మవారు కృష్ణునిపాలెం గ్రామంలో ఉన్నటువంటి రామాలయం వద్ద పుట్టింటికి రావడం జరిగింది. గరగలు, డబ్బులతో అమ్మవారిని ఊరేగించుకుంటూ భారీగా బాణాసంచాతో తీసుకురావడం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ పెద్దలు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి ఉన్నటువంటి ఆచారం ప్రకారం గ్రామ శివారులోని గుడిలో ఉన్న అమ్మవారిని కృష్ణుని పాలెం గ్రామంలోకి తీసుకోవడం జరిగిందని, అందుకుగాను అమ్మవారికి నూతనంగా పచ్చని తాటాకు ఇల్లును ఏర్పాటు చేసి మామిడి తోరణాలతో ,పూల మాలలతో అలంకరించామ న్నారు. పుట్టింటినుండి వారం రోజుల తర్వాత ఆలయ వద్దకు అమ్మవారు చేరుకుంటుందన్నారు. తదుపరి అమ్మవారి భక్తులకు భారీగా అన్నదానం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ పెద్దలు గ్రామ పెద్దలు, భక్తులు, అధికసంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.







## ఘనంగా సాయిబాబా తృతీయ వార్షికోత్సవ వేడుకలు


**గంగవరం ,పెన్ పవర్ ,జూన్ 10:**

పాత గంగవరం శ్రీ రామాలయంలో శ్రీ షిరిడి సాయిబాబా వారి తృతీయ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. మాజీ ఎంపీటీసీ కొమ్మన చిన్నారావు, విజయలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బాబా వారికి విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. వేద పండితులు సాయి రామాలయ అర్చకులు వై ఆర్ కె ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సత్యనారాయణమ్మ, మాజీ ఎంపీపీ తీగల ప్రభ ఉపాధ్యాయులు ఎస్ పాపన్న దొర, నాగమణి రామాలయ అభివృద్ధి మహిళా కమిటీ సభ్యులు పాత గంగవరం యూత్ కమిటీ సభ్యులు, భారీగా భక్తులు పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## కోటిపల్లి గోదావరిలో పడి వ్యక్తి మృతి

**కె గంగవరం పెన్ పవర్ జూన్ 10:**

కె గంగవరం మండలం కోటిపల్లి, సుందరపల్లి మధ్య గోదావరిలో పడి వ్యక్తి మృతి చెందాడు.పామర్రు ఎస్సై జానీ భాష చెప్పిన వివరాలు ఇలా ఉన్నాయి.రామచంద్రపురం మండలం తోటపేట గ్రామానికి చెందిన అల్లం రాజేష్ సోమవారం కోటిపల్లి గుడికి వెళ్తానని ఇంటి వద్ద నుంచి బయలుదేరి వచ్చాడు అప్పటినుండి ఇంటికి రాలేదు సోమవారం సాయంత్రం నుండి రాజేష్ కుటుంబ సభ్యులు వెతకడం మొదలుపెట్టారు. మంగళవారం కోటిపల్లి సుందరపల్లి మధ్యలో గోదావరిలో మృతదేహం కనిపించింది అది అల్లం రాజేష్ గా నిర్ధారణ అయింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామచంద్రపురం ఏరియా ఆసుపత్రికి తరలించమని కేసు నమోదు చేసిన దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ జానీ పాసు తెలిపారు.



## బాల్య వివాహాలు వద్దు

### సిడిపిఓ లక్ష్మి



**గంగవరం, పెన్ పవర్, జూన్ 10:**

బాలికల పాలిట శాపంగా మారిన బాల్య వివాహాలు చేయవద్దని గంగవరం సిడిపిఓ లక్ష్మి సూచించారు. మండలంలోని లక్కొండ లో మహిళా సంరక్షణ కార్యదర్శి విజయ్ కుమారి ఆధ్వర్యంలో జరుగుతున్న కిషోర్ వికాసం వేసవి శిక్షణ కార్యక్రమం 12వ రోజు కార్యక్రమంలో భాగంగా బాల్యవివాహాల నిర్మూలన కలిగే పరిణామాలు గురించి ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు సిడిపిఓ లక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ బాల్యవివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని వివాహాలు చేసిన వారిపై, ప్రోత్సహించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో ఎక్కడైనా బాల్యవివాహాలు చేస్తున్నట్లయితే వెంటనే అంగన్వాడీ కార్యకర్తకు గానీ, ఐసీడీఎస్ కార్యాలయాన్ని గాని, పోలీస్ స్టేషన్ కి గాని సమాచారం అందించాలన్నారు .అనంతరం ఇటీవల రంపచోడవరం డివిజన్ స్థాయిలో నిర్వహించిన క్రీడా పోటీల్లో విశేష ప్రతిభ కనబరిచిన చెదల మౌనిక ,లోల్లోడి లక్ష్మీ ప్రసన్న, కొండపల్లి లాస్య లను ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో పిసా కార్యదర్శి చిన్నయ్య సూపర్వైజర్ సత్యవతి, అంగన్వాడీ కార్యకర్త రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.



## లక్కొండలో అంగన్వాడీ పిలుస్తుంది

**గంగవరం, పెన్ పవర్, జూన్ 10:**

మండలంలోని లకొండలో అంగన్వాడి పిలుస్తుంది కార్యక్రమం అంగన్వాడీ కార్యకర్త పి రమణమ్మ ఆధ్వర్యంలో నిర్వహించగా సిడిపిఓ లక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 9 నుండి 12వ తేదీ వరకు ప్రతి అంగన్వాడీ కేంద్రం పరిధిలో అంగన్వాడీ పిలుస్తుంది





కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. మూడు సంవత్సరాలు నిండిన బాల బాలికలను తప్పనిసరిగా అంగన్వాడీ కేంద్రాల్లో చేర్చాలన్నారు .అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు ఆటపాటల ద్వారా విద్య అందించడం జరుగుతుందని ఆమె అన్నారు .అనంతరం అంగన్వాడి పిలుస్తుంది కార్యక్రమం వివరిస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సత్యవతి, పీ సా కార్యదర్శి చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## వకుళ మాత అన్నదాన భవన నిర్మాణానికి విరాళం





**ఆత్రేయపురం పెన్ పవర్ జూన్ 10**

కోనసీమ తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి అలివేలు మంగ పద్మావతి సమేత కొలువై ఉన్న స్వయంభు క్షేత్రానికి తెలుగు రాష్ట్రాల నుండి భక్తులు వేలాది గా తరలివస్తున్నారు. మంగళవారం వేకువ జామున స్వామి వారి మేలుకొలుపు, అలంకరణ ఉత్సవం,సుప్రభాత సేవ, అర్చక స్వాములు అత్యంత వైభవంగా నిర్వహించారు . అమ్మవారి వసంత మండపంలో స్వామివారి అష్టోత్తర, నిత్య కళ్యాణం మహోత్సవంలో అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ సన్నిధిలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ వకుళ మాత అన్నదాన భవన నిర్మాణానికి విరాల సమర్పించిన భక్తులు,వీరవాసరం గ్రామానికి చెందిన నిల్లా జయప్రకాశ్, వారి కుటుంబ సభ్యులు 35000 రూపాయలు. వాడపల్లి గ్రామానికి చెందిన అల్లు సీత రమేష్, బిందు,దంపతులు వారి కుటుంబ సభ్యులు30,116 రూపాయలు. విరాళంగా సమర్పించారు. వీరిని ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆచరణ చేయగా ఆలయ అధికారి ఎన్. నందీశ్వరుడు, స్వామివారి చిత్రపడాన్ని అందజేశారు.

# సూపర్ సిక్స్ హామీలు అమలు చేయాలి



**టి నరసాపురం, పెన్ పవర్, జూన్ 10:**
రాష్ట్రంలో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం (బికెఎంయు) మండల కార్యదర్శి తాడిగడప జయరాజు డిమాండ్ చేశారు. ఎన్నికల హామీలు అమలు చేయాలని కోరుతూ స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు మంగళవారం ధర్నా చేసి తహశీల్దార్ టి సాయి బాబా కు వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు రంగంలో రిజిర్వేషన్లు అమలు చేయాలని అన్నారు. కేజీ నుండి పీజీ వరకు ఫీజులు లేని నాణ్యమైన విద్య అందించాలని, కేరళ నమూనాలో సార్వత్రిక ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహాత్మాగాంధీ గ్రామీణ జాతీయ ఉపాధి హామీ పథకం కింద సంవత్సరానికి 200 రోజులు పని దినాలు కల్పించి రోజు వారి కూలీ 700రూపాయిలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీరంకి వెంకట్రావు, పులి సత్యనారాయణ, చమట పాము బాలశౌరి, కె రాజు, కొమ్మంటి వెంకటేశ్వరరావు, పోలగాని సత్య నారాయణ, ఉప్పులూరి యుగంధర్, శిలారపు మద్ది రాముడు, పొదిలి సుందరం తదితరులు పాల్గొన్నారు.

# ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి నియోజవర్గ సమావేశం

### ఎంఆర్‌పిఎస్ సీనియర్ నాయకులు పోసిపో మీరాబికి ఘన సత్కారం



**ఆత్రేయపురం పెన్ పవర్ జూన్ 10**
కొత్తపేట నియోజకవర్గం ఎమ్మార్పిఎస్, ఎం ఎస్ పి, సమావేశం ఆత్రేయపురం మండలం మెర్లపాలెం గ్రామంలో మంగళవారం నిర్వహించారు. కొత్తపేట నియోజకవర్గం లో ఉన్న నాలుగు మండలాల ఎం ఆర్ పి ఎస్ , ఎం ఎస్ పి నాయకులు పాల్గొని డా. బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహనికి పూల మాలలు వేసారు. అనంతరంఈ సమావేశంలో కోనసీమ జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మర రాఘవ మాట్లాడుతూ నూతన మండల, గ్రామ కమిటీల నిర్మాణం కోసం ప్రతి గ్రామంలో కమిటీల నిర్మాణం జరగాలని, జులై 7 వ తేదీన



జరుగబోయే ఎం ఆర్ పి ఎస్ 31 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి గ్రామంలో ఎం ఆర్ పి ఎస్ జెండా ఎగురు వేయాలని పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ అన్న జన్మ దినోత్సవం ప్రతి గ్రామములో పండుగల జరగాలని అన్నారు. నాలుగు మండలాల ఎం ఆర్ పి ఎస్, ఎం ఎస్ పి నియోజకవర్గ నాయకులు, యువకులు, పెద్దలు కలిసి ఆత్రేయపురం మండలం వాడపల్లి గ్రామానికి చెందిన ఎం ఆర్ పి ఎస్ సీనియర్ నాయకులు పోసిపో మీరాబి,ని పూలమాలలు వేసి దుస్సాల్వాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల పెద్దలు,యువకులు, పాల్గొన్నారు.

# లుకేమియా బాధిత బాలునికి ఆర్థిక చేయూత

**కాకినాడ.పెన్ పవర్ జూన్ 10 :**
కరప మండలం చిన మామిడాడ గ్రామానికి చెందిన ముప్పవరపు ముత్యాలు కుమారుడు లుకేమియా వ్యాధితో బాధపడుతున్న విషయం చేయూత సంస్థ దృష్టికి తీసుకుని వెళ్లగా అనకాపల్లి జిల్లా అంకంపాలెం వద్ద హొమిబాబా హాస్పిటల్ లో బాలుడికి చికిత్స అందిస్తూ వైద్య ఖర్చులు నిమిత్తం 50వేలు రూపాయలు చెక్కును చేయూత సంస్థ ప్రతినిధులు మొండి రవికుమార్, అలీం, చింతా నారాయణ మూర్తి చేయూత సంస్థ కార్యాలయంలో అందచేయడం జరిగింది.

# జగ్గంపేట డొక్కా సీతమ్మ క్యాంటీన్‌లో అన్నదానం

**జగ్గంపేట, పెన్ పవర్, జూన్ 10:**
జగ్గంపేట పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో జగ్గంపేట జనసేన ఇంచార్జ్ మరియు తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం డొక్కా సీతమ్మ క్యాంటీన్ నిర్వహిస్తున్నారు. ఈ మంగళవారం అన్నదానం కార్యక్రమాన్ని జగ్గంపేట నియోజకవర్గం జనసేన నాయకులు, కార్యకర్తలు ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించారు. ఈ



సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతు జగ్గంపేట జనసేన ఇంచార్జి రమేష్ తన సొంత ఖర్చులతో గత ఎన్నికల అనంతరం నుండి నిర్విరామంగా కొనసాగిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాదారపు వీరబాబు, సత్తి సోమరాజు, కురుమల్ల నాగేశ్వరావు, గంధం శ్రీను, అంకం ఓం, గోన శివ, అడబాల వీరబాబు, శ్రీమన్నారాయణ, ముత్యాల వెంకట రాజు, శివరామకృష్ణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతిభ అవార్డు పొందిన విద్యార్థికి సత్కారం



**జగ్గంపేట, పెన్ పవర్, జూన్ 10:**
పదిలో ఉన్నత మార్కులు సాధించిన డి.హెప్సిబాను వివేకానంద పాఠశాల అధినేత ఒమ్మి రఘురామ్, మణికర్ణిక స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గున్నాబత్తుల పూజ అనూష సన్మానించారు. గండేపల్లి మండలం జడ్.రాగంపేట గ్రామానికి చెందిన హెప్సిబా తాళ్లూరు జడ్పీ పాఠశాల్లో చదివి పదిలో 529 మార్కులు సాధించింది. ఆ విద్యార్థిని ఇప్పటికే మణికర్ణిక యువజన సంఘం వారు విద్యా బాధ్యతను తీసుకుని వివేకానంద కళాశాలలో చేర్పించారు. అయితే హెప్సిబా ప్రతిభ అవార్డుకు ఎంపికై కాకినాడలో జిల్లా ఇంచార్జి మంత్రి నారాయణ, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, కలక్టర్ షన్మోహన్ చేతుల మీదుగా నగదు, మెడల్ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో టీం మణికర్ణిక సభ్యులు మొగలంక శ్రీనివాస్, కొండ్రోతూ మణికంఠ, రమేష్ పాల్గొన్నారు.

# యువత రోజువారి జీవితంలో యోగాను భాగంగా చేసుకోవాలి

### రెడ్ క్రాస్ చైర్మన్ వై డి రామారావు

**కాకినాడ.పెన్ పవర్ జూన్ 10 :**
11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా కాకినాడ కుళాయి చెరువు ప్రాంగణంలో గల రెడ్ క్రాస్ యోగ కేంద్రం లో యువతకు వారం రోజులపాటు నిర్వహించే ప్రత్యేక యోగా శిక్షణ తరగతుల కార్యక్రమాన్ని రెడ్ క్రాస్ చైర్మన్ వైడి రామారావు మంగళవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వైడి రామారావు మాట్లాడుతూ యువత విద్య, వృత్తి వ్యాపకాలతో పాటుగా ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని దానికోసం రోజువారి జీవితంలో యోగాను భాగంగా చేసుకోవాలని పేర్కొన్నారు. రెడ్ క్రాస్ యోగ కేంద్రం ద్వారా ఆరోగ్య ప్రధానమైన సేవలతో ప్రజలకు మేలు చేయాలన్నది తమ సంకల్పం అని తెలిపారు. యోగా శిక్షకురాలు అయినా వై.రమా పల్లవి యువతకు శిక్షణ అందిస్తారని ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కె. శివకుమార్ తది తరులు పాల్గొన్నారు.



## విజన్ యాక్షన్ ప్లాన్ ద్వారా

# ప్రజలకు మెరుగైన సౌకర్యాలు

### ఎమ్మెల్యే పితాని



**పెనుమంట్ర,పెన్ పవర్, జూన్-10:**
విజన్ యాక్షన్ ప్లాన్ ద్వారా ప్రజలను భాగస్వామ్యం చేసి వారి అవసరాలను గుర్తించి ప్రభుత్వం భవిష్యత్తు ప్రణాళికలు ప్రభుత్వం రూపొందించనున్నదని మాజీమంత్రి, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. ఆచంట నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ ను స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాక్షన్ ప్లాన్ ద్వారా నియోజకవర్గ ప్రజల అవసరాలను తీర్చునున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో పారిశ్రామిక, ఉపాధి, విద్య, ఆరోగ్యం తదితర అన్ని విభాగాలలో వారి యొక్క స్థితి గతులు ప్రభుత్వం మెరుగుపరుస్తుందని అన్నారు. భవిష్యత్తు లక్ష్యాలు సాధించడానికి అధికార యంత్రాంగం పక్క ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే పితాని గారు ఆదేశించారు.

## ఆధార్ కేంద్రాన్ని ప్రజలు

# సద్వినియోగం చేసుకోవాలి

**పెనుమంట్ర,పెన్ పవర్,జూన్-10:**
ఆధార్ నమోదు కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మాజీ మంత్రి, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. సోమవారం మండలంలోని మల్లిపూడి గ్రామ సచివాలయం వద్ద ఆధార్ కేంద్రాన్ని ఎమ్మెల్యే పితాని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆధార్ కార్డు కొలమానం ఉందని



అన్నారు. ఆధార్ కార్డులో ఉన్న లోపాలను సరి చేసేందుకు, అలాగే కొత్త ఆధార్ కార్డులు పొందేందుకు ఆధార్ కేంద్రం దోహదం చేస్తుందని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ వై రవికుమార్, ఎంపీడీవో ఎమ్మెస్ ప్రభాకర్ రావు, సర్పంచ్ దొంగ మహాలక్ష్మి, ఎంపీటీసీ దండు నాగమణి, గుడిమెట్ల సుందర్ రామిరెడ్డి, గుడిమెట్ల సత్యనారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సాక్షి మీడియా లైసెన్సును రద్దు చేయాలి





### ఆచంట ఎమ్మెల్యే పితాని

**పెనుమంట్ర, పెన్ పవర్, జూన్ 10:**
ఆంధ్రుల రాజధాని అమరావతి పై అసభ్య పదజాలంతో మాట్లాడిన సాక్షి ఛానల్ ప్రతినిధులపై క్రిమినల్ కేసులో నమోదు చేసి, ప్రసారం చేసిన సాక్షి ఛానల్ లైసెన్సు రద్దు చేయాలని మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ డిమాండ్ చేశారు. పెనుమంట్ర మండలం ఎస్. ఐ పర్రు, మల్లిపూడిలో పల్లె పల్లెకు మన పితాని ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాల్లో ప్రజలనుదేశించి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పై మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ మండిపడ్డారు. తల్లిని ఆస్తి కోసం కోర్టు చుట్టూ తిప్పుతున్న నువ్వు, చెల్లిని ఇంటి నుండి పంపించేసి వెన్నుపోటు పొడిచావని గుర్తు చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం పరిష్కారం చేస్తుందని మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. మల్లిపూడి సోమరాజు ఇల్లిందలపర్రులో ప్రజా సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో డ్రైనేజీ సమస్య, జుత్తిగ నుండి తణుకు వరకు రహదారి రహదారి విస్తరణ, గోస్తని నది కిక్కేస తొలగింపు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న వెలుగు భవనాన్ని పూర్తి చేస్తామని నిధులు మంజూరు చేస్తామని చెప్పారు. గ్రామస్థాయిలో మండల స్థాయిలో కూటమి పార్టీలు సమిష్టి కృషితో పని చేయాలని మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. చిన్న చిన్న మనస్పర్ధలు ఉన్నప్పటికీ మనలో మనం పరిష్కరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు వెలగల బుల్లి రామిరెడ్డి, జనసేన మండల అధ్యక్షులు కోయ వెంకట కార్తీక్, మండల అధ్యక్షులు రవి, సర్పంచ్ దొంగ మహాలక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు దండు నాగమణి, తమానంపూడి సత్యనారాయణ రెడ్డి, తమనంపూడి శ్రీనివాసరెడ్డి, జనసేన బిజెపి టిడిపి నాయకులు, మండల తాసిల్దార్ వై రవికుమార్, ఎంపీడీవో ఎంఎస్ ప్రభాకర్ రావు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# కిశోరి వికాసంలో తల్లిదండ్రుల సమావేశం

**సూపర్వైజర్ కె. పద్మావతి**





**ఆత్రేయపురం పెన్ పవర్ జూన్ 10:**
మండలంలోని ర్యాలి గ్రామంలో శ్రీ ఉమాకమండలేశ్వర స్వామి దేవస్థాన సత్రంలో నిర్వహించిన కిశోర్ వికాసం క్లాసులు పూర్తి అయిన సందర్భంగా మంగళవారం తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సూపర్వైజర్ కె.పద్మావతి, పాల్గొన్నారు.మే2 నుండి జూన్ 10 వరకు జరిగే సమ్మర్ క్లాస్లు వారానికి రెండు రోజులు,మంగళవారం, శుక్ర వారం. క్లాసులు నిర్వహించామన్నారు. ఈ సమ్మర్ క్లాస్ లో కిశోరి బాలికలకు 12 టాపిక్స్, ఆహార, ఆర్యోగం, విధ్య,రక్షణకొరకు, పోక్సో చట్టాలు కొరలు, బాల్య వివాహాల వలన కలిగే నష్టాలులు, మొదలగు వాటిపై క్లాసులు జరగాయి అన్నారు. అనంతరం పిల్లలతో అంగన్వాడి టీచర్లు గ్రామం లో కిషోరి వికాసం అవగహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో గ్రామ సచివాలయ మహిళా పోలీసులు అంగన్వాడి వర్కర్స్ పాల్గొన్నారు.

# కూటమి ఏడాదిపాలన ప్రజలకు చేరువ చేయాలి



**అంబాజీపేట, పెన్ పవర్, జూన్ 10**
టిడిపి గ్రామ కమిటి సమావేశం స్థానిక వెంకట్రాజు ఆయిల్ మిల్ ఆవరణలో మంగళవారం జరిగింది. ఈ సమావేశం లో అంబాజీపేట గ్రామ కమిటి ఎన్నిక జరిగింది. టిడిపి గ్రామకమిటిఅధ్యక్షులుగా దొమ్మేటి శ్యామ్, ప్రధాన కార్యదర్శిగా నేదునూరి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడు వంక ప్రసాద్, కార్య నిర్వాహక కార్యదర్శి మట్టపర్తి సూర్యనారాయణ, కోశాధికారి బచ్చు చినబాబు లు ఏకగ్రీవంగాఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు కూటమి ప్రభుత్వ పాలన ప్రజలకు వివరించాలని పార్టీ బలోపేతం కు కృషిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ బొంతు పెదబాబు, టిడిపి సీనియర్ నాయకులు గణపతి వీరరాఘవులు, బూత్ కన్వీనర్స్. బూత్ఇంచార్జ్ లు. కార్యకర్తలు అభిమానులు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటి కి అభినందనలు తెలిపారు.

# వివేకానంద షైనింగ్ స్టార్స్‌కు కలెక్టర్ ప్రశంసలు

## పాఠశాల డైరెక్టర్ గుడిమెట్ల రామారెడ్డి అభినందనలు

**పెనుమంట్ర,పెన్ పవర్, జూన్-10:**
పదవతరగతి నందు మండల స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన మార్టిన్ వివేకనంద పాఠశాల షైనింగ్ స్టార్స్ సీహెచ్ ప్రణీత, కె సింధు, భవితలకు విద్యా పురస్కారాలు కలెక్టర్ చదలవడ నాగరాణి చేతుల మీదుగా సోమవారం అందుకున్నారు. వీరికి ప్రశంసాపత్రం, మెడల్, రూ.20,000 నగదు బహుమతి అందించారు. వీరికి పాఠశాల డైరెక్టర్ గుడిమెట్ల రామారెడ్డి, సిబ్బంది, తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు. వివేకానంద విద్యార్థి కొవ్వూరి లోకేష్ రెడ్డికి ఆదివారం వెలువడిన ఈ ఏ పి ఫలితాలలో 2511 వ ర్యాంక్ సాధించిన సందర్బంగా శుభాకాంక్షలు తెలియజేశారు.




# ప్రజల దృష్టి మళ్లించేందుకే సాక్షి కార్యాలయాల పై దాడి

## వైసిపి నేత రమణారావు



**పెన్ పవర్, అమలాపురం, జూన్ 10 :**
అమలాపురం. పాలనా వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే ఆంధ్ర ప్రదేశ్ వ్యాప్తంగా సాక్షి కార్యాలయలపై దాడులు చేస్తున్నారని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నానని అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి సీనియర్ నేత కుంచే రమణారావు అన్నారు.అలాగే సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావును అక్రమంగా అరెస్టు చేయడాన్ని కూడా తీవ్రంగా ఖండిస్తున్నట్టు మంగళవారం రమణారావు ప్రకటనలో తెలిపారు. అమరావతి అంశంపై సాక్షి ఛానల్ లో ప్రసారమైన చర్చ పై రాష్ట్ర ప్రభుత్వం చట్టపరమైన చర్యలు ప్రారంభిస్తుంటే మరోవైపు సాక్షి కార్యాలయాలపై టిడిపి కార్యకర్తలు దాడులకు తెగబడి ఆస్తులు ధ్వంసం చేయడం అధికార దౌర్జన్యానికి పరాకాష్టగా కనిపిస్తుందన్నారు. ఏడాది పాలన హామీల అమలు వైఫల్యాలను కప్పిపుచ్చేందుకు వాటినుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే ఇలాంటి దుష్ట సంప్రదాయానికి తెర లేపారని దుయ్యబట్టారు. పత్రికా కార్యాలయాలపై దాడులు చేయడం హేయమైన చర్య అని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు.రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలు జరుగుతోందని ప్రభుత్వ తప్పిదాలను సాక్షి ప్రశ్నిస్తోందన్న అక్కసుతో కూటమి ప్రభుత్వం కక్ష కట్టిందని అన్నారు. సంబంధంలేని విషయాన్ని సాకుగా చూపి సాక్షిపై దాడులకు టిడిపి అల్లరి మూకలు పాల్పడడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. దాడులకు పాల్పడిన టిడిపి రౌడీ మూకలపై తక్షణం చర్యలు తీసుకోవాలని రమణారావు డిమాండ్ చేశారు.

# వడలిలో యోగాంధ్ర కార్యక్రమం

**పెనుమంట్ర, పెన్ పవర్, జూన్ 10:**
పెనుగొండ మండలం వడలి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద యోగాంధ్ర- 2025 ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా గ్రామ ప్రజలందరూ సంతోషకరమైన , ఆరోగ్యమైన జీవితాన్ని మనం అలవర్చుకోవాలని అన్నారు. మన భారతదేశం యావత్ ప్రపంచానికే అందించిన మహాద్భుతమైన ఆరోగ్యవరం యోగా ఆని తెలిపారు . గ్రామ టిడిపి అధ్యక్షులు ఉప్పలపాటి చంటి మాట్లాడుతూ యోగా అనేది సర్వ మానవాళికి సంబంధించినదని అన్నారు. మత కుల బేధాభిప్రాయాలు ఏమి లేకుండా ప్రతి ఒక్కరూ దీని ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని పొంది ఆయు ప్రమాణాలను



పెంచుకోవాలని అన్నారు. విద్యార్థులు వివిధ ఉద్యోగాలు చేసేవారు తమ ఒత్తిడిని తగ్గించుకొని తమ జీవిత లక్ష్యాలను యోగా చేయడం ద్వారా సాధించవచ్చని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది సచివాలయం సిబ్బంది ఆరోగ్య సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### సేవ్ ఉమెన్..సేవ్ ఆంధ్రా అంటూ అమలాపురం

# నియోజకవర్గ వైసీపీ ఆధ్వర్యంలో మహిళలు ర్యాలీ..







**పెన్ పవర్, అమలాపురం, జూన్ 10 :**
అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో సాగిన ర్యాలీ..దివంగత కుడుపూడి చిట్టిబ్బాయి ఇంటివద్ద నుంచి హైస్కూల్ సెంటర్ మీదుగా మద్దాలవారి పేట చేరుకుని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించిన నేతలు అమలాపురం పార్లమెంట్ పరిశీలకులు జక్కంపూడి విజయ లక్ష్మి,పాముల రాజేశ్వరి దేవి,రాష్ట్ర కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాసరావు, మట్టపర్తి నాగేంద్ర.గొవ్వాల రాజేష్,కుడుపూడి భాగ్యలక్ష్మి, కొల్లాటి దుర్గా భాయ్, ఇళ్ల శేష గిరిరావు, కొనుకు బాపూజీ, నాగారపు వెంకటేశ్వరరావు,గుత్తుల చిరంజీవి, బద్రి బాబ్జి, సుధా గణపతి, షేక్ అబ్దుల్ ఖాదర్, కుడుపూడి భరత్ భూషణ్. ఒంటెద్దు వెంకన్నాయుడు, గుత్తుల చిరంజీవి, గోపి రాజీ రమేష్, బండారు గోవింద్, తదితరులు పాల్గొన్నారు.

# మలేరియా వ్యాధి వ్యాప్తి నివారణకు ప్రత్యేక చర్యలు




**ఏలేశ్వరం, పెన్ పవర్, జూన్ 10:**
మలేరియా వ్యాధి వ్యాప్తి నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు వైద్యులు తెలిపారు. మలేరియా మాస ఉత్సవాలో భాగంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రధాన వైద్యురాలు ఎస్ శ్రీలక్ష్మి ఆదేశాలతొ సిహెచ్ఒ పి మాణిక్య కుమారి, హెచ్ వి కే దైవ కృప ఆధ్వర్యంలో మలేరియా నివారణ పై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని, ఇళ్ల చుట్టూ ప్రక్కల మురుకు గుంటలు గాని , మురుగునీరు ప్రాంతాలుగాని ఉండరాదని అన్నారు. అలా ఉన్న పరిస్థితుల్లో మురుగునీరును తొలగించేందుకు ప్రయత్నాలు చేయాలని, నీటి నిల్వల స్థానంలో మట్టితో పూడ్చి పెట్టాలన్నారు. అలాగే మురుగునీరు ప్రాంతంలో బ్లీచింగ్, క్రిమిసంహారక మందులు పిచికారి చేయాలన్నారు. తొలుత దోమలు పుట్టకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటే మలేరియాకు కారణమైన దోమలు పుట్టకుండా చూడడమే ప్రధాన లక్ష్యం అన్నారు. ప్రపంచ మలేరియా నిర్మూలన దినోత్సవ సందర్భంగా మలేరియా అంతం మనతోనే ప్రారంభిద్దాం అనే నినాదంతో పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ఆశాలు వర్కర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# జులై 9న మున్సిపల్ కార్మికుల పనులు నిలుపుదల చేస్తాం

## సమ్మె నోటీస్ ఇస్తున్న తోకల ప్రసాద్



**కాకినాడ,పెన్ పవర్ జూన్10:**
ఆంధ్ర ప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘ ఆధ్వర్యంలో జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కాకినాడ నగరపాలక సంస్థ మున్సిపల్ కార్పొరేషన్ హెల్త్ ఆఫీసర్ బుద్వి చరణ్ గారికి సమ్మె నోటీస్ అందజేస్తున్న ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్. ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం 36 వేల రూపాయలు అమలు చేయాలని, నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని,12 గంటల పని దినాలు పెంపుదల విరమించుకోవాలని, కార్మిక చట్టాలు అమలు చేయాలని, ఆప్కాస్ వర్కర్స్ పారిశుధ్య కార్మికులకు రిటైర్మెంట్ బెన్ఫిట్స్ వర్తింప చేయాలని,పారిశుద్ధ్య కార్మికులు దుర్భరమైన జీవితాలు గడుపుతూ చెత్త కుప్పల్లో, కంపుకొట్టే కాలువలలో,రోడ్లపైన పనిచేసిన, చర్మవ్యాధులతో అనారోగ్యానికి గురైన 60 సంవత్సరాల పాటు సుదీర్ఘంగా పనిచేస్తే కనీసం ప్రభుత్వం మా సేవల సర్వీసును గుర్తించడం లేదని,చివరికి రిటైర్మెంట్ అయ్యేసరికి ఒక్క రూపాయి కూడా ప్రభుత్వం బెనిఫిట్స్ మంజూరు చేయడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా చిత్తశుద్ధితోపారిశుధ్య కార్మికుల సేవలను గుర్తించాలని, ఎవరికీ ఇచ్చిన ఇవ్వకపోయినా పారిశుధ్య కార్మికుల తప్పనిసరిగా రిటైర్మెంట్ బెనిఫిట్స్ వర్తింపచేయాలని ఆయన అన్నారు. రిటైర్మెంట్ అయిన, మృతి చెందిన వారి స్థానంలో వారి కుటుంబీకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, రిటైర్మెంట్ వయోపరిమితి పెంపుదల చేయాలని తదితర డిమాండ్ల సాధన కొరకు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా జులై 9 వ తేదీన పర్మినెంట్ ఎంప్లాయ్ మినహా ఆప్కాస్ వర్కర్స్ పారిశుద్ధ్య కార్మికులు, టాయిలెట్ వర్కర్స్, కాకినాడ స్పెషల్ సానిటేషన్ వర్కర్స్ అన్ని రంగాల కార్మికుల విధులు నిలుపుదల చేస్తామని సమ్మెలో పాల్గొంటామని, మా సమస్యల కోసం చేస్తున్న సమ్మెకు ప్రజల సహకరించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బంగారు రాజేష్, జనిపల్లి అప్పన్న, రవీంద్ర, నాగేశ్వరరావు, తాతారావు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిజిహెచ్‌లో స్వచ్ఛంద రక్తదానం

**కాకినాడ.పెన్ పవర్ జూన్ 10 :**
ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా రంగరాయ వైద్య విద్యార్థులు స్వచ్ఛంద రక్తదానం చేశారు. జిజిహెచ్ సర్జికల్ సెమినార్ హాలులో జరిగిన కార్యక్రమంలో సుమారు 58మంది వైద్య విద్యార్థులు రక్తదానం చేశారు.జిజిహెచ్ సూపరింటెండెంట్ డా.లావణ్య కుమారి వైద్య విద్యార్థులతో వివక్షత లేకుండా రక్తదానం చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమంలో ఆర్ఎమ్సీ ప్రిన్సిపాల్, డా.విష్ణువర్ధన్,అడిషనల్ డిఎంహెచ్ఓ డా.రమేష్, వైస్ ప్రిన్సిపాల్డా.ఉమామహేశ్వరరావు,జిజిహెచ్ బ్లడ్ సెంటర్ ముఖ్య అధికారిణి డా.రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.



# మహిళల పై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన సాక్షి యాజమాన్యాన్ని బ్యాన్ చేయాలి

## కాకినాడ రూరల్ టీడీపీ మహిళలు డిమాండ్

**కాకినాడ.పెన్ పవర్ జూన్ 10 :**
ఇటీవల సాక్షి టివిలో జరిగిన ఓ ఇంటర్వ్యూలో అమరావతి మహిళలను కించపరుస్తూ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మంగళవారం తెలుగుదేశం పార్టీ కాకినాడ రూరల్ నియోజకవర్గ కో-కోఆర్డినేటర్ కటకంశెట్టి వెంకటప్రభాకర్ సారధ్యంలో కాకినాడ రూరల్ మండలం సర్పవరం జంక్షన్ లోని తెలుగుదేశం పార్టీ కాకినాడ రూరల్ నియోజకవర్గ



మహిళా నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ముందుగా సర్పవరం జంక్షన్ లోని స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రాహానికి నివాళులర్పించి అక్కడి నుండి ర్యాలీగా సర్పవరం పోలీస్ స్టేషన్ కు వెళ్ళి సాక్షి యాజమాన్యం పై ఫిర్యాదు చేశారు. ఈ సంధర్భంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మాజీ తెలుగు మహిళ అధ్యక్షురాలు ఏటుకూరి నాగమణి మాట్లాడుతూ మహిళల పై అనుచిత వ్యాఖ్యలు చేసిన సాక్షి యాజమాన్యాన్ని బ్యాన్ చేయాలని అన్నారు. కూటమి ప్రభుత్వంలో మహిళా సాధికారతకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ ప్రోత్సహిస్తున్న తీరును చూసి ఓర్వలేని వైసిపి పార్టీ వారు తమ సొంత మీడియాతో ఇష్టానుసారం మాట్లాడటం సరికాదని దుయ్యబట్టారు. అమరావతి పోరాటంలో మహిళలు ఎంతో ఆదర్శప్రాయంగా నిలిచారని, అటువంటి మహిళలను ఈ విధంగా మాట్లాడిన వీరి ఇంట్లో కూడా మహిళలు ఉన్నారు అనే విషయం గుర్తుంచుకోవాలని అన్నారు. తక్షణం సాక్షి మీడియాతో బ్యాన్ చేసి దీనికి బాధ్యులైన వారి పై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకురాలు కంచిమర్తి లావణ్య, జనసేన వీర మహిళ ముమ్మిడి పుష్పలత, పొదరాపు ఉమా, మందారపు లోవ తులసి, చిక్క షాలిని, రేణుక, అనుసూరి భవాని, వంగ అనంతలక్ష్మి, మేడిశెట్టి అనంతలక్ష్మి, సూర్య కుమారి, కట్టిమేను దేవి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'యోగా' మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది

## డైరెక్టర్ డాక్టర్ నాయుడు



**కాకినాడ.పెన్ పవర్ జూన్ 10 :**
స్థానిక ఆదిత్య డిగ్రీ,పీజీ కళాశాల(స్వయం ప్రతిపత్తి) లో యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా యోగ గురువు టి తేజేశ్వరరావుచే యోగాసనాల సాధన, అవగాహన నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్ నాయుడు తెలిపారు.ఈ సంధర్భంగా డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్ నాయుడు మాట్లాడుతూయోగా అనేది వేల సంవత్సరాల నాటి పురాతన భారతీయ తత్వశాస్త్రం అని అన్నారు.సాధన చేయడం వలన గుండె సంబంధ వ్యాధులు రావని అన్నారు. కండరాల బలం మెరుగుపడటం, రక్తపోటు సాధారణీకరణ వంటి అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయని అన్నారు.యోగా మానసిక ఒత్తిడిని తగ్గిస్తుందని తెలిపారు.యోగా శిక్షకులు తేజేశ్వరరావు మాట్లాడుతూయోగ శాస్త్రాన్ని విశ్వవ్యాప్తం చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ధన్యవాదాలు తెలిపారు. యోగ విద్య ప్రతి ఒక్కరి జీవన విధానంలో భాగస్వామ్యం కావాలని తెలిపారు.రోజు సూర్య నమస్కారాలు చేయాలని అన్నారు.అష్టాంగ యోగ మార్గాలను తెలిపి,అధ్యాపకులతో ఏకాగ్రత ఆసనాలను వేయించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధ్యాపకులను, శిక్షణ ఇచ్చిన తేజేశ్వరరావును ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణ రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ నాయుడు అభినందించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, క్యాంపస్ ఇంచార్జ్ ఎన్ మూర్తి అధ్యాపకులు పాల్గొన్నారు.

# అనూప్ఓకేషనల్ కళాశాల విద్యార్థినికి సైనింగ్ స్టార్ అవార్డు

**అడ్డతీగల,పెన్ పవర్, జూన్ 10:**
అడ్డతీగల అనూప్ ఓకేషనల్ జూనియర్ కళాశాలలో ఎం పి హెచ్ డబ్ల్యు కోర్స్ చదివి అత్యధిక మార్కులు సాధించిన సారంగి. ప్రవర్తిని ఉత్తమ సైనింగ్ స్టార్ అవార్డు లభించింది. పాడేరులో సోమవారం జరిగిన అవార్డుల ప్రధానోత్సవం లో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా విద్యార్థిని సైనింగ్ స్టార్ అవార్డును అందించి సన్మానించారు. ఈ సందర్భంగా అవార్డు అందుకున్న ప్రవర్తిని నీ కళాశాల కరస్పాండెంట్ చీకట్ల .ఆశీర్వాదం. మరియు కళాశాల సిబ్బందిఅభినందించారు.




# ఫలించిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కృషి



## ఐఐఎఫ్టి నిర్మాణానికి రూ.25 కోట్లు మంజూరు

## త్వరలోనే క్యాంపస్ ను అందుబాటులోకి తీసుకొస్తామని కేంద్ర మంత్రి హామీ



**కాకినాడ, పెన్ పవర్ జూలై 10:**
కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ ప్రత్యేక కృషితో యు. కొత్తపల్లి మండలం, పొన్నాడ వద్ద నిర్మాణంలో ఉన్న ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ క్యాంపస్ పూర్తి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం రూ.25 కోట్లు మంజూరు చేసింది. ప్రతిష్టాత్మక ఐ ఐ ఎఫ్ టి క్యాంపస్ 2022 అక్టోబర్ లో కాకినాడ జేఎన్టీయూ ప్రాంగణంలో భవనంలో తాత్కాలిక క్యాంపస్ ను అప్పటి కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, పీయుష్ గోయల్ లు ప్రారంభించగా,అప్పటి రాష్ట్ర ప్రభుత్వం క్యాంపస్ శాశ్వత భవన నిర్మాణానికి యు.కొత్తపల్లి మండలం, పొన్నాడ వద్ద 25 ఎకరాల భూమిని కేటాయించింది. మొత్తం ప్రాజెక్ట్ వ్యయం రూ. 229.81 కోట్లు కాగా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరో 50 శాతం నిధులు భరించేలా ఒప్పందంతో నిర్మాణానికి శ్రీకారం చుట్టారు, అయితే అప్పటి వైసిపి ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ వాటా నిధులు విడుదల చేయకుండా తాత్సారం చేయడంతో క్యాంపస్ నిర్మాణం మధ్యలో ఆగిపోయింది. ఈ దశలో కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ ప్రత్యేక చొరవ తీసుకుని క్యాంపస్ ను ఎట్టి పరిస్థితిలోనూ పూర్తి చేయలనే లక్ష్యంతో గత ఏడాది నవంబర్ 20న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో పాటు, కేంద్రమంత్రి పీయుష్ గోయల్ కు లేఖలు రాసి నిధులు మంజూరుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు, దీంతో పాటు ఎప్పటికప్పుడు ఢిల్లీ లో సంబంధిత కేంద్ర మంత్రిత్వ శాఖ ప్రతినిధులను స్వయంగా కలిసి ఒత్తిడి తేవడంతో స్పందించిన కేంద్ర ప్రభుత్వం తొలి విడతగా రూ. 25 కోట్లు నిధులు విడుదల చేసేందుకు అంగీకరించినట్లు ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వ వాటా నిధులతో పాటు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వ వాటా నిధులను సమీకరించి త్వరలోనే క్యాంపస్ శాశ్వత భవనాన్ని అందుబాటులోకి తీసుకొస్తామని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు.

# ఆడపిల్లలు చదువుపై శ్రద్ధ పెట్టి లక్ష్యాలు సాధించాలి

**జగ్గంపేట, పెన్ పవర్, జూన్ 10:**
ఆడపిల్లలు చదువుపై శ్రద్ధ పెట్టి తమ లక్ష్యాల వైపు అడుగులు వేసి వాటిని నెరవేర్చుకోవాలని జిల్లా బాలల సంరక్షణ అధికారి వెంకట్రావు అన్నారు. మంగళవారం జగ్గంపేట మండలం రామవరం గ్రామపంచాయతీలో జగ్గంపేట సిడిపిఓ పూర్ణిమ అధ్యక్షతన కిషోర్ వికాసం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి జిల్లా బాలల సంరక్షణ అధికారి వెంకట్రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన 12 అంశాలపై బాలికలకు వివరించారు. బాల్య వివాహాల వల్ల కలిగే దుష్ప్రభావాలను తెలియజేశారు. రామవరం గ్రామం బాల్యవివాహాల రహిత గ్రామంగా ప్రకటించడానికి సర్పంచ్ పంచాయతీ, సభ్యులు తీర్మానం చేయాలని దీనికి గ్రామస్తులు, తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. టిడిపి తెలుగు యువత ఉపాధ్యక్షుడు అడబాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామంలోని విద్యార్థులు ముఖ్యంగా బాలికలు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలు



అధిరోహించాలన్నారు. అనంతరం పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దొడ్డ శ్రీను, జనసేన నాయకుడు మొగలి గంగాధర్, వార్డు మెంబర్ వెంకటేష్, టిడిపి నాయకులు దాట్ల సుబ్బరాజు, నీలం నాగులు, చనుబోయిన నూకరాజు, గుర్రం వీరబాబు, సూపర్వైజర్ సునీత, అంగన్వాడీ టీచర్లు తల్లిదండ్రులు కిషోర్ బాలికలు పాల్గొన్నారు.

# గడియార స్థంభం సెంటర్‌లో ధర్నా




**పెన్ పవర్, అమలాపురం, జూన్ 10 :**
మహిళలను కించపరుస్తున్న సాక్షి మీడియాను రద్దు చేయాలంటూ తెలుగు మహిళలు ఆధ్వర్యంలో అమలాపురం గడియార స్థంభం సెంటర్ లో ధర్నా చేపట్టారు.రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు గారి ఇంటి వద్ద నుండి గడియారం స్తంభం సెంటర్ వరకు మహిళలను కించపరిచిన సాక్షి మీడియాని రద్దు చేయాలి అంటూ నినాదాలు చేసుకుంటూ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు , రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ సత్తిబాబురాజు , రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ కదలి వెంకటేశ్వరరావు , అమలాపురం పట్టణ టిడిపి అధ్యక్షులు తిక్కిరెడ్డి నేతాజీ , మాజీ జడ్పీటీసీ శ్రీమతి అధికారి జయవెంకటలక్ష్మి బాబ్జి , అమలాపురం రూరల్ మండల టిడిపి అధ్యక్ష్యులు చొల్లంగి సాయిబాబు, దేవరపల్లి వీరేష్ కుమార్ ,మాజీ అమలాపురం రూరల్ మండల టిడిపి అధ్యక్ష్యులు మల్లుల పొల్లయ్య ,నల్లా స్వామి , మాకిరెడ్డి పూర్ణిమ, గెల్లా మీనాకుమారి, పెనుమాల సునీత, మాడ మాధవి ,సత్యవాణి ,నడింపల్లి ఉదయబాబు , నల్లా మల్లిబాబు , నల్లా చిట్టి , పుల్లయ్య నాయుడు ,నందుల దొరబాబు , పెద్దిరెడ్డి రాము ,నల్లా సుబ్బారావు , ఆవుపాటి గోపాల్ , చీకట్ల యేసు , రాజులపూడి భీముడు , కామన రాజు , మంద గెద్దయ్య , మార్గని శ్రీను , కొల్లు విష్ణుమూర్తి , సాంబ , కంఠంశెట్టి శ్రీనివాస్ , నామడి తారక్ , బుడితి రాజు తదితరులు పాల్గొన్నారు.

# అడ్డతీగల సిహెచ్సిలో ప్రధానమంత్రి మాతృత్వ అభినయన్

**అడ్డతీగల పెన్ పవర్ జూన్ 10 :**
స్థానిక అడ్డతీగల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సి హెచ్ సి) హాస్పిటల్ లో డాక్టర్ జగదాంబ గైనకాలజిస్ట్ 66 మంది గర్భిణీ లకు ఉచితంగా గర్భధారణ పరీక్షలు చేశారు. సోమవారం, మంగళవారం జరిగిన పి.యం.ఎస్.ఎమ్.ఎ ప్రధానమంత్రి మాతృత్వ అభియాన్ లొ భాగంగా ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం ప్రతి గర్భిణీ స్త్రీ ఉచితంగా సమగ్రంగా మరియు నాణ్యమైన, ప్రసవానంతరం సంరక్షణనను అందించడానికి భారత ప్రభుత్వం ప్రతి నెల 9,10 తేదీలలో గవర్నమెంట్ హాస్పిటల్ లో పరీక్షలు చేస్తారని, డాక్టర్ పండా.సతీష్ మెడికల్ ఆఫీసర్ అన్నారు. అలాగే అవసరం అయినా వారికీ స్కానింగ్ మరియు రక్త పరీక్షలు లు చేసి మందులు ఇస్తారు అని చెప్పారు. ఈ కార్యక్రమం లొ న్యూట్రిషన్,పౌష్టికమైన, ఆహారం,గర్భిణీ అని తెలిసిన వారికీ రక్తం ఎంత ఉండాలి,ఏమి తింటే రక్తం తల్లికి పెరుగుతుంది, అలాగే చుట్టూ ప్రకలా గ్రామాల నుంచి వచ్చిన అంగన్వాడీ, ఆశ లకు మరియు ఎనిమిక్ గా ఉన్న గర్భిణీ లకు హాస్పిటల్ కౌన్సిలర్ నారే.వాసు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. అలాగే ఈ కార్యక్రమం లొ హెడ్ సిస్టర్, దేవుడు,నాగమణి, లక్ష్మి, హాస్పిటల్ స్టాఫ్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# కూటమి ఏడాది పాలన అభివృద్ధి, సంక్షేమం

## శాసనసభ్యులు వనమాడి కొండబాబు

**కాకినాడ.పెన్ పవర్ జూన్ 10 :**
ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ఏడాది పాలన కొనసాగించిందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. మంగళవారం శాసనసభ్యులు క్యాంప్ కార్యాలయం నందు క్లస్టర్ యూనిట్ ఇన్చార్జిలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు వనమాడి కొండబాబు మాట్లాడుతూ జూన్ 12 వ తేదికి కూటమ ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా గురువారం సాయంత్రం 4 గంటలకు కాకినాడ నగరం బాలాజీ చెరువు సెంటర్ నుండి సాలిపేట, మెయిన్ రోడ్డు మీదుగా తిరిగి బాలాజీ చెరువు సెంటర్ వరకు విజయోత్సవ ర్యాలీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.కొండబాబు మాట్లాడుతూ గత వైసీపీ పాలకుల చేసిన తప్పులు సరిచేసి, ప్రజా సంక్షేమాన్ని, నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టిసారిస్తూ, ప్రజల అభిప్రాయలకు విలువిస్తూ వారి ఆలోచనలు, ఆకాంక్షలను నిజం చేస్తూ కూటమి ప్రభుత్వం పరిపాలన కొనసాగించడం జరుగుతుందని, గత ఐదేళ్ల వైసీపీ పాలనలో అవినీతి అక్రమాలు, నేరాలకు నిలయంగా మారిన రాష్ట్రాన్ని కాకినాడ నగరాన్ని రక్షించుకోవాలన్న ధృఢచిత్తంతో వైసీపీ పాలకులు కుయుక్తులకు చరమగీతం పాడాలన్న కృతనిశ్చయంతో 2024 సార్వత్రిక ఎన్నికల్లో కాకినాడ నగర ప్రజలు చరిత్రలో నిలిచిపోయేలా కూటమి పార్టీకు కనివినీ ఎరుగని విజయం కట్టబెట్టారని, రాబోయే కాలంలో మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తూ కాకినాడ నగరాన్ని మరింత అభివృద్ధి పరిచి ప్రజా పరిపాలన కొనసాగించడం జరుగుతుందని కొండబాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, బచ్చు శేఖర్, గదుల సాయిబాబా, పలివెల రవి అనంత కుమార్, తుమ్మల రమేష్, పంతాడి రాజు, చింతా పేర్రాజు, ఒమ్మి బాలాజీ, %గూఎణ% మెంటారావు, తాజద్దీన్, చింతలపూడి రవి, అంబటి చిన్న, సీకోటి అప్పలకొండ, కోనాడ ప్రకాష్, బంగారు సత్యనారాయణ, ఎరిపిల్లి రాము, తుమ్మల సునీత, పిర్ల లక్ష్మీ ప్రసన్న, వడిసెల దాలమ్మ, రాణి, బత్తిన ఉమా, మూగు రాజు, మోసా పేతురు, పసుపులేటి వెంకటేశ్వరరావు, నల్లూరి శ్రీనివాస్, గోపిశెట్టి బూరయ్య, తదితరులు పాల్గొన్నారు.



# పని గంటల భారాన్ని తగ్గించకపోతే ఆందోళన ఉధృతం చేస్తాం

### -సిఐటియు నాయకులు హెచ్చరిక

**కిర్లంపూడి, పెన్ పవర్, జూన్ 10:**
రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ సమావేశంలో నిర్ణయించిన నిర్బంధ 10 గంటల పని భారాన్ని పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. పెంచిన పని గంటల భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేస్తూ సోమవారం



తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ సంపద సృష్టికర్తలు పెట్టుబడిదారులు ఉన్నప్పుడు కార్మికులకు పని గంటలు పెంచవలసిన పని ఏముందని ప్రశ్నించారు. మహిళలకు భద్రత లేని రోజుల్లో రాత్రిపూట పని చేయించడం మానుకోవాలన్నారు. పన్నులు పెంచి,నిత్యవసర వస్తువులు



ధరలు పెంచుతున్నప్పుడు కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత 14 సంవత్సరాలుగా ప్రభుత్వం కనీస వేతనాలు పెంచకుండా నిలుపుదల చేసారని ఆవేదన వ్యక్తం చేసారు. పోరాడి సాధించిన 8 గంటల పని దినాలను కాపాడాలని కోరారు. పని గంటల భారాన్ని తగ్గించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలియజేశారు. అనంతరం తహాసిల్దార్ జె చిరంజీవికి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు టీ జీవా, ఆర్ ఈశ్వరరావు, సిహెచ్ రత్నం,ఎం శుభరత్నం షేక్ హాసీనా, ఎస్ ఎలిజిబెత్ రాణి, కె కుమారి,పి సావిత్రి, జి రత్నం అధిక సంఖ్యలో అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# సాక్షి కార్యాలయంపై దాడులు చేయడం సరికాదు

### -కిర్లంపూడి పోలీస్ స్టేషన్లో వినతిపత్రం అందజేసిన ప్రెస్ క్లబ్ సభ్యులు.



**కిర్లంపూడి, పెన్ పవర్, జూన్ 10:**
సాక్షి కార్యాలయాలపై దాడులకు పాల్పడడం మంచి పరిణామం కాదని కిర్లంపూడి ప్రెస్ క్లబ్ సభ్యులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా స్థానిక రిపోర్టర్లు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో పత్రికా స్వేచ్ఛ అత్యంత కీలకమైనదని అటువంటి వ్యస్థను నిర్వీర్యం చేయాలనే ఆలోచన సరి అయినది కాదన్నారు. సాక్షి కార్యాలయాలపై దాడులు చేసిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని మంగళవారం కిర్లంపూడి పోలీస్ స్టేషన్ ఎస్సై జి.సతీష్ కు వినతి పత్రం అందజేశారు..ఈ కార్యక్రమం లో కిర్లంపూడి ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు పెంటకోట సాయిబాబు,బొండా కృష్ణ, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉడతా అప్పారావు, ఉప కోశాధికారి చెప్పుల రాంబాబు, గౌరవ సలహాదారు మొల్లేటి సాంబశివ, సీనియర్ పాత్రికేయులు శకరణం కృష్ణ, మూరా చంటిబాబు,ఆడారి సురేంద్ర,ఆడారి గంగబాబు ఎ ఎన్ ఎల్ జగన్, తదితరులు ఉన్నారు.

# కిశోర వికాసం వేసవి శిక్షణ శిబిరాల ముగింపు

**ఆలమూరు, పెన్ పవర్, జూన్ 10**
మండలంలోని మూలస్థానం అగ్రహారం గ్రామ సచివాలయ పరిధిలోని ఐసిడిఎస్ సిడిపిఓ గజలక్ష్మి ఆధ్వర్యంలో కిశోర వికాసం వేసవి శిక్షణ శిబిరాల ముగింపు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ గజలక్ష్మి మాట్లాడుతూ బాల్య వివాహాల వలన కలిగే దుష్ప్రయోజనాలు వాటి నివారణ గురించి కిషోర్ బాలికలకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించి, భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా వివిధ యోగాసనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చిక్కాల వీరమాత, సూపర్వైజర్ వరలక్ష్మి,ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, సచివాలయం సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, కిషోర్ బాలికలు పాల్గొన్నారు.



## షిరిడి సాయిబాబా వార్షికోత్సవం

# ఆలయంలో ప్రత్యేక పూజలు

**ఏలేశ్వరం, పెన్ పవర్, జూన్ 10:**
స్థానిక సాయిబాబా మెట్టపై వేంచేసి ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా 78 వ వార్షికోత్సవం మంగళవారం ఘనంగా ప్రారంభమైంది.ఏలేశ్వరం సాయిబాబా మెట్టగా ప్రసిద్ధి చెంది, ఘనమైన చరిత్ర గల షిరిడి సాయి నాధుని ఆలయం నిర్మించి 78 వసంతాలు గడిచింది. ప్రసిద్ధి చెందిన షిరిడీలో ఆలయం కట్టకముందే, ఏలేశ్వరంలో మెట్టపై ఆలయం నిర్మింపబడి శిరిడి సాయినాధుని ఆనాటి భక్తులు కొలువు తీర్చారు. అనేక చారిత్రక ఆన వాళ్లకు ప్రతీక గా నిలిచిన సాయిబాబా మెట్ట భారత స్వతంత్ర సంగ్రామ పోరాటంలో గరివెళ్లమంగడు, అల్లూరి సీతారామరాజు వంటి సమరయోధులకు కొన్నేళ్లపాటు సాధువుల రూపంలో ఉన్న స్వతంత్ర యోధులకు ఆశ్రయం కల్పించింది. ఏలేశ్వరం పట్టణంతో పాటు పరిసర మైదాన ప్రాంత వాసుల కు ప్రకృతి సోయగాలను పరిచయం చేసి, పర్యాటకులకు మనవిందు చేసిన ప్రాంతంగా ప్రఖ్యాతి పొందింది. అసలు విషయానికొస్తే 78వ వసంతంలోకి వచ్చిన సాయినాధుని



మూర్తి భావించిన దివ్య రూపం నేటికీ ఎంతో కళాత్మకంగా ఉంటుంది. కనులారా చూసిన భక్తులకు సాయినాథుడే తమ వైపు చూస్తున్నట్లు అనుభూతిని కల్పిస్తుంది. కోరిన కోర్కెలు తీర్చే భగవంతునిగా ఏలేశ్వరంలో శిరిడి సాయినాథ్ పట్ల భక్తులకు అపారవిశ్వాసం. వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆలయానికి ప్రత్యేక అలంకరణ చేసారు.

సాయిబాబా విగ్రహాన్ని పూలతో అలంకరించి ఆలయ ప్రాంగణమంతా విద్యుత్ దీపాలతో ప్రత్యేక అలంకరణ చేశారు.తెల్లవారుజామున నాలుగు గంటల నుండి ఆలయంలో భక్తులు అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ఆలయ ప్రధాన పూజారి ఐలూరి సాయి శర్మ ఆధ్వర్యంలో, తెల్లవారుజామున 4 గంటల నుండి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వర్షం పురస్కరించుకొని భక్తులు వేలాదిగా తరలివచ్చి షిరిడి సాయినాధునికి ప్రత్యేక పూజలు చేశారు. పలు భజన భక్త సమాజంలు ఉదయం నుంచి భజన పాటలు అలపించారు.

# పారుకాలువ శుభ్రత పనులు వేగవంతం

## డిసి అధ్యక్షుడు మెర్ల, డ్రైన్స్ డిఈ పోచారావు

**ఆలమూరు, పెన్ పవర్, జూన్ 10**
స్థానిక డిసీ పరిధిలోని మడికి నుండి మండపేట వరకు విస్తరించి ఉన్న మురికి నీటి కాలువను శుభ్రపరిచే పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని డిసి అధ్యక్షుడు మెర్ల గోపాలస్వామి, డ్రైన్స్ డిఈ పోచారావు అన్నారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని మోదుకూరు వద్ద డ్రైన్ తవ్వకాలను వారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంటకాలువలకు ఆనుకుని ఉన్న ఈ మురికినీటి ప్రవాహం వల్ల గత కొంత కాలంగా రైతులకు సాగునీటి సమస్యలు, చేలు తడిసిపోవడం, పొలాల్లో నీరు నిల్వ ఉండే సమస్యలు తీవ్రంగా ఎదుర్కొంటున్నారన్నారు. ఈ నేపథ్యంలో క్షేత్ర సాయిలో పరిశీలించి రైతుల పంటలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా, స్థానిక అధికారులతో కలిసి కాలువ శుభ్రత పనులను జెసిబి సాయంతో చేయిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ మురికినీటి కాలువ వల్ల సాగులో ఉన్న పంటలు ఎండిపోవడం, కీటకాల విజృంభణ వంటి సమస్యలు తలెత్తకుండా ఉండేలా మేము ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. దీంతో రైతుల పంటల సాగుకు అనుకూల వాతావరణం ఏర్పడి, అడ్డంకులు తొలగినట్లు అవుతుందని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ సుబ్రహ్మణ్యం, చొప్పెల్ల కాలువ సాగునీటి సంఘం వైస్ చైర్మన్ పాలచర్ల సత్యనారాయణ, రైతులు, ఇరిగేషన్ సిబ్బంది, పాల్గొన్నారు.



# యోగాసాధనతో ఆరోగ్యం పదిలం

## జిల్లా వెటర్నరీ డిఏహెచ్ఓ వెంకట్రావు

**ఆలమూరు, పెన్ పవర్, జూన్10**
ప్రతి రోజు యోగ సాధన చేయడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం పదిలంగా ఉంటుందని జిల్లా వెటర్నరీ డిఏహెచ్ఓ డా. కె.వెంకట్రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పశు వైద్యశాల వద్ద వెటర్నరీ ఏడి డా. ఎల్.అనిత ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించగా ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆలమూరు, కపిలేశ్వరపురం మండలాలకు చెందిన పశుసంవర్ధక శాఖ వైద్యులు, సిబ్బంది హాజరై యోగాసనాలు వేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రిటైర్డ్ డిడి, యోగా నిపుణులు డా.రామకోటేశ్వరరావు యోగా ప్రాముఖ్యతను విశదీకరించి, అందరి చేత యోగాసనాలు వేయించారు. యోగా, ప్రాణాయామం దినచర్యలో భాగం చేసుకోవడం ద్వారా మానసికోల్లాసం కలుగుతుందని దానితో రోజంతా ఉత్సాహంగా పనిచేయవచ్చన్నారు. రిటైర్డ్ సైంటిస్ట్ డా. జాన్ బాబు ఆరోగ్యకర జీవన విధానానికి అవసరమైన టిప్స్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యులు డాక్టర్ భాను ప్రసాద్, డాక్టర్ వినోద్ కుమార్, డాక్టర్ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.



# ఏజెన్సీలో గంగాలమ్మ రాణాలు జోరు





## హడలిపోతున్న వాహనదారులు

**వై రామవరం, పెన్ పవర్, జూన్ 10:**
ఏజెన్సీలో గంగాలమ్మ పండక్కి సంబంధించిన టానాలు ఏర్పాటు చేయడంతో వాహనదారులు బెంబేలెత్తిపోతున్నారు. ఏజెన్సీలోని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే పండగలలో గంగాలమ్మ పండుగకు అత్యధికంగా ప్రాధాన్యత ఇస్తారని పలువురు తెలిపారు. గతంలో రహదారి ప్రక్కన ఉన్న గ్రామాలే ట్టానాలను ఏర్పాటు చేసి ఒకే ఒక్క రోజు చందాలు వసూలు చేసేవారని తెలిపారు. కానీ ప్రస్తుతం మారుమూల గ్రామాల నుండి కూడా ప్రజలు వచ్చి అక్రమంగా టానాలు ఏర్పాటు చేసి నిర్బంధంగా చందాలు వసూలు చేస్తున్నారని అంటున్నారు. గ్రామాలలో ట్టానాలను పాట పాడి మరీ అక్రమంగా నిర్బంధంగా చందాలు వసూలు చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. వీటిని నిరోధించవలసిన అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరించడంతో యదేచ్ఛగా అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఒక్కరోజు బయటికి వెళ్లాలంటే 30 కిలోమీటర్ల ప్రయాణం చేయాలంటే 100 నుండి 150 రూపాయలు ట్టానాలకు ఇవ్వవలసి వస్తుందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి రహదారికి అడ్డంగా తానాలను ఏర్పాటు చేయకుండా చర్యలు తీసుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పలువురు కోరుచున్నారు.

# ఉన్నత చదువుకు ఆర్థిక సాయం



**పెద్దాపురం, పెన్ పవర్, జూన్ 10 :**
పాలిటెక్నిక్ విద్యార్థికి ఆర్థిక సాయం అందించేందుకు పెద్దాపురం కొప్పుల వెలమ సంక్షేమ సంఘం ముందుకొచ్చింది. పెద్దాపురం పట్టణానికి చెందిన చీపురుపల్లి రాజు కుమారుడైన తేజ వీర వెంకట సాయి పోలిటెక్నిక్ చదువు నిమిత్తం రూ. ఎనిమిది వేలు ఆర్థిక సాయాన్ని బీజేపీ నాయకుడు అల్లు ప్రసాద్ చేతులమీదుగా అందజేసినట్లు పెద్దాపురం పట్టణ కొప్పుల వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పప్పుల బుజ్జి, ప్రధాన కార్యదర్శి యాళ్ళ వీరబాబు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఉన్నత చదువుల కోసం ఆర్థికంగా తాములేమని బాధపడవద్దని, పేద విద్యార్థుల ఉన్నత చదువులకు ఆర్థికంగా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి బాబురావు, వెలగల వెంకట రమణ, తైనాల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్‌లో పుట్టినరోజు వేడుకలా?



**సామర్లకోట, పెన్ పవర్, జూన్ 10 :**
విధులను పక్కన పెట్టి ప్రభుత్వ కార్యాలయమైన పోలీస్ స్టేషన్ ను పుట్టినరోజు వేదికగా మార్చి పార్టీ చేసుకున్నారు సామర్లకోట పోలీసులు. పెద్దాపురం సబ్ డివిజన్ పరిధిలోని సామర్లకోట పోలీస్ స్టేషన్ లో ట్రాఫిక్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న అడపా గరగారావు జన్మదినోత్సవ వేడుకలు స్థానిక పోలీస్ స్టేషన్ లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐకు సిఐ ఏ. కృష్ణభగవాన్, ఎస్ఐ మూర్తి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పెద్దాపురం డీఎస్పీ డి. శ్రీహరిరాజు సమక్షంలో పుట్టినరోజు వేడుకలు జరగడంతో పోలీసుల తీరుపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి.

# వైభవంగా మరిడమ్మ ఉయ్యాలతాళ్ళ ఉత్సవం





**పెద్దాపురం, పెన్ పవర్, జూన్ 10 :**
భక్తుల పాలిట కొంగుబంగారంలా విరాజిల్లుతున్న పెద్దాపురం మరిడమ్మ అమ్మ వారి ఉయ్యాలతాళ్ళ ఉత్సవం మంగళవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. జేష్ఠ శుద్ధ పౌర్ణమి తిథి పురస్కరించుకొని అమ్మ వారి జాగరణ ఉత్సవానికి 15 రోజుల ముందు ఉయ్యాలతాళ్ళ ఉత్సవాన్ని నిర్వహించడం ఆచారంగా వస్తోంది. స్థానిక పాత పెద్దాపురం కోటముందుకు చెందిన దళిత యువకులు రైతులు ఇచ్చిన రెండు తాటి చెట్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి వాటిని నరికి పట్టణంలోని ప్రధాన వీధులగుండా మోసుకుంటూ ప్రత్యేక డప్పు వాయిద్యాలు, గరగలతో వాటిని ఆలయం వద్దకు మోసుకు వచ్చారు. అనంతరం వేద మంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ ఆ తాటిచెట్లతో అమ్మవారి ఆలయం ముందు ఊయల వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అసిస్టెంట్ కమీషనర్ కె. విజయలక్ష్మి, ఆలయ సిబ్బంది రమణ, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా చెముడులంక విశాలాక్షి అమ్మవారి తీర్థమహోత్సవం

**ఆలమూరు, పెన్ పవర్, జూన్ 10**
ఆలమూరు మండలం చెముడులంక జాతీయ రహదారి చెంతన కొలువుదీరి ఉన్న శ్రీ విశాలాక్షి కనకదుర్గ అమ్మవారి తీర్థమహోత్సవం మంగళవారం వైభవంగా జరిగింది. ఉదయం నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.ఆలయ ప్రాంగణమంతా విద్యుత్ అలంకరణతో ఆలయ కమిటీ వారు తీర్చిదిద్దారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. తీర్థమహోత్సవం సందర్భంగా జాతీయ రహదారిపై భక్తులు రాకపోకలతో ట్రాఫిక్ అంతరాయం లేకుండా స్థానిక ఎసై అశోక్ ఆద్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తు నిర్వహించారు.



# శ్రీరామతత్వమే భారతీయత



**సామర్లకోట, పెన్ పవర్, జూన్ 10 :**
శ్రీరామతత్వమే భారతీయతని సనాతన ధర్మ గీతా ప్రచారకులు, భగవద్గీత ప్రచార సేవా సమితి వ్యవస్థాపకులు మల్లిఖార్జునస్వామి అన్నారు. సామర్లకోట పట్టణ పరిధిలోని మఠం సెంటర్ కొత్తూరు వీధిలో గల సిద్ధి వినాయక ఆలయ సన్నిధిలో మంగళవారం నిర్వహించిన హనుమాన్ చాలీసా పారాయణం, శ్రీరామనామ స్మరణ ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లి ఖార్జునస్వామి భక్తులనుద్దేశించి ప్రసంగిస్తూ భారత జాతీయ జీవనంలో రాముడు, రామాయణానికి ఉన్న ప్రాధాన్యం అపారమైనదని, రామాయణం కొన్ని దశాబ్దాలుగా భారతీయుల సాంస్కృతిక వ్యక్తిత్వాన్ని ప్రభావితం చేస్తోందన్నారు. అది మానవ ఉద్వేగాలు, నైతిక సందిగ్ధాల సమ్మేళనమన్నారు. రామాయణం అనువాదం కాని భాష అంటూ దేశంలో లేదని, రామాయణ గాథ అన్ని భాషల్లో, సాహిత్యాల్లో సృజనాత్మకతను ప్రతిఫలించిందని తెలిపారు. సనాతన ధర్మానికి, సంస్కారానికి, పితృవాక్య పరిపాలనకు, దుష్ట సంహారానికీ పేరొందిన శ్రీరాముడు మనదేశంలో అనాదిగా నెలకొన్న విలువలకు ప్రతీకని, ఆ విలువలు సార్వత్రికమైనవి, శాశ్వత మైనవన్నారు. అయోధ్యలో జన్మించిన శ్రీరాముడి ఆనవాళ్లు శ్రీలంక వరకు అడుగడుగునా ఉన్నాయని, రాముడి పాదాలను దేశమంతా ప్రజలు పూజిస్తారన్నారు. కోదండ రాముడి మందిరం లేని ఊరు మన దేశంలో లేదని, కోట్లాదిమంది భారతీయుల ఇళ్ళలో ఇప్పటికీ రామకోటి రాసేవారున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షుడు నేతి వీరభద్రరావు, గౌరవ సభ్యులు గొర్రెల చిన్నారావు, కార్యదర్శి సత్యకుమార్, ఆలయ కమిటీ సభ్యులు కె. గోపాలకృష్ణ, శ్రీదేవి, వల్లూరి సతీష్, విప్పర్ల సాయిబాబు, కె. చంద్రశేఖర్, సత్యవేణి, కె. సత్తిబాబు, దుర్గాభవాని, గొల్లబాబు, వెంకటలక్ష్మి, పి. మోహనలక్ష్మి, వి. వెంకటలక్ష్మి, లక్ష్మి, జయ, సూర్యావతి, కాంతం, లావణ్య, పద్మ, పార్వతి సత్యవతి, రాజీ, రామలక్ష్మి, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిజానికి సంకెళ్లు రాజ్యాంగ అపహాస్యమే





**పెద్దాపురం, పెన్ పవర్, జూన్ 10:**
జర్నలిజానికి సంకెళ్లు రాజ్యాంగాన్ని అపహాస్యం చేయడమేనని సీనియర్ జర్నలిస్టు అడపా వెంకట్రావు, ఐజేయు సభ్యుడు రాకుర్తి రాంబాబు అన్నారు. సీనియర్ పాత్రికేయుడు కొమ్మినేని శ్రీనివాసరావును ఏపీ పోలీసులు అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ మంగళవారం పెద్దాపురం నియోజకవర్గ పాత్రికేయులు స్థానిక డీఎస్పీ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం డీఎస్పీ డి. శ్రీహరిరాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అడపా వెంకట్రావు, రాకుర్తి రాంబాబులు మాట్లాడుతూ ప్రభుత్వ పాలనలో పాత్రికేయుల పాత్ర చాలా కీలకమని, ప్రజలకీ ప్రభుత్వానికి వారధిగా ఎన్నో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారన్నారు. అలాంటి వారిపై అక్రమ కేసులు పెట్టి పత్రికా కార్యాలయాలపై దాడులు చేయడం అప్రజాస్వామ్యమని అన్నారు. ముమ్మాటికీ ఇది ప్రజాస్వామ్యంపై జరిగిన దాడేనని అభివర్ణించారు. రాష్ట్రంలో జర్నలిస్టులపై దాడులు అరికట్టి పత్రికా స్వేచ్ఛను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పాత్రికేయులు దేవరకొండ సుధాకర్, అడపా శ్రీనివాస్, విజయ్, పెమ్మాడ వీరభద్రర్మ, బిక్కిన వెంకట్, చవ్వాకుల ఈశ్వరరావు, ఉప్పలపాటి చంద్రదాస్, జి. సుబ్రహ్మణ్యం, పి. అశోక్, సిద్ధూ, విల్సన్ రాయ్, ఎన్. అశోక్, లోవరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను మోసం చేయడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

## వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు

**కిర్లంపూడి, పెన్ పవర్, జూన్ 10:**
ప్రజల్ని మోసం చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు ఆరోపించారు. సోమవారం రౌతులపూడి మండలం ములగపూడి, మెరక చామవరం గ్రామాల్లో ముద్రగడ గిరిబాబు పర్యటించారు. గత ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కులాలు, మతాలకు అతీతంగా అన్ని వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు అందించారన్నారు.ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంమే కాకుండా వైయస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలను రద్దు చేసారని గిరిబాబు ధ్వజమెత్తారు. ఏడాది కూటమి పాలనలో ప్రచారం తప్ప అభివృద్ధి లేదన్నారు. ఏడాది కూటమి పాలనలో ప్రజల్ని అన్ని విధాల మోసం చేస్తున్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వంలో ప్రశ్నించిన వారిపై అక్రమంగా కేసులు పెట్టి కక్ష సాధింపులు చర్యలు చేపడుతున్నారన్నారు.సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాస్ ను అరెస్టు చేయడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గొల్లు చిన్న దివానం, వాసిరెడ్డి జమీల్, వాసిరెడ్డి భాస్కర్ బాబు,అంకంరెడ్డి సతీష్, చింతకాయల సత్యనారాయణ, సర్పంచ్ లు రాపర్తి రామకృష్ణ, సర్నం శ్రీను, పులి మధు తదితరులు పాల్గొన్నారు.







# భక్తిశ్రద్ధలతో చండీహోమం

**పెద్దాపురం, పెన్ పవర్, జూన్ 10 :**
భక్తుల పాలిట కొంగు బంగారంలా విరాజిల్లుతున్న పెద్దాపురం పట్టణంలో కొలువై ఉన్న మరిడమ్మ అమ్మవారి దేవస్థానంలో జేష్ఠ శుద్ధ పౌర్ణమి తిథి పురస్కరించుకుని మంగళవారం చండీ హోమం అత్యంత వైభవంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛారణలు, మంగళ వాయిద్యాలు నడుమ అమ్మవారికి ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. లోక రక్షకులైన అమ్మవారి స్వరూపాల్లో చండీ ఒకటని, లోక కళ్యాణార్థం, విశేష కార్యసిద్ధి కోసం సకల చరాచర జగత్ సృష్టికి, స్థితికి, లయకు మూలకారణమైన జగన్మాతను ఆరాధించడం అనాదిగా వస్తోందని, ఏడు వందల మంత్రాలతో కూడిన చండీ సప్తశతిని పారాయణ చేసి, హోమం నిర్వహించడమే చండీ హోమమని పండితులు ఈ సందర్భంగా హోమం విశిష్టత గురించి వివరించారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అసిస్టెంట్ కమీషనర్ కె. విజయలక్ష్మి, ఆలయ సిబ్బంది రమణ, వేద పండితులు, భక్తులు పాల్గొన్నారు.





# కుటుంబ సమస్యలతో మనస్థాపం

## చెట్టుకు ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య

## గొల్లపాలెంలో విషాదం - పోలీసుల దర్యాప్తు

**కాజులూరు, పెన్ పవర్ జూన్ 11:**
కాజులూరు మండలం గొల్లపాలెం ధనలక్ష్మీపేటకు చెందిన సుదరపల్లి శేషారావు (39) చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం ఉదయం వెలుగులోకి వచ్చింది. స్థానికులు , పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, శేషారావుకు భార్య జ్యోతి, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు.అయితే అతను మద్యానికి బానిసై కుటుంబాన్ని నిర్లక్ష్యం చేయడంతో భార్య రెండు రోజుల క్రితం అలిగి పుట్టింటికి వెళ్లిపోయింది.దీనితో తీవ్ర మనస్తాపానికి లోనైన శేషారావు సోమవారం చంద్రు సీతాంభరం మామిడితోటలో ఉన్న జీడిమామిడి చెట్టుకు ఉరివేసుకుని ప్రాణాలు కోల్పోయాడు.స్థానికులు సంఘటనా స్థలాన్ని గమనించి పోలీసులకు సమాచారం అందించగా, గొల్లపాలెం ఎస్ఐ ఎం. మోహనకుమార్ నేతృత్వంలో పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.

## అగ్ని ప్రమాదానికి గురైన పశువులశాలను

# పరిశీలించిన ఎంపీడీవో

**ఆలమూరు, పెన్ పవర్, జూన్10:**
మండలంలోని పెనికేరు గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదానికి గురైన పశువులశాలను మంగళవారం ఇంచార్జ్ డిఎల్పిఓ, ఎంపీడీవో ఏ రాజు పరిశీలించారు. ముందుగా ప్రమాదంలో గాయపడిన పశువులను పరిశీలించి పశుసంవర్ధక శాఖ అధికారులతో మాట్లాడి ప్రమాదపు భీమ వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం రూ.5 వేల రూపాయల ఆర్థిక సహాయంగా బాధిత రైతుకు అందజేశారు. ఈ సందర్భంగా రైతు మినీ గోకులం షెడ్ ను ఏర్పాటు చేయాలని ఆయనను కోరగా విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తగు ఏర్పాట్లు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.



## ఆలయంలో మౌలిక వసతుల

# నిర్మాణ పనులకు భూమిపూజ

**అంబాజీపేట, పెన్ పవర్, జూన్ 10**
అంబాజీపేట కొర్లపాటివారిపాలెంల వేంచేసియున్న శ్రీ భూ సమేత శ్రీ వెంకటేశ్వరస్వామివారి ఆలయంలో మౌలిక వసతుల నిర్మాణ పనులకు భూమిపూజ చేసారు. ఈ సందర్భంగా అలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ మేడిది శ్రీనివాసరావు మాట్లాడుతూ అలయంలో స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు, వివాహ కార్యక్రమాలు నిర్వహించుకునే వారికి అవసరమైన విడిది గదులు, మరుగుదొడ్లు ఏర్పాటు చేసేందుకు నిర్మాణ పనులు మొదలు పెట్టామన్నారు. మౌలిక వసతుల పనులకు సంబంధించి భక్తులు విరాళాలు అందజేసి, అలయ అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. అలయ ప్రధాన అర్చకులు పాణింగపల్లి నరసింహాచార్యులు నిర్మాణ పనులకు సంబంధించి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో మేడిది చిన్న, నయినాల ప్రభాకర్, మేడిది బుచ్చబ్బాయి, పరసా సత్తిబాబు, రవణం రాము, పరసా భరత్, పొట్టుపోతు సాయి తదితరులు పాల్గొన్నారు.



## ఇసుక అక్రమ రవాణా

# రెండు ఇసుక ట్రాక్టర్లు సీజ్

**సీతానగరం, పెన్ పవర్, జూన్ 10:**
తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గం సీతానగరం మండలంలోని ఇసుక అక్రమ రవాణా పోలీసులకు తలనొప్పిగా మారింది. రఘుదేవపురంనుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను మంగళవారం తెల్లవారుజామున 5 గంటల సమయంలో సీతానగరం పోలీసులు అదుపులోకి తీసుకుని సీజ్ చేశారు. ఇటీవల సంభవించిన తుఫానుకు కూడ ఇసుక పెద్ద ఎత్తున మేట వేయడంతో ఇసుక అక్రమార్కులకు వరంగా మారింది. మండలంలోని ముగ్గళ్ళ ముని కూడలి వంగలపూడి సీతానగరం కైలాసగిరి ర్యాంపు కాటవరం గ్రామాల్లో అక్రమంగా



ఇసుక రవాణా జరుగుతుందన్న సమాచారంతో నిఘా ఏర్పాటు చేసిన పోలీసులు సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో మొత్తం రెండు ట్రాక్టర్ డ్రైవర్లను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు.పట్టించుకోని రెవిన్యూ, ఇరిగేషన్, మైనింగ్ శాఖ అధికారులు ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోవాల్సిన రెవిన్యూ, ఇరిగేషన్, మైనింగ్ శాఖ అధికారులు పట్టించుకోక పోవడంతో నిత్యం సీతానగరం మండలంలోని ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమార్కులు పదుల సంఖ్య లో ట్రాక్టర్ల ద్వారా ఇసుక తరలిస్తున్నారు. కనీసం గ్రామ రెవెన్యూ అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదన్న ఆరోపణను ఎదుర్కొంటున్నారు.

## గొల్లపాలెం ఆదిమూల కాలనీ డ్రైనేజీ సమస్య పరిష్కారానికి

# కొలమానం

### లెవెల్స్ చెక్ చేసిన అధికారులు

### సమస్యపై ఆశాభావంలో స్థానికులు



**కాజులూరు, పెన్ పవర్,జూన్ 11:**
కాజులూరు మండల పరిధిలోని గొల్లపాలెం ఆదిమూల కాలనీలో ఇన్ డ్రెయిన్ నుంచి శివాలయం మెయిన్ రోడ్ వద్ద ఉన్న ప్రధాన డ్రెయిన్‌కు అవుట్‌లెట్ కలిపే అవకాశాన్ని పరిశీలించేందుకు మంగళవారం అధికారులు గ్రౌండ్ లెవెల్ చెక్ చేశారు.ఈ స్థల పరిశీలన కార్యక్రమంలో ఆర్‌బ్ల్యూఎస్ అధికారి రూప, ఇంజనీరింగ్ అసిస్టెంట్ తో కలిసి లెవెల్ చెక్ చేశారు. డ్రెయిన్ లెవెల్స్ అనుకూలంగా ఉంటే ఆదిమూల కాలనీ వాసులకు ఓ దీర్ఘకాలిక సమస్యకు పరిష్కారం లభిస్తుందని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా టీడీపీ సీనియర్ నాయకులు డాక్టర్ చంద్రు వీర్రాజు చౌదరి మాట్లాడుతూ, “ఆదిమూల కాలనీ వాసుల చిరకాల కోరిక నెరవేరే దిశగా అధికారులు స్పందిస్తు న్నారని, ఇది శుభ పరిణామం” అన్నారు.అలాగే టీడీపీ నాయకులు అంగర కృష్ణ మాట్లాడుతూ, “డ్రెయిన్‌కు అవుట్‌లెట్ ఇచ్చి మెయిన్ డ్రైనేజీలో కలిపేందుకు అధికారులు కృషి చేస్తున్నారని, లెవెల్స్ అనుకూలంగా ఉంటే మంత్రి వాసంశెట్టి సుభాష్ దృష్టికి విషయం తీసుకెళ్లి పనిని పూర్తి చేస్తామని’ తెలిపారు.ఈ పరిశీలనతో గ్రామస్థులకు ఉపశమనం లభించే ఆశ వెలుగులోకి వచ్చింది. అధికారుల నుండి గ్రీన్ సిగ్నల్ లభిస్తే, సమస్యకు శాశ్వత పరిష్కారం దొరికే అవకాశం ఉందని స్థానికులు పేర్కొన్నారు.

# ముమ్మరంగా వాహనాలు తనిఖీ..

**అడ్డతీగల, పెన్ పవర్, జూన్ 10:**
మంగళవారం మావోయిస్టు భారత్ బంద్ పిలుపుమేరకు అడ్డతీగల పోలీస్ అప్రమత్తమయింది, మంగళవారం సినిమా హాల్ కాలనీ సమీపంలో ఎన్ హెచ్ 516E రోడ్డు కూడలిలో అడ్డతీగల సీఐ బి. నరసింహామూర్తి ఆధ్వర్యంలో ఎస్సై వినోద్ పర్యవేక్షణలో వాహనాల తనిఖీ నిర్వహించారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి వాహనము ఎక్కడ నుండి వస్తున్నది ఎక్కడికి వెళుతున్నది అన్న వివరాలు తీసుకున్నారు, ఈ తనిఖీలు రాత్రి సమయంలో కూడా నిర్వహించారు. ఈ తనిఖీలలో అడ్డతీగల పోలీస్ సిబ్బంది పాల్గొ న్నారు.




# కమిషనర్ కార్యాలయం ఎదుట కౌలురైతుల ధర్నా విజయవంతం చేయండి:వల్లు రాజబాబు


**కాజులూరు, పెన్ పవర్,జూన్ 11:**
రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల అవలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ జూన్ 12 బుధవారం నాడు ఆంధ్రప్రదేశ్ కౌలురైతు సంఘాల ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయం ఎదుట నిర్వహించనున్న ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లాకౌలురైతుసంఘం ప్రధాన కార్యదర్శి వల్లు రాజబాబు రైతులను కోరారు.ఈ సందర్భంగా మంగళవారం ఆయన కోలంక, పల్లిపాలెం,నామవానిపాలెం తదితర గ్రామాల్లో పర్యటించి రైతులను చైతన్యపరిచారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా, రైతుల సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వం పై తీవ్ర విమర్శలు చేశారు. అన్నదాత సుఖీభవ, రైతు సేవా కేంద్రాలు, సీఎంఆర్ ద్వారా ధాన్యం కొనుగోలు వంటి అంశాల్లో ప్రభుత్వం విఫలమైందని పేర్కొన్నారు. ప్రభుత్వం తీరును వ్యతిరేకిస్తూ చేపట్టిన ఈ ధర్నా కార్యక్రమాన్ని రైతులు అందరూ సంఘీభావంతో విజయవంతం చేయాలని ఆయన కోరారు.



# ప్రభుత్వ స్థలంలో..పక్కా బిల్డింగ్ అనుమతులు!









- నకిలీ డాక్యుమెంట్లతో జీవీఎంసీని బురిడీ కొట్టించిన ప్రభుత్వ ఉద్యోగి!
- ప్రభుత్వ ఉద్యోగే.. ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసిన వైనం!
- భూమి సర్వే చెయ్యకుండానే అనుమతులిచ్చారని ఆరోపణలు!
- ఫిర్యాదులిచ్చినా పట్టించుకోని రెవెన్యూ, జీవీఎంసీ అధికారులు!
- నిర్మాణంపై తక్షణమే విచారణ జరిపించాలని స్థానికులు డిమాండ్!

**ఎన్ఏడి, పెన్ పవర్, జూన్ 10 :** జీవీఎంసీ, రెవెన్యూ అధికారుల తీరు స్థానికులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. రూ.కోట్ల విలువ చేసే సర్కారు భూమిని కాపాడాల్సిన రెవెన్యూ, జీవీఎంసీ అధికారులే అవినీతి మత్తులో నిద్రనటిస్తూ..వైట్‌కాలర్ కేటుగాళ్లకు సహకార మందిస్తూ.. అందినకాడికి దండుకుంటున్నారనే ఆరోపణలకు సాక్ష్యాలగా ఈ అక్రమ నిర్మాణం దర్శనమిస్తుంది. “కంచె చేను మేసే” చందాన ప్రభుత్వ ఉద్యోగే..ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి, ఉద్యోగ ధర్మాన్ని విస్మరించాడు. ప్రభుత్వ ఉద్యోగిగా రూ.లక్షల జీతాలు తీసుకుంటూ..అవీ చాలక ప్రభుత్వ భూమినే కబ్జా చేసి, అవినీతి సంపాదనకు అలవాటు పడి, సర్కారు భూమికే ఎసర పెట్టాడు.

**పక్క ప్రభుత్వ స్థలంలో..బిల్డింగ్ అనుమతులు..**
జోన్ 8, జివిఎంసి, 90వ వార్డు, సుశర్లకాలనీ నుంచి ఎన్ఎస్‌టిఎల్ వేళ్లే దారిలో స్మశానం ముందు బిఏ.నెం.1086/0904/బి/జెడ్8/బిఈఎమ్/2023తో సర్వే నెం.2/1,2/2తో నిర్మిస్తున్న ఇండివిజ్యువల్ రెస్సిడెన్సియల్ బిల్డింగ్ పక్కా ప్రభుత్వభూమిలో నిర్మించడమేంటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు విశాఖపట్నం, మెట్రోపాలిటన్ రీజియన్ మాస్టర్ ప్లాన్ ప్రకారం 2041 సంవత్సరానికి భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని, డిఆర్‌డిఓ (ఎన్ఎస్‌టిఎల్) నుంచి సుశర్లకాలనీ, బాజీజంక్షన్, లక్ష్మీనగర్ మీదగా 24 మీటర్లు అంటే సుమారు 80 అడుగుల మాస్టర్ ప్లాన్ రోడ్ కు ఆనుకొని ఉన్న ప్రభుత్వ స్థలానికి బిల్డింగ్ అనుమతులు ఇచ్చేసింది. ఈ వ్యవహారంలో రెవెన్యూ జీవీఎంసీ అధికారులు భారీగా ముడుపులు వసూళ్లు చేశారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**నకిలీ డాక్యుమెంట్లతో బురిడీ కొట్టించిన ప్రభుత్వ ఉద్యోగి..**
గోపాలపట్నం మండల తాసిల్దార్ కార్యాలయానికి కూసంత దూరంలోనే నిర్మాణం జరుగుతుంది. రెవెన్యూ, జీవీఎంసీ, మీ భూమి రికార్డుల్లో సర్వే నెం.2/1, 2/2లో 5 ఎకరాల 72 సెంట్లు ప్రభుత్వ భూమి ఉంది. ఈ భూమిని ఎలాగైనా కాజేయాలని దురుద్దేశంతో ముందునుంచి పక్క ప్రణాళికతో రెవిన్యూ, జీవీఎంసీ, అధికారులు, సర్వేయర్లను గుప్పెట్లో పెట్టుకొని, ప్రభుత్వ భూమిని కబ్జా చేసి, పక్క బిల్డింగ్ నిర్మించుకోవడానికి అధికారులే సహాయ సహకారాలు అందిస్తున్నారని, అందువలనే బిల్డింగ్ పై చర్యలు తీసుకోకుండా చోద్యం చూస్తున్నారని, విమర్శిస్తున్నారు. గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ లో ప్రభుత్వ ఉద్యోగిగా ఉంటూ..సచివాలయం ప్లానింగ్ సెక్రెటరీ, రెవెన్యూ, జీవీఎంసీ అధికారులతో కుమ్మక్కై భారీగా ముడుపులు చెల్లించారని, అందువలనే ప్రభుత్వభూమి సర్వే నెంబర్లతో డాక్యుమెంట్లు ఉన్నప్పటికీ బిల్డింగ్ అనుమతులు ఇచ్చేశారు. అందువలనే గత రెండేళ్లుగా అక్రమం నిర్మాణం జరుగుతున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు బిల్డింగ్ పై చర్యలు తీసుకోకుండా ఉన్నారని విశ్వసనీయ సమాచారం!

**ప్రభుత్వ ఉద్యోగే.. ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసిన వైనం..**
మళ్ల అనురాధ భర్త జగదీశ్వరరావు జీవీఎంసీలో ప్రభుత్వ ఉద్యోగి. డిపార్ట్మెంట్లో ఉన్న పలుకుబడితో టౌన్ ప్లానింగ్ అధికారులను గుప్పెట్లో పెట్టుకుని, కబ్జా చేసిన ప్రభుత్వ స్థలంలో బిల్డింగ్ అనుమతులు తెచ్చుకున్నారని, బాధ్యతగల ప్రభుత్వ ఉద్యోగంలో ఉంటూ..ప్రభుత్వాన్నే మోసం చేయడంపై స్థానికుల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి!

**సరిగ్గా సర్వే చెయ్యకుండానే అనుమతులిచ్చారని..**
జీవీఎంసీ, టౌన్ ప్లానింగ్ నిబంధనలకు ప్రకారం బిల్డింగ్ అనుమతుల కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసిన తర్వాత సంబంధిత రెవెన్యూ, జీవీఎంసీ సర్వేయర్లు డాక్యుమెంట్లో సర్వే నెంబర్లు, సరిహద్దులు పరిశీలన చేసి, కరెక్టా ఉన్నవాటికే (ఎన్‌ఓసిలు)నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ లు జారీ చేయాలి. లేనిపక్షంలో అనుమతులను నిరాకరించాలి. అయితే ఈ బిల్డింగ్ వ్యవహారములో సర్వేయర్లు రికార్డులను సరిగ్గా పరిశీలన లేకుండా గుడ్డిగా అనుమతి ఇచ్చినట్లు తెలుస్తుంది. వాస్తవానికి ఒక నిర్మాణం జరగాలంటే ప్రభుత్వ సర్వేయర్ రిపోర్టు తప్పనిసరి. అయినప్పటికీ పక్క సర్కార్ భూమిలో బిల్డింగ్ ప్లాన్ ఎలా ఇచ్చారో.. జిల్లా ఉన్నతాధికారులే తేల్చాలి!

**ఫిర్యాదులిచ్చినా పట్టించుకోని రెవెన్యూ.. జీవీఎంసీ..**
ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణం జరుగుతుందని సంబంధిత రెవెన్యూ, జీవీఎంసీ అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ పట్టించుకున్న పాపాన పోలేదు. గోపాలపట్నం మండల తాసిల్దార్ కార్యాలయం దగ్గర, మెయిన్ రోడ్ పై భారీ నిర్మాణం జరుగుతున్నప్పటికీ రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడంపై పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఆర్డీవో, కమిషనర్ దృష్టి సారించాలని, ప్రభుత్వ భూములో అడ్డగోలగా అనుమతులిచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు!

**నిర్మాణంపై తక్షణమే విచారణ జరిపించాలని..**
సర్కార్ భూమిలో నిర్మాణం మొదలుపెట్టి రెండు సంవత్సరాలు గడుస్తున్నా యాక్షన్ తీసుకోకపోవడంపై టౌన్ ప్లానింగ్ అధికారుల తీరుపై పలు సందేహాలు కలుగుతున్నాయి. ఫిర్యాదు చేసినా కావాలనే కాలయాపన చేస్తూ..మరొపక్క భవనాన్ని పూర్తి చేసుకోవాడానికి అవకాశం కల్పించడంతో బిల్డర్ చకచకా నిర్మాణాన్ని పూర్తి కానిస్తున్నాడు. ఇప్పటికైనా అక్రమ భవనాన్ని కూల్చి, ఆక్రమణకు గురైన ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు!

# ఒకే ఏడాదిలో రూ. 9 లక్షల కోట్ల విలువైన పెట్టుబడి ప్రతిపాదనలు





- టీడీపీ - ఎన్డీయే ప్రభుత్వానికి మళ్లీ పెట్టుబడిదా రుల నమ్మకం తిరిగి వచ్చింది
- ఫాప్సీ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2025 లో పాల్గొన్న మంత్రి టీజీ భరత్, ఎం.పీ.భరత్

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, జూన్ 10** :విశాఖపట్నంలో జరిగిన ఎఫ్ ఏ పి పి సి సి ఐ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2025 కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ పరిశ్రమల మంత్రి టీజీ భరత్ మాట్లాడు తూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డు నేతృత్వంలోని టీడీపీ - ఎన్డీయే ప్రభుత్వా నికి మళ్లీ పెట్టుబడిదారుల నమ్మకం తిరిగి వచ్చిందని చెప్పారు.కేవలం ఒకే ఏడాదిలో రూ. 9 లక్షల కోట్ల విలువైన పెట్టుబడి ప్రతిపాదనలు అందించడం చిన్న విషయం కాదని, ఇది ఆంధ్ర ప్రదేశ్ పట్ల పెట్టుబడిదారుల విశ్వాసాన్ని ప్రతి బింబిస్తోందని పేర్కొన్నారు.అమరావతి అభి వృద్ధిపై మాట్లాడుతూ, ఇప్పటికే రూ. 60,000 కోట్ల టెండర్లు పిలవబడినట్లు తెలిపారు. ప్రభుత్వం వేగంగా నిర్ణయాలు తీసుకుంటోందని చెప్పారు.విశాఖ ఎంపీ మతుకుమిల్లి భరత్ మాట్లాడుతూ, పరిశ్రమలు రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, సమస్యలు మాత్రమే కాకుండా ప్రయోగాత్మక పరిష్కారాలను కూడా సూచించాలని కోరారు.విశాఖపట్నం నగరంలో 15 ప్రధాన రోడ్ల అభివృద్ధి పనులు రూ. 500 కోట్ల వ్యయంతో ప్రారంభించామని తెలిపారు. %వా%విశాఖపట్నం మెట్రో ప్రాజెక్టు గురించి మాట్లాడు తూ, డీపీఆర్ సిద్ధమైందని, ఇది డబుల్ డెక్కర్ మెట్రో ప్రాజెక్టుగా రూపుదిద్దుకుంటుందని పేర్కొ న్నారు. ఇది రూ. 15,000 కోట్ల బడ్జెట్‌తో చేపట్ట బడే ప్రాజెక్ట్ అని తెలిపారు.పౌరసేవలకు డిజి టల్ వినియోగం విషయానికి వస్తే, 300 కంటే ఎక్కువ ప్రభుత్వ సేవలు ఇప్పుడు వాట్సాప్ ద్వారా అందుబాటులో ఉన్నాయని, దీంతో ప్రజలూ ప్రభుత్వ యంత్రాంగం మధ్య ప్రత్యక్ష సంబంధం తగ్గిందని తెలిపారు.ఇలా యూనివ ర్సిటీలు, పరిశ్రమలు, ప్రభుత్వ రంగం కలిసి పనిచేయాల్సిన అవసరం ఉంది అని భరత్ పేర్కొన్నారు.కార్యక్రమంలో 11 విభాగాలలో విజేతలకు అవార్డులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఫాప్సీ అధ్యక్షులు మల్లికార్జు నరావు, మాజీ అధ్యక్షులు కరుణేంద్ర జాస్తి, సీవీ అచ్చుత్ రావు, ఉపాధ్యక్షులు ఏ. సత్యనా రాయణ, మరియు ఓపీ గోయెంకాలు పాల్గొ న్నారు.

# భీమిలి పుర వీధుల్లో జగన్మోహన్ రెడ్డి డౌన్ డౌన్,అంటూ ర్యాలీ

- సాక్షి మీడియాను నిషేధించాలి భీమిలిలో నినదించిన మహిళా శక్తి



**భీమిలి, పెన్ పవర్ జూన్ 10.** :మహిళలను కించపరిచేలా చేసిన వ్యాఖ్యా నాలకు వేదికగా నిలిచిన సాక్షి మీడియాను నిషే ధించాలని వివిధ వర్గాలకు చెందిన మహిళలు మంగళవారం భీమిలి పుర వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ప్రతినిధులు మాట్లాడుతూ డిబేట్ పేరుతో సాక్షి యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావు, గెస్ట్ ప్యానెల్ కృష్ణంరాజులు మనోభావాలు దెబ్బ తీసేలా మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేశారని అన్నారు. అమరావతి రాజధానిపై అక్కసుతో సాక్షి మీడియా కుట్రకు తెరతీసిందని వారు ఆరోపించారు. దీని వెనుక మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, ఆయన సతీమణి భారతిరెడ్డి ఉన్నారన్నారు. బాధ్యులైన వారిని అరెస్ట్ చేసి.. తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతకుముందు ఆర్టీసీ బస్టాండ్ నుంచి జూని యర్ కాలేజీ మీదుగా గంట స్తంభం వరకూ ర్యాలీ చేశారు. సాక్షి మీడియాను నిషేధించాలి. జగన్మోహన్ రెడ్డి డౌన్ డౌన్,అంటూ ర్యాలీలో పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

## మహిళలంటే వైసిపికి చులకన ఎక్కువ

- టిడిపి మహిళా నేతలు



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూన్ 10** :కొమ్మినేని శ్రీనివాసరావు కృష్ణంరాజు లు ఆంధ్రు ల రాజధాని అమరావతి మహిళలను కించప రుస్తూ చేసిన వ్యాఖ్యలు ఖండిస్తూ మంగళవా రం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద నుండి జిల్లా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా మహి ళలను కించపరుస్తూ చేసిన వాక్యాలను ప్రసా రం చేసిన సాక్షి మీడియాను రద్దు చేయాలి , జగ న్ షేమ్ షేమ్ , సైకోలకి వత్తాసు పలుకుతున్న జగన్ డౌన్ డౌన్ , భారతి మౌనం వీడాలి , జగన్ అరాచకాలకు అడ్డుకట్ట వేయాలి వంటి నినాదా లతో మహిళలు పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ తెలుగు మహిళ అధికార ప్రతినిధి ఈతలపాక సుజాత,తెలుగు మహిళా అధ్యక్షురాలు సర్వసిద్ధి అనంతలక్ష్మి, ప్రధాన కార్యదర్శి గనగల్ల సత్య, దవల విజయ్ కుమా ర్, అవ్వకాంతం, హారతి, తదితర మహిళా నా యకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నా రు.

## దువ్వాడ రైల్వే స్టేషన్ సమస్యలపై ఎంపీకి వినతి



**గాజువాక : పెన్ పవర్,జూన్ 10**:విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు శ్రీ భరత్ విశాఖపట్నం అభివృద్ధికి రైల్వే స్టేషన్ లో 14 ఫ్లాట్ ఫారాల విస్తరణకు ఆయన చేస్తున్న కృషిని, ప్రత్యేక జోన్ ఏర్పాటులో జీఎం నియామకముగా నియమకానికి ఆయన చేసిన కృషి మరువలేనిదని పేర్కొన్నారు. దువ్వాడ రైల్వే యూజర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కలిసి అభినందించారు. అనంతరం ఆయనను ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దువ్వాడ దువ్వాడ రైల్వే స్టేషన్ లో వందే భారత్ రైలు హాల్టుకు, కోచ్ మెయిన్ టెనెన్స్ వరకు రాక్స్ రిపేరు కొరకు కృషి చేయాలని, ఎన్టిపిసి క్వార్టర్స్ నుండి ఆర్టీసీ కాంప్లెక్స్ కు వయా అగనంపూడి దువ్వాడ రైల్వే స్టేషన్ ప్లాట్ఫారం వన్ నుంచి ఒక బస్సు,అదే విధంగా సబ్బవరం నుంచి దువ్వాడ ఎస్ టి బి ఎల్ షీలా నగర్ మీదుగా విశాఖపట్నం ఒక బస్సు సౌకర్యాన్ని కల్పించాలని, దువ్వాడ స్టేషన్ ఫ్లాట్ ఫామ్ నాలుగు వైపు తక్కువ ధరల దుకాణాలు ఏర్పాటు చేయాలని, దువ్వాడ స్టేషన్ లో విశాఖపట్నం నుంచి వచ్చే రైళ్లకు రెండు నిమిషాల బదులు ఐదు నిమిషాల హాల్టు చేయాలని విజ్ఞప్తి చేశారు .ఈ మేరకు వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఇటీవల దువ్వాడ స్టేషన్ లో రైల్వే ప్రయాణికులకు ఉచితంగా నీళ్ల సీసాలు అందజేసిన రైల్వే యూజర్స్ అసోసియేషన్ సభ్యులను ఎంపీ శ్రీ భరత్, డి ఆర్ యు సి సి సభ్యులు చలసాని గాంధీ అభినందించారు కార్యక్రమంలో జడ్ ఆర్ సి సి సభ్యులు కంచు మూర్తి ఈశ్వర్, రైల్వే యూజర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వి జాషువా, ఎగ్జిక్యూటివ్ సభ్యులు ఎం ఎస్ ఎన్ మూర్తి, బీకామేశ్వరరావు పాల్గొన్నారు.



**గాజువాక పెన్ పవర్ జూన్ 10**:జివియంసి 87వ వార్డ్ పరిధిలో సిదార్థ నగర్ మరియు కళింగ విధికీ అనుకోని ఉన్న 4 .30 ఎకరాల ఆటల స్థలాన్ని జీ వి యం సి జేసీబీ సహాయంతో పిచ్చి మొక్కలు తీసి సదును చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి స్థానిక వార్డ్ కార్పొరేటర్ బోండా జగన్నాధం ముఖ్య అతిధులుగా పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిదార్థ నగర అనుకోని ఉన్న స్థలాన్ని స్పోర్ట్స్ కాంప్లెక్స్ గా అభివృద్ది చేయాలని గతంలో కమిషనర్ , రాష్ట్ర అధ్యక్షుడు గాజువాక నియోజకవర్గం శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు అన్నారని, అందులో భాగంగా జెసిబి తో క్లీన్ చేస్తున్నారని, ఈ స్థలంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం అయితే వార్డు ప్రజలకు మంచి ఆహ్లాదకరమైన వాతావరణం లభిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు సాగి విజయరామరాజు, సెక్రెటరీ బొట్టా ప్రకాష్, మాటూరి రాము, బోట్టా రవి, గోకాడ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## లింగంపేట గ్రామం నుండి జనసేన పార్టీలోకి భారీగా చేరికలు.....





**పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలు నచ్చి చేరికలు...**

**జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ సూర్య చంద్ర....**

**గొలుగొండ,పెన్ పవర్ (జూన్ 10) :** మండలంలో గల లింగంపేట గ్రామం నుండి జనసేన పార్టీ అధ్యక్షులు గండెం దొరబాబు,సీనియర్ నాయకులు రేగుబల్ల శివ ఆధ్వర్యంలో మండలంలోని లింగంపేట గ్రామానికి చెందిన 60 వైసీపీ కుటుంబాలు జనసేన పార్టీలో చేరారు. వైసీపీ మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు మద్దపు కామునాయుడు (అబ్బాయి నాయుడు), వైసీపీ సీనియర్ కర్త గోలకొండ సాంబమూర్తి, వైసీపీ నాయకులు పెద్దాడ ప్రసాద్, మాడెం నాగేశ్వరరావు, బొద్దున రమణ,గోలకొండ సూకినాయుడు తదితరులు. జనసేన పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. వీరందరికి జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు.ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలు, పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలకు ఆకర్షితులై జనసేన పార్టీలో చేరుతున్నారన్నారు.పార్టీలో చేరిన వారు పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా క్రమశిక్షణతో నడుచుకొని పార్టీ బలోపేతమై లక్ష్యంగా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సలాదుల ప్రసాద్ బాబు,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బోయిన చిరంజీవి, నాతవరం మండల జనసేన పార్టీ నాయకులు పోలుపర్తి శ్రీనివాసరావు,పండ ప్రసాద్, వండ ఉమా,బట్ట గణేష్, వాసం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచుల గైర్హాజరీ - కారణమేంటి ?



**సర్పంచు ల గైర్హాజరీపై మండలంలోని అధికారు లు ఆవేదన వ్యక్తం**

**భీమిలి, పెన్ పవర్, జూన్ 10** :ఆనందపురం మండలంలోని ప్రాథమిక పంచాయతీ కార్యాలయంలో మంగళవారం ఉదయం 11.00 గంటలకు నిర్వహించిన మండల ప్రాజెక్ట్ స్థాయి సమీక్ష సమావేశానికి మండల స్థాయి అధికారులు, ఎంపీడీఓ హాజరైనప్పటికీ, మండలంలోని మొత్తం 26 పంచాయతీలకు చెందిన సర్పంచులలో లోగగలవాణిపాలెం మరియు ముచర్ల సర్పంచు తప్ప మిగిలిన వారు హాజరుకాలేదు. సర్పంచు ల గైర్హాజరీపై మండలంలోని అధికారులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో మండల స్థాయిలో అమలు చేయవలసిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించాల్సి ఉండగా, ప్రజాప్రతినిధుల గైర్హాజరీతో సమావేశం నిర్మాణా త్మకంగా సాగలేదు. సర్పంచులు సమావేశానికి హాజరుకాకపోవడం వల్ల ప్రజాసమస్యలపై చర్చ జరగకుండానే సమావేశం ముగిసిపోయింది.

ఈ విషయమై స్థానికంగా వివిధ వర్గాలలో చర్చ సాగుతోంది. సర్పంచుల గైర్హాజరీకు కారణం అధికారుల వైఖరా వల్లా? లేదా ఇతర రాజకీయ కారణాలా? అనే అనుమానాలు వ్యక్తమవుతు న్నాయి. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధు లు దీనిపై స్పష్టత ఇవ్వాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

సర్పంచులు సమావేశానికి ఎందుకు రాలేదన్న విషయంపై అధికారికంగా ఎటువంటి ప్రకటన వెలువడకపోవడం గమనార్హం.

# కృత్రిమ మేధ ఆధారంగా రూపొందించిన యాప్ సాయంతో యోగా శిక్షణ

- 21 రోజుల పాటు ఆన్లైన్ లింకు సాయంతో ఉచిత యోగా శిక్షణ
- యోగాపై విస్తృత అవగాహన, శిక్షణ కొరకు
- రాష్ట్ర ప్రభుత్వంతో రెండు సాంకేతిక సంస్థలు ఒప్పందం
- విశాఖలో మంత్రుల సమక్షంలో ఒప్పంద పత్రా లు మార్చుకున్న అధికారులు



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్టణం, జూన్ 10 :** యోగాంధ్ర కార్యక్రమాలు, జూన్ 21న విశాఖప ట్టణం వేదికగా జరగనున్న అంతర్జాతీయ యో గా దినోత్సవ వేడుకల నిర్వహణలో భాగంగా విస్తృత అవగాహన, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ఆధారంగా యోగా శిక్షణలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంతో రెండు సాంకేతిక సంస్థలు అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ మేరకు ఏయూ కన్వెన్షన్ హాలు సమీపంలోని సాగరిక హాలులో మంగళవారం జరిగిన సమీక్షా సమావేశం అనంతరం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్, ఇతర మంత్రులు డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, అనగాని సత్యప్రసాద్, వంగలపూడి అనిత, గుమ్మడి సంధ్యారాణి తదితరుల సమక్షంలో సంబంధిత సంస్థలకు చెందిన అధికారులు, ఆయూష్ విభాగం రాష్ట్ర స్థాయి అధికారులు ఒప్పంద పత్రాలు మార్చు కున్నారు. వాటిలో కర్నూలులోని ట్రిపిల్ ఐటీ డీఎం (ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేష న్ టెక్నాలజీ, డిజైన్, మాన్యుఫాక్చరింగ్) సాంకేతిక విద్యా సంస్థ, మహారాష్ట్రకు చెందిన సాంకేతిక సంస్థ హాబిల్డు హెల్త్ టెక్ ప్రయివేటు లిమిటెడ్ సంస్థలు ఉన్నాయి. మంత్రుల సమ క్షంలో ఐఐఐటీ డీఎం-కర్నూలుకు చెందిన ఆచా ర్యులు కృష్ణనాయక్, ఎం. నరేశ్ బాబు, హాబిల్డ్ సాంకేతిక సంస్థ ప్రతినిధి అన్సుల్ అగర్వాల్, ఆంధ్రప్రదేశ్ ఆయూష్ విభాగం డైరెక్టర్ దినేశ్ కుమార్ పాల్గొని ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. అనంతరం ఎంవోయూలు కుదుర్చుకు న్న పత్రాలను మార్చుకున్నారు.ఐఐఐటీ డీఎం -కర్నూలు సంస్థ కృత్రిమ మేధ ఆధారంగా రూ పొందించిన యాప్ సాయంతో యోగా శిక్షణ ఇచ్చేందుకు రూపొందించినది కాగా.మరొకటి ప్రత్యేక కోర్సు రూపంలో 21 రోజుల పాటు ఆన్లైన్ లింకు సాయంతో ఉచిత యోగా శిక్షణ అందించేందుకు రూపొందించిన సాంకేతిక సాధనం.


# అమ్మవార్ల జాతరకు “వాసుపల్లి” రూ.1,00,000 విరాళం

**మాజీ ఎమ్మెల్యే గణేష్ కుమారికి కృతజ్ఞతలు తెలిపిన ఆలయ నిర్వాహకులు**

**విశాఖ దక్షిణం,పెన్ పవర్, జూన్ 10** :శ్రీశ్రీ కుంచాలమ్మ, దుర్గాలమ్మ, అమ్మవార్లు పండుగ మహోత్సవానికి మాజీ ఎమ్మెల్యే, దక్షిణ వైసీపీ సమన్వయకర్త లక్ష రూపాయలు విరాళం అందజేశారులి. 104 ఏరియాలో కొలువుదీరిన అమ్మవార్ల జాతరకు సొంత నిధులతో రూ. 1,00,000లను వాసుపల్లి ఆలయ కమిటీ నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి ఏటా ఘనం గా జరిగే అమ్మవారి జాతరకు వాసుపల్లి గణేష్ కుమార్ అందిస్తున్న సహాయ సహకారాలకు కృతజ్ఞతలు తెలిపారు. దుర్గాదేవి అమ్మవారిని ఆరాధించడంలో వాసుపల్లి గణేష్ కుమార్ ప్రతి దసరాలో 104 లో కార్యాలయంలో అమ్మవారి ని ప్రతిష్ఠించి నవరాత్రి ఉత్సవాలు ఎంతో ప్రతి ష్టాత్మకంగా నిర్వహిస్తారన్నారు. అమ్మవారీ ఆశీస్సులు కలిగిన వాసుపల్లి గణేష్ కుమార్ అమ్మవార్ల జాతరకు తన వంతు ఆర్థిక సహా యం చేస్తూ ప్రోత్సహిస్తారని చెప్పారు, అనంత రం వాసుపల్లి గణేష్కుమార్ మాట్లాడుతూ ఇక్కడి స్థానిక ప్రజల ఆరాధ్య దైవం అమ్మవార్ల కరుణాకటాక్షం విశాఖ ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. వేలాది మంది భక్తులు ఇక్కడి అమ్మవారిని తరచూ దర్శించుకుని మొక్కలు చెల్లించుకుంటారన్నారు. జాతర కూడా ఎంతో వైభవంగా నిర్వహిస్తారని వాసుపల్లి తెలిపారు.



## తిరుమలకు భారీగా పెరిగిన రద్దీ



**తిరుమల, జూన్ 10, (న్యూస్ పల్స్):** వేసవి సెలవులు ముగిసి మరో నాలుగురోజుల్లో పాఠశాలలు ప్రారంభంకానుండటంతో తిరుమలకు భక్తులు పోటెత్తుతున్నారు. తిరుమల కొండపై ఎటుచూసిన భక్త జన సందోహమే కన్పిస్తోంది. సెలవుదినాలు కావడంతో భక్తుల రద్దీ కొనసాగుతోంది. తిరుమలలో ఉన్న 31 కంపార్టుమెంట్లు భక్తులతో నిండిపోయి శిలాతోరణం వరకు భక్తులు క్యూలైన్లలో నిలబడ్డారు. టోకెన్లు లేని భక్తులకు 24 గంటల్లో సర్వదర్శనం అవుతోందని టీటీడీ అధికారులు వివరించారు. ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లు కలిగిన భక్తులకు దర్శనానికి 6 గంటలు పడుతోంది. కల్యాణకట్టలు, లడ్డూ కేంద్రం, అఖిలాండం, అన్నప్రసాద భవనాలూ రద్దీగా మారాయి. గదులకు డిమాండ్ మరింత పెరిగిపోయింది. గదులు పొందేందుకు భక్తులు క్యూలైన్లలో బారులు తీరాల్సి వచ్చింది. సీఆర్వో ప్రాంతమంతా భక్తులతో కిక్కిరిసిపోయింది. అలాగే అలిపిరి, శ్రీవారిమెట్టు మార్గాలు కూడా భక్తులతో కిటకిటలాడుతున్నాయిస్లాటెడ్ సర్వదర్శన టోకెన్లు జారీ చేసే భూదేవి కాంప్లెక్స్, శ్రీనివాసం, విష్ణు నివాసం కూడా రద్దీగా మారాయి. నిన్న స్వామివారిని 88వేల2వందల57 మంది భక్తులు దర్శించుకోగా 45వేల068 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించిన కానుకల రూపేణ శ్రీవారి హుండీకి రూ.3.68 కోట్లు వచ్చాయని తెలిపారు. ఈనెల 9 నుంచి 11వతేదీవరకు తిరుమలలో శ్రీవారి ఆలయంలో సాలకట్ల జ్యేష్ఠాభిషేకం జరుగనుంది. ఏటా జ్యేష్ఠమాసంలో మూడురోజుల పాటు తిరుమల శ్రీవారికి జ్యేష్టాభిషేకం నిర్వహించనున్నారు. మొదటి రోజున శ్రీ మలయప్ప స్వామివారి బంగారు కవచాన్ని తొలగించి హోమాలు, అభిషేకాలు, పంచామృత స్నానం, తిరుమంజనం నిర్వహిస్తారు. అనంతరం స్వామివారికి వజ్రకవచం అలంకరిస్తారు. రెండో రోజు ముత్యాల కవచంతో స్వామిని అలంకరిస్తారు. మూడోరోజు తిరుమంజనాదులు పూర్తిచేసి తిరిగి బంగారు కవచాన్ని సమర్పిస్తారు. జ్యేష్ఠాభిషేకం సందర్భంగా తిరుమలకు భక్తుల రాక మరింత పెరుగుతుందని టీటీడీ అంచనా వేస్తోంది.

## జగన్ అదే తప్పు... మళ్లీ..మళ్లీ చేస్తున్నారా

**విజయవాడ, జూన్ 10, (న్యూస్ పల్స్):** వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఎక్కడకు వెళ్లినా జనం వస్తున్నారు. అది చూసి తనకు మళ్లీ అధికారం వస్తుందని నమ్ముతున్నారు. అందుకే కొంత నిర్లక్ష్యం జగన్ లో కనపడుతుంది. ఈసారి కూడా తన ఫేస్ ను చూసి మాత్రమే జనం ఓట్లు వేస్తారన్న నమ్మకంతోనే జగన్ ఉన్నట్లు కనపడుతుంది. ఎందుకంటే నాయకులతో నిత్యం సమావేశాలు జరపడం, సమీక్షలు నిర్వహించుకోవడం వంటి వాటికి జగన్ నాడు- నేడు దూరమే. అంతా నావల్లనే జరగాలన్న ధోరణిలోనే ఇంకా జగన్ ఉన్నట్లు కనపడుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏదైనా కార్యక్రమాలను చేపట్టడం ప్రతిపక్ష పార్టీకి అవసరం. ఎందుకంటే ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాల్సింది కూడా ప్రతిపక్షమే.... అయితే ఏడాది నుంచి అనేక కార్యక్రమాలకు వైసీపీ పిలుపు నిచ్చింది. కానీ జగన్ మాత్రం అందులో ప్రత్యక్షంగా పాల్గొనకపోవడం ఇప్పుడు పార్టీలో చర్చనీయాంశమైంది. అనేక కార్యక్రమాలు చేపట్టినా జగన్ వాటికి దూరంగా ఉండటం, తాను ఒక్క పిలుపు నిస్తే చాలు అన్న వైఖరి జగన్ లో స్పష్టంగా కనపడుతుంది. ఏడాది నుంచి జగన్ రైతులకు గిట్టుబాటు ధరల విషయంలో బయటకు రావడం, అక్కడక్కడా పరామర్శలు, భరోసా యాత్రలు, వివాహాది శుభకార్యాలకు హాజరు కావడం మినహా జగన్ నేరుగా ప్రత్యక్ష పోరాటాల్లో పాల్గొనింది లేదు. అధికారంలోకి రానప్పుడు జగన్ దీక్షలు, ధర్నాలు స్వయంగా చేస్తూ జనానికి దగ్గరయ్యారు. కానీ మాజీ ముఖ్యమంత్రిగా ఆయన ఉద్యమ కార్యక్రమాల్లో పాల్గొనడం లేదు.ఈ నెల 4వ తేదీన ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయలేదంటూ వెన్నుపోటు దినం అని జగన్ ప్రకటించారు. అంతవరకూ బాగానే ఉంది. అది కూడా అందరూ నేతలు ఇందులో పాల్గొనాలని కోరారు. తాను మాత్రం బెంగళూరులో ఉన్నారు. ఇది క్యాడర్ లోనూ, ప్రజల్లోనూ తప్పుడు సంకేతాలు వెళుతుందని నేతలు చెబుతున్నారు. అదే జగన్ ఏదో ఒక జిల్లాలో వెన్నుపోటు దినం కార్యక్రమంలో పాల్గొని ఉంటే కార్యక్రమానికి మంచి హైప్ వచ్చేదని, మీడియా అటెన్షన్ కూడా వచ్చేదని, జగన్ చేజేతులా ఈ అవకాశాలను తానే దూరం చేసుకుంటున్నారని సొంత పార్టీకి చెందిన సీనియర్ నేతలే వ్యాఖ్యానిస్తున్నారంటే జగన్ కు అర్థం కావడంలేదాజగన్ కూడా ఎన్నికలకు కొద్ది రోజులు ముందు మాత్రమే జనంలోకి రావాలని అనుకుంటున్నట్లుంది. అప్పటి వరకూ అడపా దడపా ఏవో కొన్ని కార్యక్రమాలు చేస్తూ ముందుకెళ్లడమే మంచిదని భావిస్తున్నారు. నేతలు, క్యాడర్ ను ముందుగా రోడ్డు మీదకు తీసుకు వచ్చి వారిని యాక్టివ్ చేసిన తర్వాత మాత్రమే తాను రంగంలోకి దిగాలని భావిస్తున్నట్లుంది. తాను హాజరయిన కార్యక్రమం సూపర్ సక్సెస్ కావాలని, అది అధికారాన్ని మళ్లీ తెచ్చె పెట్టేలా ఉండాలన్న ఆలోచనతోనే ఆయన ఈ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నట్లుందని పార్టీకి చెందిన సీనియర్ నేతలే అంటున్నారు. అంటే ఒకవేళ గెలిస్తే క్రెడిట్ తన ఖాతాలో పడేలా జగన్ వ్యవహరిస్తున్నారని, అది మంచిది కాదని కొందరు వైసీపీ సానుభూతి పరులు కూడా సూచిస్తున్నారు. అధికారంలోకి రాకముందు ఉన్న పరిస్థితులను, నాడు చేసిన కార్యక్రమాలను గుర్తు చేసుకోవాలని కోరుతున్నారు.

## రాజకీయాల్లోకి జూనియర్...

**విజయవాడ, జూన్ 10, (న్యూస్ పల్స్)**

ఆంధ్రప్రదేశ్ లో ఎన్నికలు వచ్చినప్పుడల్లా జూనియర్ ఎన్టీఆర్ అంశం తెరపైకి వస్తుంది. తాజాగా కేకే సర్వే సంస్థలో కూడా ఎక్కువ మంది జూనియర్ ఎన్టీఆర్ రాజకీయాల్లోకి రావాలని కోరుకుంటున్నట్లు తేలింది. పార్టీలకు అతీతంగా ఆయనకు మద్దతు లభిస్తుందని, అదే సమయంలో జూనియర్ ఎన్టీఆర్ రాజకీయాల్లోకి రావాలని కోరుకునే వారి సంఖ్య ఎక్కువగా ఉందని తమ సర్వేలో తేలినట్లు కేకే సంస్థకు చెందిన సర్వే తెలిపింది. అంతే కాకుండా జూనియర్ ఎన్టీఆర్ కు పద్దెనిమిదేళ్లకు పైబడిన వారు మాత్రమే కాకుండా 42 ఏళ్లకు పైబడిన వారు కూడా రాజకీయాల్లోకి వస్తే మద్దతు తెలుపుతామని చెబుతున్నారని ఆ సంస్థ సర్వే లో వెల్లడయినట్లు కేకే సంస్థకు చెందిన కిరణ్ కోటేటి తెలిపారు. 2009 ఎన్నికల తర్వాత జూనియర్ ఎన్టీఆర్ రాజకీయాల జోలికి రాకపోయినా ఆయన ను కావాలనుకునే వారి సంఖ్య ఎక్కువగా ఉండటం ఒకింత ఆశ్చర్యకరమేనని చెప్పాలి. దీంతో ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మరోసారి జూనియర్ ఎన్టీఆర్ రాజకీయ ప్రవేశంపై చర్చ జరుగుతుంది. అయితే జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తుతం ఏ పార్టీకి మద్దతుదారుగా లేరు. తన తాత ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీకి విధేయుడిగా ఉన్నానంటూ పలు మార్లు ప్రకటించిన జూనియర్ ఎన్టీఆర్ రాజకీయాల్లోకి వస్తే ఎందులోకి వస్తారు? తెలుగుదేశం పార్టీలో ఇప్పుడయితే ఖాళీ లేదు. ఎందుకంటే నారా లోకేశ్ యువనేతగా టీడీపీలో పాతుకుపోయారు. టీడీపీ భవిష్యత్ నేతగా ఆయన ఎమర్జ్ అయ్యారు కూడా. ఆయన టీడీపీ జాతీయ కార్యదర్శిగా ఉన్నారు. రేపో మాపో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అయ్యే అవకాశాలున్నాయి. అదే సమయంలో చంద్రబాబు తర్వాత టీడీపీ వారసత్వం కూడా లోకేశ్ కు మాత్రమే చెల్లుతుంది. . ఇక జూనియర్ ఎన్టీఆర్ విషయానికి వస్తే ఆయనకు తెలుగుదేశం పార్టీ అంటే వల్లమాలిన ప్రేమ. అదే సమయంలో నారా కుటుంబంతో అంత సఖ్యత లేదు. తన తండ్రి హరికృష్ణ నుంచి ఆ గ్యాప్ అలాగే కొనసాగుతుంది. అదే సమయంలో టీడీపీని టేకోవర్ చేసే అవకాశం కూడా లేదు. ఎవరో అభిమానులు ఆశించినంత మాత్రాన అది ఆచరణలో సాధ్యమయ్యే పనికాదు. రాజకీయం వేరు.. సిల్వర్ స్క్రీన్ వేరు. పైగా జూనియర్ ఎన్టీఆర్ ది చిన్న వయసు. ప్రస్తుతం పాన్ ఇండియా స్టార్ గా మరిన్ని సినిమాలు చేయాలని ఆయన ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. ఈ సమయంలో ఏపీ రాజకీయాల్లోకి వేలు పెడతారని ఎవరూ అనుకోరు. ఎందుకంటే ఆయన అనేక సార్లు ఇందుకు సంబంధించిన క్లారిటీ ఇచ్చేశారు. చేర్చారు ఇప్పుడున్న సమయంలో... తనకు సినిమాలంటే పిచ్చి అని అదే సమయంలో తన తాత స్థాపించిన తెలుగుదేశం పార్టీ అంటే ప్రేమ అని చెప్పారు. అంత మాత్రాన బంగారం లాంటి అవకాశాలున్న సినీ రంగాన్ని వదులుకుని ఏదో సాధిద్దామని, సేవ చేద్దామని అయితే ఈ వయసులో ఆయన రాజకీయాల్లోకి వచ్చే అవకాశం లేదు. ఇంకా అందుకు చాలా సమయం ఉంది. ఇప్పుడు జూనియర్ ఎన్టీఆర్ ఆగమానికి కూడా సరైన సమయం కాదు. ఏపీలో పర్టిక్యులర్ గా టీడీపీ, వైసీపీ క్షేత్రస్థాయిలో బలంగా ఉన్నాయి. టీడీపీ దారుణంగా దెబ్బతిన్న సమయంలోనే ఆ ఛాన్స్ జూనియర్ కు దక్కే అవకాశముంది తప్పించి ఇప్పట్లో తారక్ రాజకీయ తెరపై మెరిసే అవకాశం లేదన్నది మాత్రం వాస్తవమని విశ్లేషణలు వెలువడుతున్నాయి.

# శభాష్ మాధవీలత...

**హైదరాబాద్ పెన్ పవర్:** కాశ్మీరాన్ని భారత దేశంతో కలపాలనే శతాబ్దాల కల సాకారమైంది. చీనాబ్ వంతెన నిర్మాణం పూర్తయింది. ఎప్పుడో 132 ఏళ్లకు పూర్వం ఆనాటి రాజరిక పాలకులు కన్న కలను ఈ నాటి ప్రజాస్వామ్య ప్రభుత్వం సాకారం చేసింది.

జమ్మూ కాశ్మీర్‌లోని రియాసీ జిల్లాలో చీనాబ్ నదిపై నిర్మించిన చీనాబ్ రైల్వే వంతెనను ఇటీవలనే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే ఆర్చ్ వంతెనగా గుర్తింపు పొందిన చీనాబ్ వంతెన ఒక సాకేతిక అద్భుతం. భారత రైల్వే చరిత్రలో ఇదొక మైలురాయి. అంతే కాదు ప్రపంచం ఎదుట మనం భారతీయులం తలెత్తుకుని నిలిచేలా చేసిన మరో సాంకేతిక అద్భుతం చీనాబ్ వంతెన నిర్మాణం.అత్యంత కఠిన వాతావరణ పరిస్థితులు, భౌగోళిక సంక్లిష్టతలు ఉన్న శివాలిక్ పీర్ పంజాల్ పర్వత శ్రేణులను కలుపుతూ చీనాబ్ నదిపై ఈ వంతెనను నిర్మించారు. వంతెన అంటే వంతెన కాదు.. అదొక ఇంగినీరింగ్ అద్భుతం.. చీనాబ్ నదీగర్భం నుండి 359 మీటర్ల ఎత్తులో నిర్మించిన చీనాబ్ వంతెన, ప్రపంచ పర్యాటక వింతల్లో ఒకటిగా పేర్కొనే పారిస్‌లోని ఐఫిల్ టవర్ ను తలదన్నేలా నిర్మితమైన మహాద్భుతం. అవును ఐఫిల్ టవర్ కంటే 35 మీటర్ల ఎత్తులో చీనాబ్ వంతెన నిర్మాణం అయింది.ఇలా చెప్పుకుంటూ పోతే చెప్పుకోలేనన్ని వింతలు, విశేషాల సమాహారం చీనాబ్ బ్రిడ్జి. ఈ ఆలోచన సాకారం కావడానికి ఏకంగా 132 ఏళ్లు పట్టింది. 1,315 మీటర్ల పొడవైన వంతెన నిర్మాణానికి ఇంతకాలం పట్టిందంటేనే అది ఎంతటి కష్ట సాధ్యమైన కార్యమో వేరే చెప్పనక్కర లేదు. అంతే కాదు ఎంతటి అసాధ్యాన్ని అయినా సుసాధ్యం చేయగల సామర్థ్యం మనకు ఉందని ప్రపంచానికి చాటి చెప్పిన మహాద్భుతం.నిజానికి.. ఇది ఈనాటి ఆలోచన కాదు. దేశ విభజనకు ముందు అప్పటి కాశ్మీర్ రాజు రాజా హరిసింగ్ ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైల్వే లైన్ నిర్మాణం కోసం తొలి అడుగు వేస్తే.. స్వాతంత్రం రాకముందు బ్రిటిష్ పాలకుల కాలంలో.. స్వాతంత్రం వచ్చిన తర్వాత నెహ్రూ మొదలు మన్మోహన్ సింగ్ ప్రభుత్వాల వరకు, రాజా హరిసింగ్ కలను సాకారం చేసేందుకు అనేక ప్రయత్నాలు జరిగాయి. ఒకప్పుడు,, అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ రూ.50 కోట్ల వ్యయంతో వంతెన నిర్మాణానికి ప్రణాళికను సిద్ధం చేశారు. కానీ, అది అమలు కాలేదు. ఇప్పుడు.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం రూ.43,800 కోట్ల వ్యయంతో రాజా హరిసింగ్ కలను సాకారం చేసింది. ఆ రోజున.. ఆ మార్గంలో స్టీమ్ ఇంజిన్ రైలు చాలని అనుకుంటే, ఈ రోజున అదే మార్గంలో వందే భారత్ రైలు పరు గులు తీస్తోంది.ప్రదాని నరేంద్ర మోదీ మొదలు మన దాకా.. అందరం సగౌరవంగా తలెత్తుకుని నిలిచామంటే.. అసాధ్యాలను సుసాధ్యం చేసి.. ఇంతటి మహాద్భుతాన్ని మన ముందు నిలబెట్టిన మహనీయులు ఎందరో ఉన్నారు. సాకేతిక సాంకేతిక విజ్ఞానాన్ని వడపోసిన మేథా యోధుల మొదలు, రాళ్లెత్తిన కూలీల వరకూ.. ఎందరో.. ఎందరెందరో ఉన్నారు. అలాంటి వారిలో జి. మాధవీలత ఒకరు. బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌లో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న రాక్ ఇంజనీరింగ్ నిపుణురాలు. మాధవిలత ఈ ప్రాజెక్టుపై జియోటెక్నికల్ కన్సల్టెంట్‌గా 17 సంవత్సరాలు పని చేశారు. నిర్మాణం సవాళ్లతో నిండిపోయింది, అయినా ఆమె, తమ బృందంతో కలిసి వీచే ఎదురు గాలులను సవాలుగా తీసుకుని ఎదురు నిలిచి, డిజైన్ యాజ్ యు గో విధానంలో,ప్రపంచాన్ని అబ్బురపరిచే, ఇంజనీరింగ్ అదుతాన్ని ఆవిష్కరించారు.. చీనాబ్ వంతెన ప్రణాళిక 2005 లో ప్రారంభమైంది, 2022 లో ట్రయల్ రన్ పూర్తయింది. నిజానికి.. ఈ ప్రాజెక్ట్ పుర్తయిందంటే.. అందుకు, ప్రధాన కారణం మాధవీలత. కొండలు గుట్టలను పిండి చేస్తూ.. అసాధ్యాలను సుసాధ్యం చేస్తూ.. అధ్భుత నిర్మాణాలతో ముందుకు సాగిన మాధవీలత.. 17 ఏళ్ల చారిత్రక చీనాబ్ నిర్మాణ ప్రయణాన్ని మాటల్లో వర్ణించడం సామాన్యులకు సాధ్యం కాదు. అందుకే.. ఆమె మాటల్లోనే చెప్పాలంటే.. చీనాబ్ వంతెన వంటి సివిల్ ఇంజనీరింగ్ అద్భుత నిర్మాణం, ప్రణాళిక రూపకల్పనతో మొదలైన తొలి అడుగు నుంచే సవాళ్ళను ఎదుర్కొంది. ప్రతి అడుగులోనూ అవరోధాలు ఎదురయ్యాయి. ముదుకు సాగే కొద్దీ, భౌగోళిక పరిస్థితిలో వస్తున్న మార్పులు ఎప్పటికప్పుడు కొత్త సవాళ్ళను ముందుంచాయి. నిరంతరం మారుతున్న భౌగోళిక, భూసాంకేతిక పరిస్థితులను పరిగణ నలోకి తీసుకుంటే.. ముందుగా నిర్దేశించుకున్న ప్రణాళిక ఆధారంగా, ముందుగా నిర్ణయించిన పరిష్కారాలతో బలమైన డిజైన్ రూపొందించడం అసాధ్యంగా మారిందని ఆమె ఇటీవల ఒక పత్రికలో రాసిన వ్యాసంలో, వివిధ పత్రికలకు ఇచ్చిన ఇంటర్వ్యూలలో పేర్కొన్నారు. అందుకే.. డిజైన్ యాజ్ యు గో విధానం ఎంచుకుని ముందుకు సాగినట్లు చెప్పారు. డిజైన్ యాజ్ యు గో విధానం అవలబించడం వల్లనే నిర్మాణం పూర్తయిందని వివరించారు. నిటారుగా నిలిచిన ఎత్తైన రాతి కొండులు, ఏటవాలుగా నేలకు వాలిన పర్వత శ్రేణులను అనుసంధానం చేస్తూ నిర్మాణ పనులను సాగించడం, ముఖ్యంగా స్థంభాల పునాదులు నిర్మించడం ఒక ప్రధాన సవాలుగా మారిందని చెప్పారు. అయితే.. దృఢ చిత్తంతో ముందుకుసాగి అసాధ్యాలను సుసాధ్యం చేశామని మాధవీ లత చెప్పారు. నిజానికి.. చీనాబ్ వంతెన సాకారం చేయడంలో.. మెయిన్ పిల్లర్ పాత్రను పోషించిన మాధవీలతతో పాటుగా మరెందరో చేసిన కృషి అసాధారణం, అత్యద్భుతం. ఆంధ్రప్రదేశ్ ప్రకాశం జిల్లాలోని యడుగుండ్లపాడు గ్రామంలో రైతు కుటుంబంలో జన్మించిన మాధవి, %జీటీఖ% నుంచి %దీ.ఎవష్ట్ర, చీ×ు% వరంగల్ నుంచి %వీ.ఎవష్ట్ర% (గోల్డ్ మెడల్), %××ు% మద్రాస్ నుంచి %హ్ట్ర.ణ% (2000) పూర్తి చేశారు. 2003 నుంచి %××హుఐ%లో ప్రొఫెసర్‌గా, ప్రస్తుతం సెంటర్ ఫర్ సస్టైనబుల్ టెక్నాలజీస్ చైర్‌పర్సన్‌గా ఉన్నారు. 2021లో ఇండియన్ జియోటెక్నికల్ సొసైటీ నుంచి బెస్ట్ ఉమెన్ జియోటెక్నికల్ రీసెర్చర్ అవార్డు సైతం అందుకున్నారు. 2022లో భారతదేశంలోని టాప్ 75 ఉమెన్ ఇన్ %ూజూావీ%లో చోటు దక్కించుకున్నారు.ప్రస్తుతం బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ లో జియోటెక్నికల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్నారు. IIScలో

మొదటి మహిళా ఫ్యాకల్టీగా, జియోటెక్నికల్ ఇంజనీరింగ్ భవనంలో మహిళల కోసం టాయిలెట్ సౌకర్యం కోసం మాధవీలత పోరాడారు. ఆమె ల్యాబ్‌ను మహిళా విద్యార్థులకు సమాన అవకాశాల కల్పనకు కృషి చేశారు. 2007లో బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా నుంచి టీచర్ ఎక్స్‌ట్రాఆర్డినరీ అవార్డును మాధవీలత అందుకున్నారు. తెలుగు సంతతికి చెందిన మాధవి లత, ఒకప్పుడు డాక్టర్ కావాలని కలలు కన్నారు. కానీ ఇంజనీరింగ్ వైపు మళ్ళీ చినాబ్ వంతెన నిర్మాణంలో చారిత్రక విజయాన్ని సాధించారు.అందుకే.. ప్రదాని మోదీ.. ఈ అద్భుత సృష్టిలో భాగస్వాములు అయిన ప్రతి ఒక్కరినీ పేరు పేరున అభినందించారు. ముఖ్యంగా.. ప్రధాని మోదీ చీనాబ్ వంతెనను ప్రారంభించిన వెంటనే మాధవీ లతను ప్రత్యేకంగా ప్రశంసిస్తూ, చీనాబ్ వంతెన నిర్మాణంలో మాధవిలత, ఆమె బృందం చేసిన కృషికి దేశం మొత్తం గర్విస్తోందని అన్నారు. ప్రధాని సహా పలువురు ప్రముఖుల నుంచి ప్రశంసలు అందుకున్న మాధవీలత అనేక పురస్కారాలను అందుకున్నారు. మాధవీలత ప్రస్తుతం సెంటర్ ఫర్ సస్టైనబుల్ టెక్నాలజీస్ చైర్‌పర్సన్‌గా ఉన్నారు. ఆమెకు సహజంగానే, దేశం సెల్యూట్ చేస్తోంది

# లోకేష్ కు త్వరలో ప్రమోషన్.. హింట్ ఇచ్చిన చంద్రబాబు

**హైదరాబాద్ పెన్ పవర్:**



నారా లోకేష్ కు ప్రమోషన్ ఖాయమా? పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇస్తారా? లేకుంటే ఏకంగా జాతీయ అధ్యక్ష పదవి ఇస్తారా? ఇప్పుడు పొలిటికల్ వర్గాల్లో అదే చర్చ నడుస్తోంది. మహానాడు వేదికగా కీలక ప్రకటన ఉంటుందని పెద్ద ఎత్తున ప్రచారం నడిచింది. లోకేష్ కు ప్రమోషన్ కల్పించాలని రాష్ట్రవ్యాప్తంగా టిడిపి శ్రేణులు జిల్లాల నుంచి తీర్మానాలు చేసి పంపాయి. మహానాడు వేదికగా ప్రకటనే తరువాయి అన్నట్టు పరిస్థితి ఉండేది. అయితే మహానాడులో అటువంటి ప్రకటన రాలేదు. దీంతో పార్టీ శ్రేణులు తీవ్ర నిరాశలో మునిగిపోయాయి. అయితే ఇప్పుడు లోకేష్ భవిష్యత్తుపై ఆయన తండ్రి, సీఎం చంద్రబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓ టీవీ ఛానల్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ నర్మగర్భంగా మాట్లాడారు.చంద్రబాబు ఏదైనా నిర్ణయం తీసుకోవాలంటే ఒకటికి రెండుసార్లు ఆలోచిస్తారు. పార్టీలో ఏకాభిప్రాయ సాధనకు ప్రయత్నిస్తారు. పార్టీలో ఎటువంటి వ్యతిరేకత రాకుండా చూసుకుంటారు. లోకేష్ విషయంలో కూడా చంద్రబాబు ఆలోచన అదే. లోకేష్ విషయంలో పార్టీ శ్రేణుల నుంచి అభ్యంతరాలు ఉండేవి. ఆయన నాయకత్వం పై అప నమ్మకం ఎక్కువగా ఉండేది. కానీ వాటన్నింటినీ అధిగమించి తనను తాను ప్రూవ్ చేసుకున్నారు నారా లోకేష్. అయితే ఆ పరిస్థితిని అనుకూలంగా మార్చింది మాత్రం చంద్రబాబు. తండ్రి నుంచి సహనం, మంచి లక్షణాలను అలవరచుకున్నారు నారా లోకేష్. మరోవైపు పార్టీ శ్రేణుల అభిమానాన్ని కూడా చూరగొంటున్నారు. పార్టీలో పదవితో సంబంధం లేకుండా.. టిడిపిని ఒంటి చేత్తో నడిపిస్తున్నారు నారా లోకేష్.మహానాడుల లోకేష్ కు పార్టీ బాధ్యతలు అప్పగించాలన్న డిమాండ్ పార్టీ శ్రేణుల నుంచి విపరీతంగా వినిపించింది. ఇప్పుడు కాకుంటే ఎప్పుడు అని ఎక్కువమంది సీనియర్లు కూడా తమ అభిప్రాయాన్ని బయటపెట్టారు. పార్టీలో విస్తృత చర్చ జరగాలని.. అందరి ఆమోదంతోనే లోకేష్ కు పార్టీ బాధ్యతలు అప్పగించాలన్నది చంద్రబాబు అభిప్రాయం. అందుకే మహానాడు వేదికగా ఆ ప్రకటనకు బ్రేక్ పడినట్లు తెలుస్తోంది. కుటుంబం నుంచి కూడా ఎటువంటి అభ్యంతరాలు లేవు. లోకేష్ కు పోటీ కూడా లేదు. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా లోకేష్ టీం తయారవుతోంది. చంద్రబాబు మాదిరిగానే నమ్మకస్తులైన యువ నేతలు లోకేష్ చుట్టూ ఇప్పుడు ఉన్నారు. అందుకే పార్టీ పగ్గాలు ముందుగా అప్పగించాలన్న డిమాండ్ వచ్చింది. అయితే పార్టీ శ్రేణులతో పాటు ప్రజల్లో బలమైన చర్చ నడిచింది. ఈ విషయంలో చంద్రబాబు వ్యూహం వర్కౌట్ అయినట్లు తెలుస్తోంది.

ఓ ఇంటర్వ్యూలో సీఎం చంద్రబాబు మాట్లాడారు. లోకేష్ కు ముఖ్యమంత్రి పదవి అని ప్రశ్న రాగా చంద్రబాబు తనదైన రీతిలో స్పందించారు. అందుకు చాలా సమయం ఉందని మాట్లాడారు. నాయకుడిగా తన ముద్ర చాటుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కష్టపడి పని చేస్తే తప్పకుండా అనుకున్నది సాధించగలరని కూడా అభిప్రాయపడ్డారు. పార్టీలో లోకేష్ పాత్రను గుర్తు చేసేలా చంద్రబాబు వ్యాఖ్యానాలు సాగాయి. ఈ విషయంలో నేరుగా స్పష్టత ఇవ్వకపోయినా.. కష్టపడి పని చేయడం ద్వారా భవిష్యత్తులో లోకేష్ అందరి ఆమోదంతో నాయకత్వ బాధ్యతలు తీసుకుంటాడని మాత్రం చంద్రబాబు చెప్పుకొచ్చారు. ఆ దిశగా సంకేతాలు ఇచ్చారు.

# కలకలం రేపుతున్న ఉత్తరాంధ్ర సర్వే

**హైదరాబాద్ పెన్ పవర్:**

ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది అవుతోంది. ఈనెల 12 నాటికి ఏడాది పాలన పూర్తి కానుంది. గత ఏడాది అదే రోజు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చంద్రబాబు, మరో 24 మంది మంత్రులు ప్రమాణ స్వీకారం చేశారు. పాలనా బాధ్యతలు తీసుకున్నారు. అయితే ఏడాది కాలంలో ప్రభుత్వం దూకుడు నిర్ణయాలు తీసుకుంది. అభివృద్ధితోపాటు సంక్షేమ పథకాలకు పెద్దపీట వేసింది. ఈ నెలలో కీలకమైన రెండు సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు సిద్ధపడింది. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ బాగానే కష్టపడుతున్నారు. రాష్ట్ర అభివృద్ధికి తమ వంతు పాత్ర పోషిస్తున్నారు. అయితే వారి విషయంలో ప్రజల నుంచి సానుకూలత వస్తోంది. కానీ ఎమ్మెల్యేల పనితీరుపై మాత్రం వ్యతిరేకత పెరుగుతోంది. ఈ విషయాన్ని పలు సర్వే సంస్థలు చెబుతున్నాయి. కూటమి ఎమ్మెల్యేలపై క్రమేపి వ్యతిరేకత పెరుగుతోందని హెచ్చరిస్తున్నాయి. వైసిపి హయాంలో కూటమికి అనుకూలంగా ఫలితాలు ఇచ్చిన రైజ్ సర్వే సంస్థ.. ఇప్పుడు కూటమికి వ్యతిరేక పవనాలు వీస్తున్నాయని సర్వే వివరాలు వెల్లడించడం విశేషం. సదరు సర్వే ప్రతినిధి ప్రవీణ్ పుల్లట ప్రాంతాలవారీగా ఎమ్మెల్యేల పనితీరుపై సర్వేలు ఇస్తున్నారు. తాజాగా ఉత్తరాంధ్రకు సంబంధించి సర్వే వివరాలను వెల్లడించారు. ఉత్తరాంధ్రలో 34 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో పది అసెంబ్లీ స్థానాలు, ఉమ్మడి విజయనగరంలో 9, ఉమ్మడి విశాఖ జిల్లాలో 15 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. 2024 ఎన్నికల్లో 34 అసెంబ్లీ స్థానాలకు గాను టిడిపి కూటమి 32 చోట్ల విజయం సాధించింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రెండు చోట్ల మాత్రమే గెలుపొందింది. శ్రీకాకుళం తో పాటు విజయనగరంలో టిడిపి కూటమి క్లీన్ స్వీప్ చేసింది. పార్లమెంట్ స్థానాలను సైతం టిడిపి కూటమి గెలుచుకుంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేవలం అరకు పార్లమెంటు స్థానంతో సరిపెట్టుకుంది. అయితే ఇప్పుడు ఉత్తరాంధ్రలో టిడిపి కూటమి ఎమ్మెల్యేలపై ప్రజల్లో ఒక రకమైన అసంతృప్తి నెలకొని ఉందని రైజ్ సర్వే ఫలితాలు చెబుతున్నాయి. సగానికి పైగా ఎమ్మెల్యేలు వ్యతిరేకత ఎదుర్కొంటున్నారని ప్రవీణ్ పుల్లట సోషల్ మీడియాలో ట్వీట్ చేశారు. దీంతో ఇది టిడిపి కూటమికి మింగుడు పడని అంశంగా మారింది.32 మంది టిడిపి కూటమి ఎమ్మెల్యేలు 17 మంది పై అసంతృప్తి ఉందని తాజాగా ఈ సర్వే వెల్లడించింది. అయితే ఓ 9 మంది ఎమ్మెల్యేలపై మాత్రం తీవ్ర వ్యతిరేకత ఉన్నట్లు స్పష్టమైంది. ఏడాది పాలన సందర్భంగా ప్రవీణ్ పుల్లట ఈ సర్వే ఫలితాలను ం

వెల్లడించారు. నాలుగు ప్రాంతాల నుంచి వ్యతిరేకత ఎదుర్కొంటున్న మొత్తం ఎమ్మెల్యేల జాబితా మీకోసం అంటూ ఆయన హింట్ ఇచ్చారు. త్వరలో మిగిలిన మూడు ప్రాంతాల లెక్కలను విడుదల చేసేందుకు తమ రైజ్ సంస్థ సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. దీంతో టీడీపీ కూటమి శ్రేణుల్లో ఒక రకమైన ఆందోళన కనిపిస్తోంది. గతంలో ఇదే సంస్థ కూటమికి అనుకూల ఫలితాలు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు.అయితే ఇటీవల వరుసగా వస్తున్న సర్వేలు చూస్తే ఎమ్మెల్యేలపై వ్యతిరేకత వుంటోంది. కానీ అదే సమయంలో ప్రభుత్వంపై కొంత సానుకూలత కనిపిస్తోంది. సీఎంగా చంద్రబాబు, డిప్యూటీ సీఎం గా పవన్ కళ్యాణ్ చక్కగా పనిచేస్తున్నారని సర్వేల్లో తేలుతోంది. అయితే ప్రభుత్వ నిఘా వర్గాలు, అంతర్గత సర్వేలతోనే సీఎం చంద్రబాబుతో పాటు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తమ పార్టీ ఎమ్మెల్యేలకు గట్టి హెచ్చరికలే పంపుతున్నారు. పనితీరు మార్చుకోవాలని సూచిస్తున్నారు. ఇటీవల సీఎం చంద్రబాబు గట్టిగానే మాట్లాడారు. మొత్తానికైతే ఈ సర్వే ఫలితాలు కూటమికి మింగుడు పడడం లేదు

## ఇంగ్లాండ్ సిరీస్‌కు దక్కని ఛాన్స్: కుటుంబంతో కలిసి క్రికెట్ ఆడుతోన్న మహ్మద్ షమీ



**హైదరాబాద్ పెన్ పవర్:** జూన్ 20వ తేదీ నుంచి భారత్, ఇంగ్లాండ్ మధ్య ఐదు మ్యాచుల టెస్ట్ సిరీస్ మొదలు కానుంది. ఈ ప్రతిష్టాత్మక సిరీస్‌కు టీమిండియా సీనియర్ పేసర్ మహ్మద్ షమీకి జట్టులో చోటు దక్కలేదు. ఫామ్ లేమి, ఫిటినెస్ వంటి కారణాలతో బీసీసీఐ షమీని పక్కన పెట్టింది. ఇటీవల ముగిసిన ఐపీఎల్?లో సన్ రైజర్స్ హైదరాబాద్ తరుపున భారీ అంచనాలతో బరిలోకి దిగిన షమీ పూర్తిగా నిరాశపర్చాడు. షమీ విఫలం కావడంతో మధ్యలోనే అతడి జట్టు నుంచి తప్పించింది ఎస్ఆర్‌హెచ్.
ఐపీఎల్?లో అట్టర్ ప్లాఫ్ షో కూడా ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్?కు షమీకి చోటు దక్కకపోవడానికి ఒక కారణం. ఇంగ్లాండ్ సిరీస్‌కు ఎంపిక కాకపోవడంతో దొరికిన సమయాన్ని షమీ ఫ్యామిలీతో ఎంజాయ్ చేస్తున్నాడు. సరదాగా కుటుంబ సభ్యులతో కలిసి బ్యాక్ యార్డ్ క్రికెట్ ఆడాడు. టీమిండియా ఐకానిక్ బ్లూ జెర్సీ ధరించి బ్యాటింగ్, బౌలింగ్ చేశాడు. స్వతహాగా బౌలరైన షమీ బ్యాటింగ్‌లో వెరైటీ షాట్లు ఆడి ఆలరించాడు. ఇందుకు సంబంధించిన వీడియోను ఇన్స్ స్టాగ్రామ్‌లో షేర్ చేశాడు షమీ. "ఈ రోజు కుటుంబంతో కలిసి మైదానంలో సరదాగా గడిపాను" అని రాసుకొచ్చాడు. ఈ వీడియోలో షమీ టీమిండియా బ్లూ జెర్సీ కలర్ దుస్తులు ధరించడం చూసి అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. బ్యాక్‌యార్డ్ క్రికెట్ కూడా టీమిండియా జెర్సీ కలర్ డ్రెస్ ధరించి ఆడటం క్రికెట్ పట్ల ఆయనకున్న ప్రేమను ప్రతిబింబిస్తుందని కామెంట్స్ చేస్తున్నారు. గ్రౌండ్?లోనే కాకుండా వ్యక్తిగతంగా కూడా క్రికెట్ ఆటగాళ్ల జీవితంలో భాగంగా ఉంటుందనడానికి ఇదే నిదర్శనమం టున్నారు. మరికొందరు కమ్ బ్యాక్ షమీ సార్.. మిమ్మల్ని మళ్లీ గ్రౌండ్‌లో చూడాలని కామెంట్లు పెట్టారు. టెస్టు క్రికెట్ లోకి మీరు తిరిగి రావాల్సిన సమయం ఆసన్నమైందని మరికొందరు కోరుకుతున్నారు.

## నికోలస్ పూరన్ షాకింగ్ నిర్ణయం.. అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్ బై!




**హైదరాబాద్ పెన్ పవర్:** వెస్టిండీస్ స్టార్ బ్యాటర్ నికోలస్ పూరన్ షాకింగ్ నిర్ణయం తీసుకున్నాడు. అంతర్జాతీయ క్రికెట్ కు వీడ్కోలు ఇస్తున్నట్లు బాంబ్ పేల్చాడు. అంతర్జాతీయ టెస్టు, వండే, టీ20లకు వీడ్కోలు ఇస్తున్నట్లు సోమవారం (జూన్ 9) ప్రకటించాడు. కేవలం 29 ఏళ్లకే రిటైర్మెంట్ ప్రకటించడం క్రికెట్ ప్రపంచాన్ని షాకింగ్ కు గురిచేసింది. సౌత్ ఆఫ్రికా కీపర్-బ్యాటర్ హెన్రీ క్లాసెన్ రిటైర్మెంట్ ప్రకటించిన రోజుల వ్యవధిలోనే పూరన్ కూడా అదే దారిలో రిటైర్మెంట్ ప్రకటించడం క్రికెట్ అభిమానులను షాకింగ్ కు గురిచేస్తోంది. అయితే పూరన్ ఫ్రాంఛైజ్ క్రికెట్ ను కొనసాగిస్తానని ప్రకటించాడు. అంటే ఐపీఎల్ లాంటి మెగా టోర్నీలు మాత్రం ఆడనున్నాడు.
ఎంతో ఆలోచించాక రిటైర్మెంట్ తీసుకోవాలనే నిర్ణయానికి వచ్చానని ఇన్ స్టాలో పోస్ట్ చేశాడు పూరన్. ఇది చాలా కష్టమైన నిర్ణయమే అయినప్పటికీ.. పర్సనల్ లైఫ్, ఫ్యామిలీని దృష్టిలో పెట్టుకుని నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నాడు.క్రికెట్ తనకు ఎంతో ఇచ్చిందని, ఎన్నో జ్ఞాపకాలు, అనుభవాలు ఉన్నాయని తెలిపాడు. వెస్ట్ ఇండీస్ ప్రజలకు ప్రాతినిథ్యం వహించడం అదృష్టంగా పేర్కొన్నాడు. దేశం కోసం ఆడటం, గ్రౌండ్ లో నిలబడి జాతీయ గీతం ఆలపించడం.. ఆ ఉద్విఘ్నమైన క్షణాలను ఎప్పటికీ మరువలేనని చెప్పాడు పూరన్. ఇంతటి ప్రేమ, అభిమానాన్ని పంచిన ఫ్యాన్స్ కు రుణపడి ఉంటానని ఇన్ స్టాలో పోస్ట్ చేశాడు.

**పూరన్ కెరీర్ లో ముఖ్యాంశాలు :**

నికోలస్ పూరన్ 2016 సెప్టెంబర్ లో వెస్టిండీస్ తరపున అంతర్జాతీయ క్రికెట్ లోకి ప్రవేశించాడు. మొత్తం 61 వన్డేలు ఆడిన పూరన్ 1983 పరుగులు చేశాడు. 2023 జులై తర్వాత ఇంటర్నేషనల్ వండే మ్యాచ్ ఆడలేదు. అదేవిధంగా 106 టీ20ల్లో 2,275 పరుగులు చేశాడు. దీంతో కరీబియన్ %ు%20 లో అత్యధిక రన్స్ చేసిన బ్యాటర్ గా పూరన్ రికార్డు సృష్టించాడు. 136.39 స్ట్రైక్ రేట్ తో ఈ స్కోర్ సాధించడం విశేషం. పూరన్ 2022లో టెస్టు కెప్టెన్ గా సేవలు అందించాడు. అయితే ఆస్ట్రేలియాలో జరిగిన వండే వరల్డ్ కప్ లో ఫస్ట్ రౌండ్ లోనే వెస్టిండీస్ ఇంటి ముఖం పట్టడంతో కెప్టెన్సీకి రాజీనామా చేశాడు. ఇక పూరన్ ఇప్పటి వరకు అంతర్జాతీయ క్రికెట్ ఒక్క టెస్టు మ్యాచ్ కూడా ఆడలేదు. టీ20ల్లో మాత్రం పూరన్ సూపర్ ఫామ్ కొనసాగిస్తూనే వచ్చాడు. లాస్ట్ ఐపీఎల్ సీజన్ లో 36 సిక్సర్లు కొట్టి ఆ సీజన్ లో అత్యధిక సిక్సర్ల వీరుడిగా రికార్డుకెక్కాడు. 2025 ఐపీఎల్ లో కూడా 40 సిక్సులతో మోత మోగించాడు.

## ఆర్సీబీని అమ్మేయనున్నారా? తొలి టైటిల్ గెలిచిన తర్వాత కీలక పరిణామం!




**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో బలమైన అభిమానగణం కలిగిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) ఫ్రాంచైజీ యాజమాన్యం మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆర్సీబీ జట్టు తమ మొట్టమొదటి ఐపీఎల్ టైటిల్‌ను కైవసం చేసుకున్న కొద్ది కాలానికే, దాని మాతృసంస్థ, బ్రిటిష్ మద్యం తయారీ దిగ్గజం డయాజియో పీఎల్‌సీ, ఈ ఫ్రాంచైజీలో తమ వాటాను విక్రయించే దిశగా ఆలోచనలు చేస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది.
డయాజియో పీఎల్‌సీ, తన భారతీయ అనుబంధ సంస్థ అయిన యునైటెడ్ స్పిరిట్స్ లిమిటెడ్ ద్వారా ఆర్సీబీ ఫ్రాంచైజీని కలిగి ఉంది. ప్రస్తుతం ఆర్సీబీలో తమ వాటాను పాక్షికంగా గానీ లేదా పూర్తిగా గానీ విక్రయించేందుకు ఉన్న అవకాశాలపై కంపెనీ సంభావ్య సలహాదారులతో ప్రాథమిక దశ చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. ఆర్సీబీ ఇటీవల ఐపీఎల్ ఛాంపియన్‌గా నిలవడంతో జట్టు బ్రాండ్ విలువ, వాణిజ్య ఆకర్షణ గణనీయంగా పెరిగాయి. ఈ నేపథ్యంలోనే డయాజియో ఈ నిర్ణయం వైపు మొగ్గు చూపుతున్నట్లు పరిశీలకులు భావిస్తున్నారు.
ఐపీఎల్ జట్ల విలువలు అమాంతం పెరుగుతున్న ప్రస్తుత తరుణంలో ఆర్సీబీ ఫ్రాంచైజీ విలువ సుమారు 2 బిలియన్ డాలర్ల వరకు ఉండవచ్చని పరిశ్రమ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఐపీఎల్ లీగ్ వాణిజ్యపరంగా వేగంగా వృద్ధి చెందుతుండటం కూడా ఈ అధిక విలువకు కారణంగా నిలుస్తోంది. ప్రపంచంలోని ఎన్ఎఫ్ఎల్, ఇంగ్లీష్ ప్రీమియర్ లీగ్ వంటి పెద్ద క్రీడా లీగ్‌లతో పోల్చదగిన స్థాయికి ఐపీఎల్ చేరుకుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.
ఈ వాటా విక్రయ ఆలోచన వెనుక పలు కారణాలు ఉన్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఐపీఎల్ వంటి ప్రధాన క్రీడా ఈవెంట్‌ల సమయంలో మద్యం ప్రకటనలపై కఠినమైన ఆంక్షలు విధించాలని భారత కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ నుంచి డయాజియోపై ఒత్తిడి పెరుగుతోంది. దీనికి తోడు కంపెనీకి అతిపెద్ద మార్కెట్ అయిన అమెరికాలో ప్రీమియం మద్యం అమ్మకాలు తగ్గడం ప్రపంచవ్యాప్తంగా వ్యయ నియంత్రణ చర్యలు కూడా ఈ నిర్ణయానికి దారితీసి ఉండవచ్చని విశ్లేషకులు పేర్కొంటున్నారు. మొదట మద్యం వ్యాపారి విజయ్ మాల్యా యాజమాన్యంలో ఉన్న ఆర్సీబీ, ఆయన స్పిరిట్స్ వ్యాపారాన్ని డయాజియో స్వాధీనం చేసుకున్న తర్వాత వారి నియంత్రణలోకి వచ్చింది. భారత క్రికెట్ సూపర్ స్టార్ విరాట్ కోహ్లీ జట్టులో ఉండటం ఆర్సీబీ వాణిజ్య విలువను మరింత పెంచింది. ఆయనకు ప్రపంచవ్యాప్తంగా ఫాలోయింగ్ ఉంది. అయితే, ఈ వాటా విక్రయానికి సంబంధించిన వార్తలపై డయాజియో గానీ, యునైటెడ్ స్పిరిట్స్ గానీ ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. కానీ, ఇటీవలి ఐపీఎల్ విజయం తర్వాత ఫ్రాంచైజీని నగదుగా మార్చుకునే మార్గాలను మద్యం దిగ్గజం చురుకుగా అన్వేషిస్తోందని అంతర్గత వర్గాలు సూచిస్తున్నాయి. ఈ పరిణామం ఐపీఎల్ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.



ఆకాన్షా రంజన్ దానిని క్లాసీగా మరియు చిక్‌గా ఉంచుతుంది





మృణాల్ చంపలేని ది ఏదైనా ఉందా?

## సూపర్ హిట్టు వచ్చినా ఆమెను పట్టించుకోరేంటి..?

టాలెంట్ ఉన్నా కూడా కొంతమంది హీరోయిన్స్ కి ఎందుకో పెద్దగా లక్ కలిసి రాలేదు. అయినా సరే వాళ్ల టాలెంట్ తో నెట్టుకొస్తుంటారు. అలాంటి వారిలో ఒకరు చెన్నై చిన్నది ఐశ్వర్య రాజేష్. తెలుగు మూలాలున్న ఈ భామ తమిళ్ లో పుట్టి పెరగడం వల్ల అక్కడ హీరోయిన్ గా గుర్తింపు తెచ్చుకుంది. సినీ నేపథ్యం ఉన్నా కూడా అవకాశాల కోసం కొత్త వాళ్ల లానే కష్టపడింది. తమిళ్ తో పాటు మలయాళ, కన్నడ సినిమాలను చేస్తూ తెలుగు లో వరల్డ్ ఫేమస్ లవర్ చేసింది.ఆ సినిమా ఫ్లాప్ అవ్వడం వల్ల అమ్మడికి లక్ కలిసి రాలేదు. ఐతే ఐశ్వర్యని చూస్తే కట్టు బొట్టు చక్కని తెలుగు అమ్మాయిలానే ఉంటుంది. అందుకే అమ్మడికి లేట్ అయినా సక్సెస్ వచ్చింది. విక్టరీ వెంకటేష్ చేసిన సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో అమ్మడు సూపర్ హిట్ అందుకుంది. ఆ సినిమాలో ఐశ్వర్య రాజేష్ పాత్ర ఆడియన్స్ ని ఖుషి చేసింది. ఐతే ఇన్నాళ్లు తెలుగులో సక్సెస్ లేదు కాబట్టి అవకాశాలు రాలేదు అనుకున్నారు కానీ సంక్రాంతికి వస్తున్నాం లాంటి బ్లాక్ బస్టర్ పడ్డాక కూడా అమ్మడికి మరో ఛాన్స్ రాలేదు.సూపర్ హిట్ కొట్టాక కూడా అవకాశం రాకపోవడం షాకింగ్ గానే ఉంది. ఐశ్వర్య రాజేష్ ప్రస్తుతం తమిళ్ లో 3 సినిమాలు చేస్తుంది. అందులో ఒకటి పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుపుకుంటుంది. రెండు సినిమాలు సెట్స్ మీద ఉన్నాయి. వీటితో పాటు అమ్మడు ఓ కన్నడ సినిమా చేస్తుంది. తెలుగులో ఇంకా ఇంకా సినిమాలు చేయాలని ఉందని ఐశ్వర్య కోరుతున్నా ఆమెకు సరైన ఛాన్స్ లు మాత్రం రావట్లేదు.ఐశ్వర్య రాజేష్ మాత్రం ఓ పక్క కోలీవుడ్ లో వరుస ప్రాజెక్ట్ లు చేస్తూనే తెలుగు నుంచి వచ్చిన ఛాన్స్ లు చేస్తుంది. సంక్రాంతికి వస్తున్నాం తర్వాత అనిల్ రావిపూడి చేస్తున్న మెగా 157 లో కూడా ఐశ్వర్య రాజేష్ నటిస్తుందని టాక్ నడుస్తుంది. అదే నిజమైతే మాత్రం ఐశ్వర్య పంట పండినట్టే లెక్క. ఆల్రెడీ చిరంజీవి సినిమాలో నయనతార హీరోయిన్ గా ఫిక్స్ అయ్యింది. ఐశ్వర్య రాజేష్ చేసినా సెకండ్ హీరోయిన్ గా చేయాల్సిందే. మరి ఆ ఛాన్స్ కూడా ఉందో లేదో త్వరలో తెలుస్తుంది.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com